తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM మహబూబ్‌నగర్ : fb.com/vaartha Digital

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-6-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 125 పేజీలు: 10+4 వెల: 6.50






**SHOWROOMS: TELANGANA:** RENAULT **MAHBUBNAGAR** Ph: 9289995319. RENAULT **SHADNAGAR** Ph: 9311700675.



గురువారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో మీడియాతో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

# వానలొచ్చేశాయ్..

>> విస్తృతంగా వర్షాలు కురుస్తుండగా, రానున్న రోజుల్లో ఇవి దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించనున్నాయి. దీంతో భారతదేశపు అత్యంత ముఖ్యమైన వర్షాకాలం ప్రారంభమైంది. సాధారణంగా జూన్ 1న రావలసిన రుతుపవనాల రాకకు మూడు రోజుల ఆలస్యంగా, గురువారం కేరళంలో రుతుపవనాల ప్రవేశాన్ని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ప్రకటించింది. నైరుతి రుతుపవనాలు కేరళ తీరంలోకి ప్రవేశించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారడంతో ఈ ముందస్తు రాక జరిగింది. కేరళంకు చేరుకున్న తర్వాత, రుతుపవనాలు సాధారణంగా దశలవారీగా ఉత్తరం వైపు కదులుతూ, జులై మధ్య నాటికి దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి.

**వారం రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోకి**

ఇటు కేరళం, అటు తమిళనాడుపై కూడా రుతుపవనాల ప్రభావం కనిపిస్తోంది. తమిళనాడులో పలు ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు ప్రారంభమయ్యాయి. రానున్న గంటల్లో 15 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు ఇప్పుడు క్రమంగా దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించనున్నాయి. సాధారణ పరిస్థితులు కొనసాగితే రెండ్రోజుల్లో రాయలసీమలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశముందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇలాగే కొనసాగితే వచ్చే వారం రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో ప్రస్తుతం తీవ్ర ఎండలతో ఇబ్బందులు పడుతున్న తెలుగు రాష్ట్రాలకు ఉపశమనం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పలు జిల్లాల్లో భారీ వర్షం

>> వ్యాప్తంగా మధ్యాహ్నం సుమారు రెండు గంటల పాటు ఉరుములు,మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఖరీఫ్ పంటకు ఇప్పటికే నారుమళ్లు వేసుకున్న రైతులు సరైన సమయానికి వర్షం కురుస్తుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డిలో అత్యధికంగా 7.1సెం.మి వర్షాపాతం నమోదు కాగా, జనగామ జిల్లా స్టేషన్‌గణపురంలో 6.8సెం.మి వర్షం కురిసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలో గురువారం మధ్యాహ్నం సుమారు గంటపాటు జోరుగా వర్షం కురిసింది. దక్షిణ తెలంగాణలో సంగారెడ్డి జిల్లా సిరిగాపూర్ 5.3సెం.మి కడపల్ 4.1సెం.మి, మెదక్ జిల్లాలో రామయంపేట మండలం దంగల్‌లో ధర్మారం ఇఎస్ఎస్ 3.6సెం.మి వర్షపాతం నమోదైంది. సంగారెడ్డి జిల్లా మానూరులో 3.5సెం.మి, నిర్మల్ జిల్లా పెంబిలో 3.03సెం.మి,మెదక్ అల్లాదుర్గాలో 2.98సెం.మి, జనగాం వడ్లకొండలో 2.3 సెం.మిలు,నారాయణఖేడ్‌లో 2.2సెం.మి జనగామా జిల్లా బచ్చనపేటలో2.2సెంమి వర్షాపాతం నమోదైంది. కుమురంభీం జిల్ల సిర్పూర్‌లో సిద్దిపేట జిల్లా మిరిదొడ్డిలో 1.5సెం.మి నిర్మల్ జిల్లా కుంటాలలో ఒక సెం.మి వర్షాపాతం నమోదైంది తెలంగాణ వ్యాప్తంగా గురువారం సాయంత్రం వరకు సగటున తేలికపాటు నుంచి మధ్యస్థంగా వర్షం కురిసినట్లు తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ విడుదల చేసిన దత్తాంశంలో తెలిపంది. భారీగా కురిసిన వర్షంతో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కరీంనగర్ నగరంలో సిరిహోటల్ జంక్షన్ వద్ద, రాజీవ్‌రహదారిపై సిరిస్లిల,రామగుండం బైపాస్ జంక్షన్ వద్ద నీరు నిలిచి జలమయం అయ్యాయి. హుజూరాబాద్ జమ్మికుంట మండలంలో వర్షం కురిసింది.రంగాపూర్,రాంపూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్నవి తడిచాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ల ముందే తడిసి ముద్దవుతుంటే రైతులు ఏమీ చేయలేని స్థితిలో ఉండిపోయారు. కామారెడ్డి జిల్లాలో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. కామారెడ్డి పట్టణంలో భారీ వర్షంతో కాలనీలు జలమయమయ్యాయి. మెదక్ నిజంపేట, రామాయంపేట, కొల్చారం, చేగుంట మండలలోని పలు కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం, తూకం వేసిన బస్తాలు సకాలంలో లారీలు పంపకపోవడంతో వర్షంలో తడిచాయి. జుక్కల్ దోమకొండ, బిక్కనూరు బీబీపేట, మాచారెడ్డి, బిక్కనూరు, మండలాల్లో వర్షం కురిసింది.వర్షానికి జుక్కల్ మండలంలో జొన్న సంచులు తడిసిపోయాయి. వర్షం కురిసిన ప్రాంతాల్లో అనేక చోట్ల ధాన్యం,జొన్నలు, ఎర్రజొన్నలు, పసుపు వంటి వ్యవసాయోత్పత్తులు ఆరుగాలం కష్టపడి పండించి అమ్మకానికి తెచ్చుకోగా అవి కళ్ల ముందే తడిసి ముద్దవుతుంటే రైతులు అరిగోసపడ్డారు.

కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి రెండు నెలలు గడుస్తున్నా లారీలు, హమాలి సమస్య నెలకొనడంతో కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం పేరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఆకాల వర్షాలతో తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వర్షం కురవడంతో నిజంపేట, రామాయంపేట, కొల్చారం, చేగుంట మండలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం, తూకం వేసిన ధాన్యం తడిచిపోయాయి. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండలంలోని మహాగాంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. దీంతో ఆ గ్రామంలోని నాలుగు ఇండ్ల రేకులు గాలికి లేచి నేలమటమయ్యాయి. ఇండ్లకు చాలా నష్టం జరిగింది. దీంతోపాటు చెట్లు విద్యుత్ స్తంభం లో నే లమటమై ఆ గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారం నెలకొంది. గాలి వాన బీభత్సంతో మాహగం చెందిన సెడ్మకి విష్ణు కాంత్ మడావి కృష్ణ సాయి రే లక్ష్మణ్ మడవిలింగు లకు చెందిన ఇండ్ల రేకులు ఎగిసిపడి ఇండ్లకు నష్టం వాటిల్లింది.

## మాలవీయనగర్ ప్రమాదంలో ఒకే కుటుంబంలో ఎనిమిది మందిమృతి

**న్యూఢిల్లీ, జూన్ 4:** దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్ రెస్టారెంట్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది మరణించడం తీవ్ర విషాదాన్ని నింపింది. గురుగ్రామ్‌లోని సెక్టార్ 46కు చెందిన వివేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్ ఢిల్లీలోని మాక్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తన తండ్రిని పరామర్శించడానికి ఢిల్లీకి వచ్చారు. అతనితో పాటు అతని భార్య తర్జనీ అగర్వాల్, ఇద్దరు కుమార్తెలు జివిషా, వర్య మరో నలుగురు బంధువులు కూడా వచ్చారు. అగ్నిప్రమాదం జరిగిన ఫ్లోరిష్ స్టే బెడ్ అండ్‌బ్రేక్‌ఫాస్ట్‌లోనే వివేక్ రెండు గదులను బుక్ చేసుకున్నారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఆ బృందం హోటల్ రెస్టారెంట్‌లో అల్పాహారం తీసుకుంటోంది. ఈ అగ్నిప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది మరణించారు. వివేక్ కుటుంబంలో ప్రాణాలతో మిగిలిన ఏకైక వ్యక్తి వివేక్ అగర్వాల్ తండ్రి రాధే శ్యామ్ అగర్వాల్(80). కుటుంబంలోని ఎనిమిది మంది మరణించడంతో గురుగ్రామ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. డీఎన్ఏ టెస్టుల అనంతరం బంధువులకు మృతదేహాలను అప్పగిస్తామని అధికారులు తెలిపారు.

# భద్రాద్రికి జలగండం

>> వచ్చే ఏడాది పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ పాలకులు పనుల వేగం పెంచారు. ప్రాజెక్టులో నీళ్ళు చేరితే అనంతర పరిణామాలు ఎలా ఉంటాయనే అంశంపై అంతా భయాందోళనతో కూడిన అనిశ్చితి నెలకొంది. భద్రాచలం, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ పోలవరం అథారిటీ అధికారులు పర్యటించి దీనిపై నివేదిక రూపొందించ బోతున్నారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరీ తీర ప్రాంతమైన భద్రాచలం మన్యానికి ముప్పు పొంచి ఉన్న విషయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాచిపెడుతున్నా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఫుల్ రిజర్వాయర్ ట్యాంక్ లెవల్ వచ్చాక అది బహిరంగ రహస్యమే అవుతోంది. ప్రస్తుతం ఎఫ్‌ఆర్‌ఎల్ 135 అడుగులు నీరు నింపితే 41.15 మీటర్లు నీరు నిలిచే అవకాశం ఉంది. దాని వల్ల ముంపు నష్టాల గురించి సర్వే పనులు కొనసాగుతున్నాయి. 45.72 మీటర్లు అంటే 150 అడుగుల వరకు ఎఫ్‌ఆర్‌ఎల్ ఉంటే సంభవించే ముంపు నష్టాల గురించి కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు ద్వారా సంభవించే ముప్పును నివారించేందుకు చేపట్టే చర్యలు బృందం సిఫార్సు చేస్తుందని అంతా భావిస్తున్నారు. ముఖ్యంగా భద్రాచలం నుంచి పినపాక నియోజకవర్గాల మధ్య ఉన్న గోదావరి వరద తట్టుకునేందుకుగానూ కరకట్టల నిర్మాణం పై సూచనలు ఇస్తుందని అనుకొంటున్నారు. ఇప్పటికే ఉన్న వాటి ఎత్తును పెంచాలి. వర్షాకాలంలో స్లూయూస్‌ల దగ్గర వరద నీరు ప్రవహించదనీ ఈ సమయంలో మోటార్ల ద్వారా నీటిని తోడేయాలనీ ఇక్కడి జనం కోరుకొంటున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను మెరకకు తరలించి వారికి కాలనీలు నిర్మించాల్సి ఉంటుంది. ఎక్కువగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి. రహదారులపై ప్రవహించే వాగులపైన చప్టాలు నిర్మించాలనీ ప్రజలు కోరుకొంటున్నారనీ హరీష్ తనలేఖలో పేర్కొన్నారు. వంతెనలు ఏర్పాటు చేయాలి. అవసరమైన చోట రోడ్ల ఎత్తును పెంచాలనీ సూచించారు.

## వారం - వర్జ్యం

05-06-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
పంచమి రా.1.18, శ్రవణ పూర్తి
వర్జ్యం : ఉ.8.04-ఉ.9.50
దు.ఉ.8.10-ఉ.9.02,
2) మ.12.31-మ.1.23
శుభసమయం : ఉ.7.00-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబసభ్యుల విషయముల మీద మీ దృష్టిని కేంద్రీకరిస్తారు. ఉద్యోగులకు స్థానచలనం ఉంటుంది.

**వృషభం:** చర్చలకు, గోష్ఠులకు సహోద్యోగులతో కలిసి హాజరౌతారు. ఇతర భాషలపట్ల విదేశాలపట్ల ఆకర్షణ కలుగుతుంది.

**మిథునం:** అప్రయత్నంగా అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగ విద్యావకాశాలు లభిస్తాయి. ఆర్థికపరిస్థితి మెరుగవుతుంది.

**కర్కాటకం:** సన్నిహితుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది. కీలక వ్యవహారాలు పూర్తి చేస్తారు.

**సింహం:** కార్యాలయంలో ప్రతికూల వాతావరణం నెలకొంటుంది. షేర్లుభూముల క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కన్య :** వాహనాలు, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి విదేశీపర్యటనం.

**తుల :** ఋణాలు తీరే మార్గం దొరికినందుకు ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో స్వంతఆలోచనలు శ్రేయస్కరం.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు సోదరుల సహకారంతో పూర్తి చేస్తారు. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** కీలక వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**మకరం:** కొత్త పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది. వివాదాలకు దూరంగా ఉండండి.బంధువుల కలయిక ఉంటుంది.

**కుంభం:** ముఖ్యమైన పత్రాలు, వస్తువుల భద్రతపట్ల జాగ్రత్తలు వహించండి. కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతుంది.

**మీనం:** క్రయ విక్రయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం శ్రేయస్కరం. అకాలభోజనం,అలసట ఇబ్బంది కలిగిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వేగంగా ప్రాజెక్టులు

>> కొనసాగుతున్న మక్తల్,నారాయణ పేట,కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్1 పనులను పరిశీలించారు. ప్యాకేజ్ 1లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకొని, కాంక్రీ టు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని సీఎం అధి. కారులను ఆదేశించారు.

**గుడ్డెం దొడ్డి పంపుహౌస్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి**

జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా చేపట్టిన జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెం దొడ్డి జలాశయం సామర్థ్యాన్ని 11 లేదా15 టీఎంసీలకు పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పంపు హౌస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు ముఖ్యమంత్రికి జిల్లాకు అవసరమైన నీటి వనరుల సామర్థ్యం పెంపునకు అవసరమైన ప్రతిపాదనలను వివరించారు. ముఖ్యంగా గూడెం దొడ్డి ప్రాజెక్టు 15 టిఎంసిలకు పెంచడం, ర్యాలంపాడు సీపేజీ సమస్యను పరిష్కరించి నాలుగు టీఎంసీల నీటి స్టోరేజ్ నిలువ చేసే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉందని అలాగే మల్లమ్మ కుంట భూసేకరణ పనులను చేపట్టాల్సిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ధరూర్ మండలంలోని గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద గురువారం సాయంత్రం 4:30 ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తదితరులు బొకేలు, మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

అక్కడి నుంచి సీఎం రోడ్డు మార్గంలో జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన స్టేజ్1 గుడ్డెం దొడ్డి పంపు హౌస్ వద్దకు చేరుకొని మంత్రులతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులపై పిపిటి ద్వారా సమీక్ష నిర్వహించారు. అంతకుముందు జిల్లా ప్రాజెక్టుల గురించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అక్కడి నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండం సోమశిలకు చేరుకుని అక్కడే బస చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, మంత్రి వాకిటి శ్రీహరి, కలెక్టర్ సీహెచ్ ప్రియాంక, ఇరిగేష న్ కార్యదర్శి శ్రీధర్, చీఫ్ ఇంజనీర్ ఏ.సత్యనారాయణ రెడ్డి, ఎస్ఈ హెచ్. టి.శ్రీధర్ పాల్గొన్నారు.

# రాజ్యసభకు మీనాక్షి

>> జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ అధికారిక ప్రకటన చేశారు. కాగా, ఎఐఎడిఎంకె నాయకుడు షణ్ముగం ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మైలం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో తమిళనాడులో ఒక రాజ్యసభ స్థానం ఖాళీగా ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం దేశంలో ఖాళీ అయిన అన్ని స్థానాలతో పాటు తమిళనాడులోని రాజ్యసభ స్థానానికి కూడా ఉప ఎన్నిక నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే తమిళనాడులో టివికె ప్రభుత్వాన్ని ఏకపక్షంగా మద్దతు ఇచ్చి ప్రభుత్వంలో భాగస్వామిగా చేరిన కాంగ్రెస్ ఇప్పుడు రాజ్యసభ స్థానాన్ని కూడా తీసుకుంది. కాంగ్రెస్‌తో మరింత బంధాన్ని పెంచుకునేందుకు టివికె అధినేత, ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ రాజ్యసభ స్థానాన్ని కాంగ్రెస్‌కే కేటాయించారు.

దీంతో ఆ స్థానానికి ప్రముఖ రాజకీయ ఆర్థికవేత్త,ఎఐసిసి డేటా అనాలసిస్ విభాగం చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తిని అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కి మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు అవకాశం ఇవ్వడం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.7 రాజ్య సభ స్థానాలకు అధిష్టానం పార్టీ క్రమశిక్షణ, నిబద్ధత, సీనియారిటీ గల నాయకులను ఎంపిక చేసిందని అన్నారు. పార్టీ లో చిత్తశుద్ధితో పని చేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు..ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి మరోసారి అవకాశం ఇవ్వడం, పవన్ ఖేరా, ప్రవీణ్ చక్రవర్తి, ప్రణవ్ ఝా నీరజ్‌లకు అవకాశం ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏడుగురు రాజ్యసభ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, శుక్రవారం బెంగుళూరు విధానసౌధలో రాజ్యసభ స్థానానికి ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నామినేషన్ దాఖలు చేయనున్నారు. దీనికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్

# వెనిజులా-భారత్ మధ్య పరస్పర సహకారం

## దేశ అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌తో చర్చల్లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ,జూన్ 4:** భారత్ వెనిజులాలమధ్య నెలకొన్న సంబంధాలు దక్షిణాదిప్రపంచ దేశాలకు ఎంతోప్రయోజనకరం అవుతాయని,రెండుదేశాలు పరస్పర ప్రయోజనాలపై నిరంతరం కృషిచేస్తూనే ఉంటాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్యుజ్ భారత్ పర్యటన సందర్భంగా ఆమెను సాదరంగా స్వాగతించారు. ఇరువరిమధ్య విస్తృత స్థాయి చర్చలుజరిగాయని, ఇంధనం, క్లిష్టమైన ఖనిజవనరులు, టెక్నాలజీ, వ్యవసాయం, ఆరోగ్యం ఇరుదేశాల ప్రజలమధ్య పరస్పర సహకారం పెంపొందేవిదంగా చర్చలుజరిగాయని ప్రధాని మోడీ తన సోషల్‌మీడియా ఖాతాలో ట్వీట్‌చేసారు. లాటిన్ అమెరికా దేశాల్లో వెనిజులా భారత్‌కు అత్యంత కీలకమైన భాగస్వామ్య దేశం అని అన్నారు. వెనిజులా, భారత్‌లమధ్య సహకారం గ్లోబల్‌సౌత్‌కు ప్రాధాన్యత పెరుగుతుందని మోడీ వ్యాఖ్యానించారు. ఇరుదేశాల ప్రయోజనాలను మెరుగుపడేవిధంగా రోడ్రిగ్యుజ్‌తో జరిగిన చర్చలు ఫలప్రదం అయ్యాయనిమోడీ అన్నారు.

# 50 నుంచి 100% ల్యాండ్ వాల్యూ పెంపు

>> ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైన తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ.7 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రోక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా (ప్రొహిబిటెడ్ లిస్ట్)లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచే ఆలోచన తమ ప్రభుత్వానికి ఏమాత్రం లేదని మంత్రి స్పష్టంచేశారు. గత బీ.ఆర్.ఎస్. ప్రభుత్వం 6 శాతం నుంచి 7.5 శాతానికి పెంచింది. ఒక్క శాతం పెంచిన కూడా వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందనే ఆలోచనతో ప్రజాకోణంలో నిర్ణయం తీసుకొని వాస్తవానికి దగ్గరగా శాస్త్రీయ పద్ధతిలో భూముల విలువలను సవరించామని తెలిపారు. ఎలాంటి అక్రమాలకు తావు ఇవ్వకూడదన్న ఆలోచనతో సబ్ రిజిస్ట్రార్‌ల అధికారాలను కుదించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలల్లో వ్యవసాయ భూముల విలువ ఎకరానికి కనీసం రూ.2.75 లక్షలుగా నిర్ణయించామని, మున్సిపల్ కార్పొరేషన్ లలో ఎకరానికి రూ.5 లక్షలుగా, హెచ్.యం.డి.ఏ. పరిధిలో రూ.10 లక్షలుగా, ఓ.ఆర్.ఆర్. పరిధిలో రూ.15 లక్షలుగా నిర్ణయించామని తెలిపారు. సవరించిన భూములు విలువలపై ఎక్కువ తక్కువలుంటే సమీక్షి స్తామని తెలిపారు. భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతుండటంతో గురువారం రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రాత్రి 10 గంటల వరకు పనిచేస్తాయని,ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకుని సా.6.30 లోపు వచ్చిన వారి చెక్‌లిస్ట్ పూర్తయితే రాత్రి 10 వరకైనా రిజిస్ట్రేషన్లు చేస్తామన్నారు. భూములకు సంబంధించిన ప్రతీ డాక్యుమెంట్ ను డిజిటలైజేషన్ చేస్తామన్నారు. ప్రజలకు పారదర్శకమైన, అవినీతి రహిత సేవలు అందించేందుకు స్టాంప్స్ రిజిస్ట్రేషన్స్ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చాం. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా సమయాన్ని ఆదా చేయడమే కాకుండా అత్యాధునిక సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నాం. మొదటి దశ లో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 13 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామన్నారు. నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణా బాధ్యతను కూడా ఆ సంస్థలకే అప్పగించాం. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నాం.ఇప్పటికే నాలుగు ఇంటిగ్రేటెడ్ భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు ప్రారంభించాం. ఈ గచ్చిబౌలిలో నిర్మిస్తున్న భావనాన్ని డిసెంబర్ లోగా అందుబాటులోకి తీసుకోస్తామన్నారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. కేబినెట్ సబ్ కమిటీ ఇంకా తీర్మానం చేయనందునే జూన్ 2న సిఎం ఈ విషయాన్ని ప్రకటించలేదని తెలిపారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాల విషయంలో తాము చాలా స్పష్టతతో ఉన్నామన్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును రద్దు చేయడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఇక్కడ భూములను ఎవరికి ఉచితంగా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఒకవేళ రద్దు చేస్తే ప్రభుత్వం డబ్బు తిరిగి ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు.ప్రతిపక్ష నేతల తప్పుడు మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు తనపై ప్రేమ ఎక్కువని, అందుకే పదేపదే తనను టార్గెట్ చేస్తూ హగ్గింగ్(విమర్శల రూపంలో చుట్టుముట్టడం) చేస్తుంటారని పొంగులేటి సెటైర్లు వేశారు.

# 12 కోట్ల గంజాయి సీజ్

>> నిందితుడు సహా 10 మంది డ్రగ్ పెడ్లర్లను అరెస్టు చేసిన ఈగల్ ఫోర్స్..నిందితుల నుంచి రూ.12 కోట్ల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ నెట్ వర్క్‌తో సంబంధం ఉన్న 40 మంది నిందితులను కటకటాల్లోకి నెట్టారు.ఈ ముఠా ప్రధానంగా థాయిలాండ్ నుంచి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

**ముంబై-హైదరాబాద్-థాయిలాండ్ నెట్‌వర్క్...**

కస్టమ్స్ డిపార్టుమెంట్ ఇచ్చిన పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన ఈగల్ ఫోర్స్, ఇతర దర్యాప్తు సంస్థలతో కలిసి ఈ భారీ ఆపరేషన్‌ను నిర్వహించింది. దాదాపు మూడు నెలల పాటు అత్యంత రహస్యంగా, వ్యూహాత్మకంగా సాగిన ఈ నిఘా ప్రక్రియలో డ్రగ్స్ ముఠా కదలికలను అధికారులు ఎప్పటికప్పుడు పసిగట్టారు. చివరకు పక్కా ఆధారాలతో ఉచ్చు బిగించి, అంతర్జాతీయ డ్రగ్స్ సరఫరా చైన్‌ను చేధించగలిగారు. ఈ అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్‌లో కీలక పాత్ర పోషించిన సోధా మోసిన్ బహదూర్‌భాయ్,, సోధా మోసిన్, హర్షద్ మన్సుభాయ్ ప్రజాపతి అనే ముగ్గురు ప్రధాన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ నుండి భారతదేశానికి ఈ మత్తు పదార్థాలను అక్రమంగా తరలించడంలో వీరు కీలక సూత్రదారులుగా వ్యవహరించినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.ఈ ముఠా థాయిలాండ్, హైదరాబాద్, ముంబై కేంద్రాలుగా భారీ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నట్లు బయటపడింది. గుజరాత్‌కు చెందిన దల్ అబ్దుల్ నాయ్ అనే వ్యక్తి యువకులను ప్రలోభపెట్టి థాయిలాండ్ నుంచి గంజాయి రవాణా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠాకు సంబంధించిన వివరాలను ఈగిల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య వెల్లడించారు. బ్యాంకాక్ నుండి హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలకు హైడ్రోపోనిక్ గంజాయిని సరఫరా చేసే ఈ నెట్‌వర్క్‌లో సుమారు 200 మంది వరకు ప్రేమయం ఉన్నట్లు అనుమానిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సిండికెట్‌లో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకునేందుకు దర్యాప్తును మరింత వేగవంతం చేశామని తెలిపారు.

**యువతకు ఈగిల్ ఫోర్స్ హెచ్చరిక...**

గంజాయి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని, మాదక ద్రవ్యాల వినియోగం ఆరోగ్యానికి, భవిష్యత్తుకు హానికరమని ఈగిల్ ఫోర్స్ హెచ్చరించింది. యువత డ్రగ్స్, హానికర ఇంజెక్షన్లు, నియంత్రణలేని సప్లిమెంట్లకు దూరంగా ఉండాలని సూచించింది. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే 1908 నంబర్ లేదా ఈగిల్ ఫోర్స్ అధికారిక మార్గాల ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# లాసెట్‌లో 72.96% అర్హత

>> కోటాలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇక ఎల్ఎల్ఎం కోర్సును 23 కాలేజీలు అందిస్తుండగా వాటిల్లో 1095 సీట్లు అందుబాటులో ఉండగా అందులో 967 కన్వీనర్ కోటా సీట్లు కాగా 128 మేనేజ్‌మెంట్ కోటా సీట్లు ఉన్నాయని తెలిపారు. ఈ ఈ ఏడాది కూడా గత ఏడాది కాలేజీలు, సీట్లే అందుబాటులో ఉంటాయని.. ఒకవేళ పెరిగితే ఒకటి, రెండు కాలేజీలు పెరగొచ్చని తెలిపారు. త్వరలో కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను జారీ చేయనున్నట్టు అధికారులు ప్రకటించారు.

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు ఎల్ ఐజి స్కీం స్థలాల పరిశీలన

### 2బిహెచ్ కె పనులను పూర్తి చేయాలి: గృహ నిర్మాణ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్4:** క్యూర్ ఏరియా పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు -ఎల్ఐజి హౌసింగ్ స్కీం ను అమలు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లోనూ భూమూలను హౌసింగ్ బోర్డు, రెవెన్యూ అధికారులు గుర్తించగా, గురువారం నాడు ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి.పి.గౌతం పర్యటించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని ఉన్న హౌసింగ్ బోర్డు స్థలాలు, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ఎటువంటి తరహా నిర్మాణాలను చేపట్టాలన్న దానిపై సమగ్రమైన ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సుమారు 3 గంటల పాటు రెవెన్యూ, హౌసింగ్ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. అంబేద్కర్ నగర్ లోని 2 బిహెచ్ కె నిర్మాణాలను పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. క్యూర్ ఏరియా పరిధిలో పైలట్ ప్రాజెక్టు కింద 12,000 ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున, అందుకు తగ్గట్లుగా నిర్మాణాలను చేపట్టడానికి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. ప్రధానంగా స్లమ్ రీ డెవలప్ మెంట్, ఎల్ ఐజి నిర్మాణాలు వంటి కార్యక్రమాల్లో ఏ భూములను వేటికి వినియోగించనున్నారన్న సమాచారాన్ని అధికారుల నుంచి ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి.పి.గౌతం తెలుసుకున్నారు. గృహ నిర్మాణ పథకాల అమలు చేయడానికి అనువైన సుమారు 15 భూములను ఏ పథకాలకు వినియోగించాలన్న దానిపై సమగ్రమైన డిపిఆర్ ను రూపొందించి వెంటనే ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపాలని ఆయన సూచించారు. ఈ పర్యటనలో హైదరాబాద్ జిల్లా హౌసింగ్ పిడి అశోక్ చక్రవర్తి, హోసింగ్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కావాలంటే డికెను కలవండి

### కర్ణాటక కొత్త పిసిసి అధ్యక్షుడు బికె హరిప్రసాద్

**బెంగళూరు, జూన్ 4:** కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు 71యేళ్ల బికె హరిప్రసాద్ నియమితులయ్యారు. బిల్లవ సామాజిక వర్గానికి చెందిన ఒబిసి నాయకుడైన ఈయన, సిఎం డికె శివకుమార్ స్థానంలో బాధ్యతలు స్వీకరించారు. గురువారం బెంగళూరులో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి జి.పరమేశ్వరను కలిసిన అనంతరం కెపిసిసి అధ్యక్షుడు బికె హరిప్రసాద్ మాట్లాడుతూ, "ఎవరికైతే అధికారం కావాలో, వారు డికె శివకుమార్ వెనుక వెళ్లనివ్వండి. ఎవరైతే పార్టీని సంస్థాగతంగా తీర్చిదిద్ది బలోపేతం చేయాలనుకుంటారో, వారు తనతో రావచ్చు. మన బాధ్యతలను పంచుకుంటూ కలిసి ముందుకు సాగుదాం. పార్టీ కార్యకర్తలకు తాను ఈ హామీ ఇస్తున్నాను, వారికి అండగా నిలుస్తాను" అని అన్నారు. సంస్థాగత మార్పుల గురించి పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదఇ ఆయన తెలిపారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలతో సహా సీనియర్ నాయకులందరూ పార్టీ సంస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని హరిప్రసాద్ చెప్పారు. "వారు పార్టీని నిర్మించడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. వారి ప్రయత్నాలకు మనం బలం చేకూర్చాలంటే, మనం కూడా వీధుల్లోకి వచ్చి పోరాటాల్లో పాల్గొనాలి," అని ఆయన అన్నారు. తన మునుపటి వ్యాఖ్యను పునరుద్ఘాటిస్తూ, తన ప్రకటనలో ఎటువంటి అంతర్లీన అర్థం లేదని, దానిని సంస్థాగత బాధ్యతల సందర్భంలోనే అర్థం చేసుకోవాలని హరిప్రసాద్ స్పష్టం చేశారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

5-6-2026 శుక్రవారం సంపుటి: 32

సంచిక: 125 పేజీలు: 10+4 వెల: 6.50

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

: fb.com/vaartha Digital

ఆసుపత్రి ఐసియులో అగ్ని ప్రమాదం, ఐదుగురి మృతి

సూడాన్ దేశస్థుడికి ఎబోలా అనుమానం

5

## వానలొచ్చేశాయ్..

**కేరళంలోకి రుతుపవనాల ప్రవేశం**

రెండు రోజుల్లో రాయలసీమలోకి

ఆ తర్వాత తెలంగాణలోకి..



**తిరువనంతపురం / న్యూఢిల్లీ, జూన్ 4:** ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు కేరళంలోకి అధికారికంగా ప్రవేశించాయి. దీంతో కేరళంలో >>2

## సంపదలో దక్షిణాది సిఎంలు టాప్

మొదటి మూడు స్థానాల్లో డికె, చంద్రబాబు, విజయ్

8వ స్థానంలో సిఎం రేవంత్‌రెడ్డి



దేశంలోని సంపన్న ముఖ్యమంత్రులలో దక్షిణాది నేతలే టాప్ 3లో ఉన్నారు. వీరిలో కర్ణాటక సిఎం డికె శివకుమార్ రూ. 1413 కోట్ల సంపదతో నం.1 స్థానంలో ఉన్నారు. రూ. 931 కోట్ల సంపదతో రెండో స్థానంలో ఏపి సిఎం చంద్రబాబు. రూ. 648 కోట్ల సంపదతో తమిళ సిఎం విజయ్ టాప్ 3లో ఉన్నారు. ఈజాబితాలో రూ. 30 కోట్ల సంపదతో సిఎం రేవంత్ రెడ్డి 8వ స్థానంలో ఉన్నారు.

8



గురువారం భారీ వర్షానికి జలమయమైన కరీంనగర్‌లోని రహదారులు

# పలు జిల్లాల్లో భారీ వర్షం

కామారెడ్డిలో 7.1 సెం.మీ వర్షపాతం

స్టేషన్ గణపురం: 6.8 సెం.మీ

సంగారెడ్డి జిల్లా: 5.3 సెం.మీ

రామాయంపేట:3.6 సెం.మీ

**కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం, జొన్నలు**

**ఇళ్లపై పిడుగులు, కూలిన విద్యుత్ స్తంభాలు**



కరీంనగర్ జిల్లాలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని తీస్తున్న రైతులు

**హైదరాబాద్,జూన్4,ప్రభాతవార్త:** వేసవి ఎండలతో అల్లాడిపోతున్న తెలంగాణపై ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో పెనుగాలికి తోడుగా ఉరుముల మెరుపులు పిడుగులతో కురిసిన జడివాన జనజీవనంపై పెనుప్రభావం చూపింది. మేఘాలు వర్షించడంతో కొందరికి మోదం కలిగితే మరికొందరికి ఆరుగాలం పండించిన పంట కళ్ళముందే తడిసిముద్దవుతుంటే ఖేదం కలిగించింది. మెదక్‌జిల్లా నిజాంపేటలో ఇంటిపై పిడుగు పడింది ఇంట్లో ఎవరు ఆసమయంలో లేకపోవడంతో ప్రాణనష్టం సంభవించలేదు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో నాలుగు ఇళ్ళపై ఉన్న రేకులు కొట్టుకొని పోవడంతో ఆ ఇళ్ళుధ్వసమైనాయి. తెలంగాణ >>2

## రాజ్యసభకు మీనాక్షి

**తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జికి సీటు కేటాయింపు**

**నేడు బెంగళూరులో నామినేషన్ వేయనున్న ఖర్గే**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్4:** దేశ వ్యాప్తంగా రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం ఏడుగురు అభ్యర్థుల పేర్లను రాష్ట్రాల వారీగా ప్రకటించింది. రాజ్యసభ ఎన్నికలకు ఏడుగురు అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ అధిష్ఠానం విడుదల చేసింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు మధ్యప్రదేశ్ నుంచి అవకాశం కల్పించారు. కర్ణాటక నుంచి ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే,పవన్ ఖేరా, మన్సూర్ అలీఖాన్,రాజస్థాన్ నుంచి నీరజ్ దాంగి,తమిళనాడు నుంచి ప్రవీణ్ చక్రవర్తి, జార్కండ్ నుంచి ప్రవీణ్ ఝూకి రాజ్యసభ సీట్లను కేటాయిస్తూ కాంగ్రెస్ పార్టీ >>2

**రాజ్యసభకు బిజెపి అభ్యర్థుల ఎంపిక**

**తరుణ్‌చుగ్, రజనీశ్ అగ్రవాల్ మధ్యప్రదేశ్ నుంచి పోటీ**

5

# వేగంగా ప్రాజెక్టులు

**ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించిన సిఎం రేవంత్**

మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పనులు పరిశీలించిన సిఎం

ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్ష ఎకరాలకు సాగు నీరు

**గూడెందొడ్డి ప్రాజెక్టును 15 టిఎంసిలకు పెంచాలన్న అధికారులు**



గురువారం మక్తల్ కొడంగల్ ఎత్తిపోతల పనులను పరిశీలిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు ఉత్తమ్ కుమార్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తదితరులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టుల బాటపట్టారు. ప్రాజెక్టుల స్థితిగతులపై క్షేత్ర స్థాయిలోపర్యటించారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ పర్యటనలో భాగంగా మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. భీమా, కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు గురువారం సీఎం మక్తల్ సందర్శించారు. ప్రాజెక్టు నిర్మాణంలో వేగం పెంచాలని సూచించారు. బెంగళూరు నుంచి కర్ణాటక మంత్రి బోసు రాజుతో కలిసి నేరుగా మక్తల్ చేరుకున్న సీఎంకు మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి,దామోదరరాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు, వాకిటిశ్రీహరి, జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టుల ఫోటో గ్యాలరీని సీఎం వీక్షించారు. మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం, భీమా, కృష్ణా నదులపై ప్రతిపాదిత బ్యారేజీ పనుల పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్, ప్లాన్ మ్యాప్స్ ద్వారా ఇరిగేషన్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అక్కడ నుండి నేరుగా కాట్రేవుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పరిశీలించడానికి మక్తల్ మండలం కాట్రే వుపల్లి గ్రామ సమీపంలో >>2



## రూ.12 కోట్ల గంజాయి సీజ్

**అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠా ఆటకట్టు**

**40 మంది అరెస్టు**

**ఈగల్‌ఫోర్స్ భారీ ఆపరేషన్**

**హైదరాబాద్ జూన్ 4 ప్రభాతవార్త:** తెలంగాణ ఈగల్ పోలీసులు డ్రగ్స్ కేసులో కీలక ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు నెల రోజుల పాటు నిఘా పెట్టి అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ ముఠాను అదుపులోకి తీసుకున్నారు. కీలక >>2

# లాసెట్‌లో 72.96% అర్హత

**త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలు జారీ**

ఫలితాలు విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి



గురువారం హైదరాబాద్‌లో లా సెట్ ఫలితాలు విడుదల చేస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తదితరులు


**హైదరాబాద్, ప్రభాతవార్త, జూన్ 4:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు లా కాలేజీల్లో మూడు సంవత్సరాలు, 5 సంవత్సరాల కోర్సు, పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లా సెట్, పీజీ లాసెట్-2026 పరీక్షల్లో 72.96శాతం మంది అర్హత సాధించారు. పరీక్షలకు 66,864 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 54,374 మంది పరీక్షకు హాజరయ్యారు.వారిలో 39,673 మంది (72.96శాతం) అర్హత సాధించారు.లాసెట్, పీజీ లాసెట్-2026 ఫలితాలను గురువారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్, లాసెట్, పీజీలాసెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి పాల్గొన్నారు. లాసెట్, పీజీ లాసెట్ పరీక్షను మే 18న రాష్ట్రంలో 71 కేంద్రాల్లో నిర్వహించారు. పరీక్షకుపురుషులు 44,882 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 36,117 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 26,878 మంది(74.42శాతం) అర్హత సాధించారు. మహిళలు 21,964 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 18,248 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 12,788 మంది(70.08శాతం) అర్హత సాధించారు. ట్రాన్స్‌జెండర్లు 18 మంది దరఖాస్తు చేసుకోగా 9 మంది పరీక్షలకు హాజరైతే వారిలో ఏడు మంది(77.78శాతం) అర్హత సాధించారు. 3 సంవత్సరాల లాసెట్‌కి 47,573 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 29,327 మంది(76.65శాతం) అర్హత సాధించారు. 29327 చివరి ర్యాంక్‌గా ప్రకటించారు. 5 సంవత్సరాల లా కోర్సులో 14,077 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 11,520 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 6073 మంది(52.72శాతం) అర్హత సాధించారు. 6073 చివరి ర్యాంక్, ఎల్‌ఎల్‌ఎంకి 5214 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 4593 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 4273 మంది(93.03శాతం) అర్హత సాధించారు. 4273 చివరిర్యాంక్‌గా ప్రకటించారు. గతఏడాది రాష్ట్రంలో మొత్తం 34 లా కాలేజీలున్నాయని, వాటిలో 10 ప్రభుత్వ కాలేజీలు కాగా 24 ప్రైవేటు కాలేజీలని వాటిల్లో 10,691 సీట్లు అందుబాటులో ఉన్నాయని బాలకిష్టారెడ్డి తెలిపారు. వాటిలో 3 సంవత్సరాల కోర్సును అందించే 29 కాలేజీల్లో 5336 కన్వీనర్ కోటా సీట్లు, 1176 మేనేజ్‌మెంట్ కోటా సీట్లు ఉన్నాయన్నారు. 5 సంవత్సరాల లా కోర్సును 26 కాలేజీలు అందిస్తుండగా వాటిల్లో 1758సీట్లు కన్వీనర్ కోటాలో, 491సీట్లు మేనేజ్‌మెంట్ >>2

# 50 నుంచి 100% ల్యాండ్ వాల్యూ పెంపు

నేటి నుంచి కొత్త ధరలు అమలు

**సబ్ రిజిస్ట్రార్లకు ఇక కనీస అధికారాలు మాత్రమే**

**ఫ్యూచర్‌సిటీ ప్రాజెక్టు యధాతథం: మంత్రి పొంగులేటి**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియా ప్రతినిధులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిట్‌చాట్ చేశారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రర్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు.

సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. రెవెన్యూ విషయంలో..తెలంగాణను మిగతారాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

తాను వచ్చాక ఏసీబీ ట్రాప్ ఆయిన ఫైల్స్ అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్లు రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు.కానీ తానువచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 >>2


## పోలవరం కలవరం.. భద్రాద్రికి జలగండం


150 ఎఫ్‌ఆర్‌ఎల్ నీటిమట్టంతో దేవాలయం మెట్లవద్దకు నీరు

భద్రాచలం, అశ్వాపురం, బూర్గంపాడు ప్రజల్లో ఆందోళన

ముంపుపై పోలవరం అథారిటీ అధికారుల సర్వే

పోలవరం అథారిటీకి లేఖరాసిన హరీష్‌రావు





**హైదరాబాద్,జూన్ 4ప్రభాతవార్త:** పోలవరం పూర్తయితే భద్రాచలం పట్టణానికి నిత్యం జలగండమేనని హరీశ్‌రావు ఆవేదన చెందారు. పోలవరం బ్యాక్‌వాటర్‌తో జనవాసాలు,పారిశ్రామిక ప్రాంతాలకుముప్పు ఏర్పడే అవకావం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ పోలవరం అథారిటికి లేఖ రాశారు. హరీష్‌రావు రాసిన లేఖను గురు వారం భద్రాచలంలో పర్యటిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీబృందం అధికారులకు పినపాక, భద్రాచలం బిఆర్ఎస్ నాయకులు ఆ లేఖను అందజేశారు. భద్రాచలంలోనే పోలవరం అథారిటీ ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని హరీష్‌రావు కోరారు.భద్రాచలం వద్ద తక్షణమే కరకట్టల నిర్మాణం చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ముంపు బాధితులకు పరిహారం అందించి పునరావాసం కల్పించాలన్నారు.ప్రాజెక్టులో నీటి నిల్వ 150 అడుగుల మేర ఉన్నప్పుడు వానలు కురిస్తే అధిక ప్రాంతాలపై ముంపు ప్రభావం ఉంటుందని అధికారులు కూడా హరీష్‌రావు సూచనలతో ఏకీభవిస్తున్నారు. పోలవరం నీటి మట్టం 150 అడుగులకు ఎఫ్ ఆర్‌ఎల్ లెవల్‌కు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక ఎప్పుడు భద్రాచలంను వెంటాడుతూనే ఉంటుంది. అంతేకాదు సాధరాణ రోజుల్లో కూడా రామాలయం మెట్ల దాకా నీరు ప్రవహించే ప్రమాదముందని అధికారులు అంచనావేస్తున్నారు. ఇప్పుడు ఇదే సమస్య సర్వత్రా కలవర పరుస్తోంది. దీంతో ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించి పోలవరం వరదను పర్యవేక్షించనున్నారు. ఈ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి, వరద గురించి సర్కారుకు నివేదికలు పంపనుంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం >>2

వార్త


క్షమించడం, క్షమాపణ పొందడం ఒకే నాణేనికి రెండు వైపులు. వాటి మధ్య సమన్వయం సాధించడమే ముఖ్యమైన కర్తవ్యం.

-ఇ. గిబ్బన్

# నిర్లక్ష్యానికి పరాకాష్ట!


దేశ రాజధాని ఢిల్లీలో మెడికల్ టూరిజానికి ఏమాత్రం భద్రత ఉండదని అనుమానించే దుర్ఘటనకు బుధవారం రాజధానిలో జరిగిన అగ్నిప్రమాదం 21 మంది ప్రాణాలను బలితీసుకోవడం సాక్షీభూతమైంది.'అభివృద్ధి, సాంకేతిక పురోగతి గురించి గర్వంగా మాట్లాడుకునే సమాజంలో ఇప్పటికీ ప్రాథమిక భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యమే ఇలాంటి దుర్ఘటనలకు కారణమవడం విచారకరం. దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లోని 'ఫ్లోరిష్ స్టే' అనే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ హోటల్‌లో బుధవారం ఉదయం 8:50 గంటలకు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గ్రౌండ్ ఫ్లోర్‌లోని 'లెమన్ గ్రీన్'రెస్టారెంట్ నుంచి మొదలైన మంటలు ఆరు అంతస్తులకు వ్యాపించాయి. ఎంతో మంది ప్రాణాలు సజీవ దహనమయ్యాయి. వారిలో ఎక్కువ మంది వైద్య సేవలు కోసం భారత్‌కు వచ్చిన విదేశీ అశ్రితులే. తీవ్రమైన మంటల మధ్యన భయంతో పైఅంతస్తు నుంచి కిందకు దూకుతున్న వీడియోలు అందరికీ ఎంతో హృదయ విదారకంగా అనిపించాయి. వారిని ఏ విధంగానూ రక్షించలేని పరిస్థితుల్లో ప్రత్యక్ష సాక్షులు కూడా విలవిల్లాడిపోయారు. ప్రమాద సమయంలో లాడ్జిలో ఉన్న వారంతా గాఢనిద్రలో మునిగి ఉన్నందున మృత్యువునుంచి తప్పించుకోలేకపోయారు. ఈ ఘటనలో అనేక మంది పొగతో ఉక్కిరిబిక్కిరై మరణించగా, కొందరు ప్రాణాలను కాపాడుకోవడానికిభవనంపై అంతస్తుల నుంచి దూకాల్సిన పరిస్థితి ఏర్పడింది. అత్యవసర పరిస్థితుల్లో బయటపడేందుకు ఒక్క దారీ సరైనదిలేకపోవడం,ప్రత్యామ్నాయ మార్గమే ఏర్పాటులో లేకపోవడం, భవన యజమానులు భద్రతా నిబంధనలను పాటించకపోవడం, నిరంతర తనిఖీలలో లోపాలు ఉండటం వంటి అంశాలు ఈ విషాదానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. భవనానికి ఫైర్ డిపార్ట్‌మెంట్ అనుమతి లేదు. ఇన్‌హౌస్ ఫైర్ ఫైటింగ్ వ్యవస్థ లేదు. పై అంతస్తులకు ఒకేదారిలో సాధారణ మెట్లు నిర్మితం, ఒకే ప్రవేశ నిష్క్రమణ ద్వారం మాత్రమే. ప్రాథమిక నివేదికల ప్రకారం భవనంలో సరైన అగ్నిమాపకభద్రతా ఏర్పాట్లు లేకపోవడం, ఒకే ప్రవేశ నిష్క్రమణ మార్గం ఉండటం వంటి అంశాలు ప్రాణనష్టాన్ని పెంచినట్లు తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తులో భవనంలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు తగిన స్థాయిలో లేవని వెల్లడైంది. మృతుల్లో బంగ్లాదేశ్, నైజీరియా,మొజాంబిక్, లైబీరియా, తుర్క్‌మెనిస్తాన్ వాసులు ఉన్నారు. వారు దగ్గరలోని ఆస్పత్రిలో చికిత్స కోసం ఉండేవారు. అంటే ఈ ప్రాంతం 'మెడికల్ టూరిజం' కోసం వచ్చేవారికి ఆశ్రయం కల్పిస్తోందన్న జిజ్ఞాసఉంది. కానీ అక్కడ భద్రత శూన్యమనీ,అక్రమ నిర్మాణాలకు ఆశ్రయం ఇచ్చేవ్యవస్థలో మార్పురాకపోతే,మాలవియా నగర్‌లో ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరగవనే గ్యారంటీ ఏమీ లేదు. విచిత్రమే మిటంటే ఆ భవనానికి అగ్ని నుండి భద్రత కలిగించే ఒక్క జాగ్రత్త కూడా తీసుకోలేదు.మరి ఏలిన వారు ఏమి చేస్తున్నారో. తిలపాపం తలో పిడికెడు అన్నట్లు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ వారి భాగస్వామ్యమూ ఈ హోటల్ అనుమతులలో నిర్లక్ష్యం ఉంది. ఆ హోటల్‌లో 20 గదులున్నాయి. కానీ కేవలం 6 గదులకు మాత్రమే అనుమతులున్నాయి. భవనయజమాని లోకేష్ బజాజ్‌ని అరెస్ట్ చేశారు. ఎంతోమంది బలైపోయిన ఒక సంఘటనలో భవన యజమానిని అరెస్ట్‌తో పోలీసుశాఖ, బాధ్యులైన ఇతర అధికారుల బాధ్యత తీరుతుందా.? ఇలాంటి ప్రమాదాల్లో ఒక అరెస్ట్ చేసేసి పోలీసులు చేతులుదులు పుకుంటారని మనకు తెలిసిందే. ఢిల్లీ అగ్నిప్రమాదం కేవలం ఒక ప్రమాదం కాదు, ఇది భద్రతా వ్యవస్థల్లో ఉన్న లోపాలపై ఒక హెచ్చరిక. పోయిన ప్రాణాలు తిరిగిరావు. అయితే వారి మరణాలు అధికారిక సమాజాన్ని తట్టి లేపాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, భద్రతపై రాజీ పడిన ప్రతి చోట మరో విషాదం పొంచి ఉందని ఈ ఘటన ప్రభుత్వాలకు గుర్తుచేస్తోంది. అగ్నిమాపక భద్రత నిబంధనలు ఉల్లంఘించే అన్ని గెస్ట్‌హౌస్‌లు, హోటళ్లను సీల్ చేయాలి. బాధ్యులపై ఢిల్లీ ప్రభుత్వం క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అన్ని వాణిజ్య భవనాలకు ఏటా ఫైర్ సేఫ్టీ ఆడిట్ చేయాలి. సర్టిఫికేట్ లేకపోతే కరెంట్ కట్, లైసెన్స్ రద్దు. అంతస్తుల పైన ఉన్న ప్రతి భవనానికి కనీసం 2వైపులా మెట్లు, ఫైర్ ఎస్కేప్ తప్పనిసరి చేయాలి.లేకపోతే అనుమతినీయకుండా నిబంధాలను రూపొందించుకోవాలి.ఫైర్ ఆఫీసర్ అనుమతిలేకుండా హోటల్ నడిపితే యజమానితో పాటు సంబంధిత అధికారిని కూడా బాధ్యులను చేయాలి.ఢిల్లీ టూరిజం, ఆస్పత్రులు విదేశీ రోగులకు భద్రత చెక్‌లిస్ట్ ఇవ్వాలి. అన్ని గెస్ట్ హౌస్‌లలో ఆటోమేటిక్ స్ప్రింక్లర్, స్మోక్ డిటెక్టర్ తప్పనిసరి. నానోసెన్సార్ల ద్వారా రియల్‌టైమ్ మానిటరింగ్. షార్ట్ సర్క్యూట్‌లు, విద్యుత్ లోపాలు అనేకఅగ్ని ప్రమాదాలకు కారణమవుతున్నందున నిరంతర తనిఖీలు అవసరం. భవనం భద్రతా నిబంధనలు పాటించకపోతే, అవి ముందుగానే గుర్తించాల్సిన బాధ్యత తనిఖీ అధికారులపై కూడా ఉంటుంది. ఫైర్ సేఫ్టీ తనిఖీలు క్రమం తప్పకుండా జరిగి ఉంటే ప్రమాదం తీవ్రత తగ్గే అవకాశం ఉండేది.దేశంలో అనేకప్రాంతాల్లో భవననియమాలు, అగ్నిమాపక నిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు తరచుగా వినిపిస్తుంటాయి. ఈ ఘటన కూడా అమలు లోపాలను బహిర్గతం చేసింది. దేశవ్యాప్తంగా హోటళ్లు, లాడ్జీలు, రెస్టారెంట్లలో భద్రతా తనిఖీలను తప్పనిసరి చేయడం కూడా అత్యవసరం.

తరచూ అబద్ధాలు చెప్పినందువల్ల ఒక్కోసారి నిజం చెప్పి కూడా ఎదుటి వారిని నమ్మించలేని పరిస్థితి తెచ్చుకుంటాం.



బైరన్

జ్ఞానం ఉపదేశాల వల్ల, ఉపన్యాసాలు వినడం వల్ల రాదు. అనుభవపూర్వకంగా మాత్రమే తెలిసేది.



మార్షల్

## ప్రజావాక్కు



### పతనమవుతున్న విలువలు

మనదేశంలో వినోదమే ప్రధానంగా సాగే టీవీ ఛానళ్లలో ప్రసారం అయ్యేసీరియళ్లలో విలువలు పతనమవుతున్నాయి. దేశంలోని అన్ని భాషలలో వచ్చే సీరియళ్ళు దాదాపుగా ఒకే మూస పద్ధతిలో ఉంటున్నాయి.ఈ సీరియళ్ళు ప్రముఖంగా పగ, ప్రతీకారం,ఈర్ష, ద్వేషం, మోసం, దగా, కుయుక్తులు, కుట్రలు, హత్యలు, దొంగవేషాలు, నమ్మించి మోసగించటం వంటికథాంశాలతో ఊదరగొడుతున్నాయి.వృద్ధులు,మహిళలు,పనీపాట లేనివారు ఇత్యాది వర్గాలు వీరి టార్గెట్. ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరపి లేకుండా, ఆ ఛానల్ ఈ ఛానల్ అని లేకుండా అన్ని ఛానళ్లలో వినోదరంగం ప్రజలను టీవీలకు అతుక్కుపోయేంతగా బానిసలను చేస్తోంది.టీవీ సీరియళ్ళలోని వివిధ భావోద్వేగాలు ప్రజలను ప్రభావితం చేస్తూ వారిని దుష్ట మార్గంలోకి లాగుతున్నాయి. ప్రజలు మానసిక రుగ్మతలు కలిగించే టీవీ సీరియళ్ళ జోలికి పోకుండా పుస్తక పఠనమో లేక కొత్త అభిరుచులను పెంచుకుంటూ వాటిలో నిమగ్నమై సమాజానికి తోడ్పాటు కాగలగాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### ప్రైవేట్ విద్యా సంస్థలు ఆగడాలు

ఈ ఏడాది మా విద్యాసంస్థలో మీ సర్వీసులు కొనసాగించాలంటే ఒక్కొక్కరూ ఖచ్చితంగా 20అడ్మిషన్లు చేయాలి. లేదంటే మీ సేవలు మాకు అవసరం లేదు అని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఆయా యాజమాన్యాలు లక్ష్యాలు నిర్దేశిస్తున్నాయని ప్రచారం కొనసాగుతుంది. దీంతో గ్రామాల్లో అడ్మిషన్ల వేటమొదలైంది.మా స్కూల్‌లో కాలేజీలో చేర్పించండి. మీ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతాం. ఫీజు రాయితీలు కూడా కల్పించి నాణ్యమైన విద్య నందిస్తామంటూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకాలేజీల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం వేస్తున్నారు.

- కె. సతీష్, వరంగల్‌జిల్లా

### ఖాళీ సీట్లను భర్తీ చేయాలి

గురుకులాల్లో పనిచేస్తున్నలెక్చరర్స్,టీచర్స్,నాన్ టీచింగ్ స్టాఫ్, పిల్లలకు కూడా గురుకులాల్లో మిగిలిన సీటు, ఖాళీ సీట్లు భర్తీ చేయాలి. ప్రతి గురుకులం ప్రతి తరగతిలో సంవత్సరం మొత్తం సీట్లు మిగిలి ఉంటున్నాయి. వృథాగా ఉండే కంటే గురుకులాల్లో పని చేస్తున్న వారి పిల్లలకు ఇవ్వాలి.ఈసంవత్సరం మొత్తం భర్తీ చేయాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### శిశు అక్రమ విక్రయాలు

రెండు తెలుగు రాష్ట్రాలలో దత్తత పేరిట యథేచ్ఛగా సాగుతున్న శిశు విక్రయాలను అడ్డుకోవడం అత్యవసర సామాజిక బాధ్యతగా మారింది. ఇటీవలి కాలంలో వెలుగుచూస్తున్న అక్రమ దత్తతలు,మధ్యవర్తుల మోసాలు,అంతరాష్ట్ర శిశు విక్రయ ముఠాల ఉదంతాలు ఈ సమస్య తీవ్రతకు అద్దం పడుతున్నాయి.సంతానం లేని దంపతుల ఆరాటాన్ని, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని దళారులు రూ.లక్షల్లో వ్యాపారం చేస్తున్నారు. సాంకేతికతను వాడుకుంటూ రహస్య సంప్రదింపుల ద్వారా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు.పిల్లల దత్తతకు చట్టబద్ధమైన మార్గం ఒక్కటే. కేంద్ర ప్రభుత్వ సంస్థ కారా మహిళా, శిశుసంక్షేమ శాఖల ద్వారానే ఈ ప్రక్రియ జరగాలి. అక్రమ దత్తతలను అనుమతిస్తే బాలల అక్రమ రవాణా విపరీతంగా పెరిగిపోతుందని అత్యున్నతన్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఈ ముఠాల ఆటకట్టించడానికి ప్రభుత్వాలు, పోలీస్ యంత్రాంగం, ఫెర్టిలిటీ కేంద్రాలు, అంగన్వాడీలు సమన్వయంతో పనిచేయాలి. ప్రైవేటు ఆసుపత్రులలో జనన రికార్డులను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద కేసులపై గట్టి నిఘా పెట్టాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### జీతాలలో కోత విధించాలి

ఈ మధ్య కొన్ని ఐటీ దిగ్గజ సంస్థలు సైతం తమకు లాభాలు తగ్గిపోతున్నాయని వేల మంది ఐటీ వుద్యోగుల్ని ఆగమేఘాల మీద తొలగించి వేస్తున్నాయి. వారికి తగిన పరిహారం కూడా చెల్లిస్తున్నామని సంస్థలు ప్రకటిస్తున్నాయిగాని, సంవత్సరాల తరబడి ఆ కంపెనీ వృద్ధికి సేవచేసి జీవితంలో స్థిరపడుతున్న వేళయుజ్ అండ్రతో అన్నవిధంగా వున్న పళంగా వారి వుద్యోగాలు తొలగించటం అన్యాయం.గొప్పలకోసం పెద్ద వేతనాలు ఇస్తున్న ఈ సంస్థలు తమ నష్టాలను తొలగించుకోవాలని భావిస్తే వుద్యోగులను తొలగించే బదులు వారి వేతనాలపై కోత విధించవచ్చు.

- టి. సాంబశివరావు, గుంటూరు

### గందరగోళానికి గురి చేయొద్దు

ఇటీవల ప్రతి విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడం సర్వసాధారణమైపోయింది.నూతన పెన్షన్లు, దరఖాస్తులు అంటూ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినప్పటికీ మీసేవ, నెట్ సేవ సెంటర్లు ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తూ గందరగోళానికి గురి చేస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి విధానాలను అరికట్టితేనె మేలు జరిగే అవకాశం.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# తరుముతున్న పర్యావరణ సంక్షోభం!

**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అభివృద్ధిని కేవలం ఆర్థిక వృద్ధిగా చూడలేదు. ఆయన దృష్టిలో అభివృద్ధి అంటే సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ అని చెప్పారు. అడవులను కోల్పోయేది ఎక్కువగా గిరిజన సమాజాలే. లాభాలు పొందేది ప్రధానంగా పెద్ద పెట్టుబడిదారులు.ఈ అసమానత అంబేద్కర్ ఊహించిన ప్రజాస్వామ్య అభివృద్ధి నమూనాకు విరుద్ధం. అభివృద్ధి అవసరమే కానీ ప్రకృతిని నాశనం చేసే అభివృద్ధి చివరికి సమాజాన్నే నాశనం చేస్తుంది. కార్పొరేట్ పెట్టుబడులు రావాలి, పరిశ్రమలు రావాలి, ఉద్యోగాలు పెరగాలి. అయితే ఇవన్నీ ప్రకృతి పరిరక్షణ, గిరిజన హక్కులు,పర్యావరణ న్యాయం అనే మూడు సూత్రాలపై ఆధారపడి ఉండాలి. పర్యావరణ సంక్షోభం అనేది చెట్లకొరత సమస్య కాదు, అది రాజకీయ సంకల్పం, కార్పొరేట్‌ల బాధ్యత, ప్రజల అవగాహన, యువత చైతన్యం, భవిష్యత్ తరాల మనుగడకు సంబంధించిన సమస్య.**



డాక్టర్ ఎ. భాగ్యరాజ్

ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచం పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. పాఠశాలల్లో మొక్కలు నాటడం, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రమాణాలు చేయడం, రాజకీయ నాయకులు ఫోటోలు దిగడం, కంపెనీలు ప్రకటనలు విడుదల చేయడం వంటి ఆర్భాటాలతో జరుగుతున్నాయి. అయితే దేశంలో పర్యావరణం నిజంగా రక్షించబడుతోందా? అని చూస్తే దేశంలో వాయుకాలుష్యం పెరుగుతోంది, నదులు, సరస్సులు కలుషితమవుతున్నాయి. క్రమంగా అడవులు తగ్గుతున్నాయి, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి, వాతావరణ మార్పుల కారణంగా తీవ్ర ఉష్ణోగ్రతలు, వరదలు,కరవులు, అకాల వర్షాలు పెరుగుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ నేడు ప్రకృతి సమస్య కాదు. ఇది దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక, ఆరోగ్య, జాతీయ భద్రత సమస్యగా మారింది. భారతదేశం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభం ప్రముఖంగా, భారత్ గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేని వేడి తరంగాలను ఎదుర్కొంటోంది. ఢిల్లీ, రాజస్థాన్ ప్రాంతాల్లో 50 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి, ప్రతి సంవత్సరం వేలాదిమంది వడదెబ్బలతో బాధపడుతున్నారు, వ్యవసాయ దిగుబడులు తగ్గిపోతున్నాయి. భారత్ ప్రపంచ జనాభాలో 18 శాతం కలిగి ఉన్నా, ప్రపంచ మంచినీటి వనరుల్లో కేవలం 4 శాతం మాత్రమే ఉంది. ఇప్పటికేఅనేక నగరాలలో నీళ్లలేని పరిస్థితిని చూస్తున్నాము. పలు అధ్యయనాల ప్రకారం 2030 నాటికి మరింత ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నాయి. ఇక వాయు కాలుష్యానికి వస్తే ప్రపంచంలో అత్యధిక కాలుష్య నగరాల జాబితాలో అనేక భారత నగరాలు ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా రాజకీయ నాయకుల పాత్రని చుస్తే ప్రతి ఎన్నికల సమయంలో అభివృద్ధి పేరుతో భారీ ప్రాజెక్టులు ప్రకటిస్తారు. కానీ ఎన్ని ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సక్రమంగా తీసుకుంటున్నారు? ఎన్ని అడవులు నాశనం అవుతున్నాయి? ఎన్ని నదులు పారిశ్రామిక కాలుష్యానికి బలవుతున్నాయి? ఇలా చూస్తుంటే చాలా సందర్భాల్లో రాజకీయ వ్యవస్థకు పర్యావరణం కంటే తక్షణ ఎన్నికల లాభాలే ముఖ్యమవుతున్నాయి. ప్రస్తుతం అండమాన్, నికోబార్ దీవులలో అడవుల విధ్వంసానికి ప్రధాన కారణం, వివాదాస్పదమైన రూ. 72,000-81,000 కోట్ల 'గ్రేట్ నికోబార్ ఐలాండ్ ప్రాజెక్టు' ఈ భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టు 160 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఇది రాబోయే రెండు దశాబ్దాలలో, దీని కారణంగా సుమారు 7 నుండి 10 లక్షల చెట్లు నరికివేయబడతాయని అంచనా. అలానే ఛత్తీస్గఢ్, మణిపూర్ రాష్ట్రాలలో కూడా అటవీ ప్రాంతం గనులకోసం కనుమరుగుకాబోతున్నాయి. పర్యావరణ పరిరక్షణ కంటే 'వ్యాపారం చేసే సౌలభ్యం'కు ప్రాధాన్యతనిచ్చినందుకు, ముసాయిదా పర్యావరణ ప్రభావ అంచనా (ఈ.ఐ.ఏ) నోటిఫికేషన్ 2020 పర్యావరణవేత్తలు పౌరసమాజం నుండి తీవ్రవిమర్శలను ఎదుర్కొంది. ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ రాజకీయాలు అభివృద్ధి పేరుతో విధ్వంసము సృష్టిస్తోంది. ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ రాజకీయాలు అభివృద్ధి పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నాయి. కార్పొరేట్ రంగం ఆర్థికాభి వృద్ధి దేశానికీ అవసరం. కానీ





నియంత్రణ లేకుండా జరిగే అభివృద్ధి పర్యావరణానికి ముప్పుగా మారుతుంది. ప్రధానంగా గనుల తవ్వకాలు, అడవుల విధ్వంసం,గిరిజనుల నిర్వా సనం, భూగర్భ జలాల కలుషితం, పారిశ్రామిక కాలుష్యం, నదుల్లో వ్యర్థాల విడుదల చేయడం, భూమిని,గాలిని కలుషితం చేస్తున్నారు. అనేక కంపెనీలు 'గ్రీన్, సస్టైనబుల్'అనే ప్రచారం చేస్తాయి. కానీ వాస్తవంలో అధిక కర్బనఉద్గారాలు విడుదల చేయడం, అధిక నీటి వినియోగం, ప్లాస్టిక్‌వ్యర్థాలు ఇలా కొనసాగుతూనే ఉంటాయి. నేటి జెన్ జి (భవిష్యత్తు తరం) అంటే 1997-2012 మధ్య జన్మించిన వారు,భారత జనాభాలో కీలక శక్తి వారే. భవిష్యత్ ఓటర్లు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విధాన నిర్ణేతలు వారే. సోషల్ మీడియా ద్వారా పర్యావరణ అవగాహనను, ప్రజా ఒత్తిడిని, సమాచార వ్యాప్తి వేగంగా చేయగలరు.వినియోగదారులు ఏ ఉత్పత్తులు కొనాలి? ఏ కంపెనీలను బహిష్కరించాలి? అనేది భవిష్యత్తు తరం నిర్ణయించగలదు. ఉదాహరణకు కాక్రోచ్ పార్టీ సోషల్ మీడియాలో చేసిన సవాలునుచూశాం. భవిష్యత్తులో యువత పర్యావరణ విధానాలను వాతావరణ చర్యలను ప్రభావితం చేయగల స్థితికి రావాలి. చాలామంది యువత డి.పిలు మార్చడం, హ్యాష్ట్యాగ్ పోస్టులు పెట్టడం వరకే పరిమితం అవుతున్నారు. కానీ అసలు అవసరం ఏమిటంటే స్థానిక ఉద్యమాలు, చెరువుల పరిరక్షణ, చెట్ల సంరక్షణ, సమాచార హక్కువినియోగం, ప్రజా సమస్యల్లో, విచారణలో పాల్గొనడం అవసరం. భారత రాజ్యాంగం ఆర్టికల్ 48ఎ ప్రకారం రాష్ట్రం పర్యావరణాన్ని రక్షించాలి. ఆర్టికల్ 51ఎ(జి)ప్రకారం ప్రతి పౌరుడు ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత కలిగి ఉంటాడు. అంటే పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. ప్రజలరాజ్యాంగ విధి కూడా. అభివృద్ధి, పర్యావరణంపై చర్చ సందర్భాలలో అభివృద్ధి కావాలంటే కొంత పర్యావరణ నష్టంతప్పదుఅనేది కొంత వరకు నిజం. కానీ సరైన ప్రశ్న ఏంటంటే ఏ అభివృద్ధి? ఎవరి కోసం? ఎంత నష్టం? ఒక పరిశ్రమ 1000 ఉద్యోగాలు ఇస్తే, లక్షల మందికి నీటిసమస్య తెస్తే, ఆరోగ్య సమస్యలు తెస్తే,అది నిజమైన అభివృద్ధి కాదనిప్రశ్నించాలి. 2047 నాటికీ భారతదేశంలో ఇప్పటిలాగే కొనసాగితే నీటి కొరత, తీవ్ర ఉష్ణోగ్రతలు,ఆహారసంక్షోభం, కాలుష్య వ్యాధులు పెరుగుతాయి. దేశం సుస్థిరమైనఅభివృద్ధి కోసం పునరుత్పాదక ఇంధనం, వర్షపు నీటిసంరక్షణ, పట్టణ ప్రణాళిక, అడవుల విస్తరణ వైపువెళితే గ్రీన్ ఉద్యోగాలుపెరుగుతాయి. మనదేశంలో పర్యావరణ రక్షణకు పర్యావరణ నేరాలకుకఠిన శిక్షలు విధించడం, అడవుల సంరక్షణకు రాజకీయ ప్రమేయం లేకుండా స్వతంత్ర కమిషన్ ఏర్పాటుచేయడం, కాలుష్య పరిశ్రమలపై కఠిన నియంత్రణ, పర్యావరణ డేటాను ప్రజలకు అందుబాటు ఉంచడం, పాఠశాలల్లో పర్యావరణ విద్యను ఆచరణాత్మకంగా చెయ్యడం,యువతకు గ్రీన్ వాలంటీర్ కార్యక్రమాలు స్థానిక సంస్థలకు అధిక అధికారాలు ఇవ్వడం, క్లైమేట్ బడ్జెట్ ప్రవేశపెట్టడం, పాశ్చాత్య దేశాలలో లాగా సమాజంలో సామూహిక సేవలు పెంచి, సామాజిక పర్యావరణ స్పృహను పెంచడం అవసరం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభివృద్ధిని కేవలం ఆర్థిక వృద్ధిగా చూడలేదు. ఆయన దృష్టిలో అభివృద్ధి అంటే సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ అని చెప్పారు. అడవులను కోల్పోయేది ఎక్కువగా గిరిజన సమాజాలే. లాభాలు పొందేది ప్రధానంగా పెద్ద పెట్టుబడిదారులు.ఈ అసమానత అంబేద్కర్ ఊహించినప్రజాస్వామ్య అభివృద్ధి నమూనాకు విరుద్ధం. అభివృద్ధి అవసరమే కానీ ప్రకృతిని నాశనం చేసే అభివృద్ధి చివరికి సమాజాన్నే నాశనం చేస్తుంది. కార్పొరేట్ పెట్టుబడులు రావాలి, పరిశ్రమలు రావాలి, ఉద్యోగాలు పెరగాలి. అయితే ఇవన్నీ ప్రకృతి పరిరక్షణ, గిరిజన హక్కులు,పర్యావరణ న్యాయం అనే మూడు సూత్రాలపై ఆధారపడిఉండాలి. పర్యావరణ సంక్షోభంఅనేది చెట్ల కొరత సమస్య కాదు,అది రాజకీయ సంకల్పం, కార్పొరేట్‌ల బాధ్యత, ప్రజల అవగాహన, యువత చైతన్యం, భవిష్యత్ తరాల మనుగడకు సంబంధించిన సమస్య. ●

# తెలంగాణలో మరో విస్మృత యోధుడు



కొదాటి ప్రదీప్

'తెలంగాణ షైనింగ్' అనే పదం ఈరోజు హైదరాబాద్లో ఎక్కడ చూసినా కనిపిస్తుంది. అయితే, ఈ దక్షిణ భారత నగరంలోని 70 లక్షల జనాభాలో చాలా మందికి, ఈ ప్రాంతానికి రాష్ట్ర హోదా అంత సులభంగా రాలేదనే విషయం మసకబారిపోయింది. 1960 చివరి దశలో, 1970 ప్రారంభంలో చదువులు పూర్తిచేసిన హైదరాబాద్ యువతకు 'తెలంగాణ ఆందోళన ఇప్పటికీ గుర్తుండే ఉంటుంది. ఆ కాలంలో ఉపవాస దీక్షలు,హింస, పోలీసుల కాల్పులు ఎన్నో ప్రాణాలను బలితీసుకున్నాయి. అప్పటి ప్రజాదరణ పొందిన నేత ఎం. చెన్నారెడ్డి పేరు కాలక్రమేణా ప్రజల మదిలో మసకబారిపోయినా, తెలంగాణ ప్రజల అసంతృప్తి మాత్రం ఆగలేదు. ప్రత్యేక తెలంగాణ కోసం ఉన్న న్యాయమైన డిమాండ్ ఎంతోకాలం కలగానే మిగిలింది. 2000లో ఉద్యమం మళ్లీ ఊపందుకున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రం 2014జూన్లోనే నిజమైంది. ప్రత్యేక తెలంగాణ కోసం దశాబ్దాలపాటు సాగిన పోరాటానికి అనేకప్రముఖుల పేర్లు అనుబంధమయ్యాయి.అయితే, అందులో ఒక ముఖ్యమైన పేరు మాత్రం విస్మరించబడింది దివంగత ఎం. కమాలుద్దీన్ అహ్మద్.తెలంగాణ ఆర్థిక వెనుకబాటుతనాన్ని మొదటగా ప్రస్తావించిన స్వరాల్లో ఆయన ఒకరు.రాజకీయ కేంద్రంగా ఉన్న హైదరాబాద్ నుంచిఉద్యమం నడిపిన చాలామందికి భిన్నంగా, కమాలుద్దీన్గ్రామీణ తెలంగాణ మట్టిలో పెరిగిన వ్యక్తి. అదే ఆయనకుప్రజలతో బలమైన అనుబంధాన్ని ఇచ్చింది. 1960 ప్రారంభంనుంచి 1990 వరకు కమాలుద్దీన్ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేశారు. ఆయన 1962,1967లో తెలియాల్ జనగామ నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1980, 1989, 1991-96 మధ్య వరంగల్/హన్మకొండ నుంచి ఎంపీగా సేవలందించారు. అనంతరం కేంద్రంలో పౌర సరఫరాలు, ప్రజాపంపిణీ శాఖల సహాయ మంత్రిగా, అలాగే వాణిజ్య శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. 1985-89 మధ్య నాఫెడ్ చైర్మన్గా ఉన్నప్పుడు, స్థానిక సమస్యలకు కేంద్ర స్థాయిలో ప్రాధాన్యం కల్పించారు. 1994లో అప్పటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. తెలంగాణ ఎండబారిన భూములకు సాగునీటి ప్రాజెక్టులపై కమాలుద్దీన్ ప్రత్యేక దృష్టి పెట్టారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ద్వారా కరీంనగర్ వరంగల్ ప్రాంతం పచ్చదనాన్ని సంత రించుకోవడంలో ఆయన కృషి ఎంతో



ఎం. కమాలుద్దీన్ అహ్మద్

ఉంది. అత్యంత ముఖ్యంగా, భారత స్వాతంత్ర్య 50వ వార్షికోత్సవ సందర్భంగా 1997సెప్టెంబర్ 1న లోక్‌సభలో జరిగిన చర్చల్లో, 'నిజమైన తెలంగాణ' వెనుకబాటుతనాన్ని కమాలుద్దీన్ బలంగా ప్రస్తావించారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతంతో పోలిస్తే తెలంగాణ ఎలా అన్యాయానికిగురైందో వివరించారు. ఇది అవకాశవాది రాజకీయ నాయకుడి స్వరం కాదు. తెలంగాణ నేల కొడుకుది. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రత్యేక తెలంగాణ కోసం పిలుపునివ్వడానికిదాదాపు పదేళ్ల ముందే ఆయన ఈ స్వరాన్ని వినిపించారు.అయితే, పార్లమెంటులో చేసిన ఆ బహిరంగ ప్రస్తావన ఆయనకు చేదు అనుభవాలను తెచ్చింది. తెలంగాణ కోసం పోరాడిన చరిత్రలో ఆయన పాత్రను గుర్తించకపోవడమే కాకుండా, ఆయనను అవమానించే ప్రయత్నాలు జరిగాయి. 1997 తర్వాత ఆయనకు దగ్గరగా ఉన్నఅనేకమంది సహచరులు, మిత్రులు ఆయనను దూరం పెట్టారు. చాలామంది ప్రత్యేక తెలంగాణ వ్యతిరేక వాదనకు మద్దతు పలికారు.1998/99 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓటమి ఈ నిరాశకు ప్రతిబింబం. సన్నిహితుల ప్రవర్తనతో తీవ్రంగా కలత చెందిన కమాలుద్దిన్ రాజకీయాల నుంచి ముందుగానే విరమణ చేశారు. తెలంగాణలో ఆయనకు తగిన గుర్తింపు తగ్గినా, 2001లో ఆయన ప్రణాళికా సంఘం సభ్యుడయ్యారు. రాజకీయ దూరదృష్టితో పాటు, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో పాండిత్యం కలిగిన పండితుడిగా కూడా ఆయన పేరు పొందారు. ఆయన సరళ స్వభావం రాజకీయ వర్గాలన్నింటికీ ఆయనను దగ్గర చేసింది.మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి ఆయనను 2002-04 మధ్య సౌదీ అరేబియాకు భారత రాయబారిగా నియమించారు. తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ఇలాంటి నాయకుడికి జరిగిన అన్యాయం మాటల్లో చెప్పలేనిది. కీర్తి రావలసిన చోట దక్కకపోవడం సాధారణమే అయినా, ఇంతటి సేవ చేసిన నాయకుడిని చరిత్ర నుంచి చెరిపేయాలనే ప్రయత్నం మాత్రం కక్షసాధింపుగా భావించాల్సిందే. 2018 సెప్టెంబర్లో కమాలుద్దీన్ మరణించినప్పుడు జరిగిన ఘటన మరింత బాధాకరం. హైదరాబాద్లో ఆయనకురాష్ట్ర అంత్యక్రియలు నిర్వహించలేదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి జీవితాంతం పోరాడిన నేతకు కనీస గౌరవం కూడా ఇవ్వలేదు. మరింత విచారకరం ఏమిటంటే, ఈ నిర్లక్ష్యం పెద్దగా ఎవరినీ కదిలించలేదు. ఇప్పుడు తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఈ సమయంలో, కమాలుద్దీన్ అహ్మద్‌కు తగిన గౌరవం,గుర్తింపు ఇవ్వడానికి మంచి అవకాశం ఉంది. తెలంగాణ ఉద్యమ చరిత్ర ఆయన పేరు లేకుండా అసంపూర్ణంగానే మిగులుతుంది. ప్రాంతీయ గుర్తింపు ఆర్థిక అభివృద్ధి కోసం పోరాడిన ఈ నిస్వార్థ యోధుడి సేవలు చిరస్మరణీయమైనవి. ●

# ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్న యుద్ధాలు

ఫిరోజ్ ఖాన్

అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు కేవలం రెండు దేశాల మధ్య ఘర్షణగా మాత్రమే కాకుండా, ప్రపంచ శక్తి సమీకరణాలను ప్రభావితం చేసే కీలక పరిణామంగా మారుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం, మధ్యప్రాచ్య అస్థిరత, ఇండోపసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న పోటీ వంటి అంశాల మధ్య ఈ పరిణామాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికా తన సాంకేతిక ఆధిక్యంతో ఆధిపత్యం సాధిస్తుందని భావించినప్పటికీ, ఇరాన్ అనుసరిస్తున్న వ్యూహాలు పరిస్థితులను క్లిష్టతరం చేస్తున్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. అమెరికా సైన్యం గర్వకారణంగా భావించే స్టెల్త్ ఫైటర్ జెట్ల సామర్థ్యం ఈ ఘర్షణలో చర్చనీయాంశంగా మారింది. కొన్ని అంతర్జాతీయ నివేదికల ప్రకారం, ఇరాన్ తన వద్ద ఉన్న పాత తరహా క్షిపణి వ్యవస్థలతో కూడిన వ్యూహాల ద్వారా స్టెల్త్ టెక్నాలజీకి సవాళ్లు విసురుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్లు వంటి ప్రత్యామ్నాయ గుర్తింపు పద్ధతుల ప్రాముఖ్యత పెరుగుతోందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. అయితే, ఇలాంటి సంఘటనలపై అధికారిక ధృవీకరణలు పరిమితంగానే అందుబాటులో ఉన్నాయి.అయినప్పటికీ, స్టెల్త్ టెక్నాలజీ పూర్తిగా అజేయం కాదన్న అభిప్రాయం రక్షణ వర్గాల్లో వినిపిస్తోంది. ఇరాన్ తన పరిమిత వనరులతో కూడిన సమన్వయ వ్యూహాల ద్వారా అమెరికా వైమానిక ఆధిపత్యాన్ని సవాలు చేస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో వైమానిక యుద్ధ స్వరూపం మారే అవకాశాన్ని సూచిస్తున్నాయి.ఆధునిక యుద్ధాల్లో మానసిక ఒత్తిడి కూడా ఒక కీలక ఆయుధంగా మారుతోంది. 'డర్టీ బాంబ్' వంటి ముప్పుల గురించి వినిపించే హెచ్చరికలు ప్రత్యర్థి సేనలపై భయాన్ని సృష్టించగలవని నిపుణులు భావిస్తున్నారు. ఇవి వాస్తవ వినియోగం కంటే వ్యూహాత్మక ఒత్తిడిని పెంచే సాధనాలుగా పరిగణించబడతాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవడం మరింత క్లిష్టంగా మారుతుంది. రక్షణ వ్యవస్థలు ఈ తరహా ముప్పులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, పూర్తిస్థాయిలో అడ్డుకోవడం సవాలు



గా మారుతుందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భయం కూడా యుద్ధ వ్యూహంలో భాగమవుతున్నట్లు కనిపిస్తోంది. ఇరాన్ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పబడుతున్న హైపర్‌సోనిక్ క్షిపణి వ్యవస్థలు ప్రపంచ రక్షణ రంగంలో చర్చకు దారితీస్తున్నాయి. ఈ క్షిపణులు అధిక వేగంతో ప్రయాణిస్తూ లక్ష్యానికి చేరుకునే సమయంలో దిశ మార్చుకునే సామర్థ్యం కలిగి ఉంటాయని నివేదికలు సూచిస్తున్నాయి. అమెరికా రక్షణ వ్యవస్థలు ఈ తరహా సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో కొత్త పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పూర్తిస్థాయి సమర్థతపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. వేగం, మెన్యువరబిలిటీ కలయిక భవిష్యత్తు యుద్ధాల్లో కీలకంగా మారుతుందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. పరిణామాలు ప్రపంచ రక్షణ వ్యూహాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఆధునిక యుద్ధాల్లో ఆర్థిక అంశం కీలకంగా మారుతోంది. కొన్ని ప్రాథమిక అంచనాల ప్రకారం,తక్కువ ఖర్చుతో రూపొందించే డ్రోన్లు, క్షిపణులు ఖరీదైన రక్షణ వ్యవస్థలకు సవాళ్లు విసురుతున్నాయి. అధిక వ్యయంతో కూడిన ఇంటర్‌సెప్టర్ మిస్సైళ్లను ఉపయోగించి తక్కువ విలువ గల లక్ష్యాలను అడ్డుకోవాల్సిన పరిస్థితి ఆర్థిక ఒత్తిడిని పెంచుతోందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఇరాన్ అనుసరిస్తున్న తక్కువ ఖర్చు, గరిష్ట ప్రభావం వ్యూహం ఈ సందర్భంలో ప్రాధాన్యం పొందుతోందని నిపుణులు చెబుతున్నారు. గల్ఫ్ ప్రాంతంలోని పరిణామాలు అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఖచ్చిత గణాంకాలు అధికారికంగా వెలువడే వరకు అంచనాలను జాగ్రత్తగా పరిగణించాల్సి ఉంటుంది. యుద్ధం ఇప్పుడు కేవలం సైనిక పోరాటమే కాకుండా ఆర్థిక పోటీగా కూడా మారుతోంది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు యుద్ధాలు కేవలం సైనిక శక్తితోనే నిర్ణయించబడవని స్పష్టంగా సూచిస్తున్నాయి. వ్యూహాత్మక చాతుర్యం, మానసిక ప్రభావం, ఆర్థిక సమర్థత కలిసి ఫలితా లను ప్రభావితం చేస్తున్నాయి. ఇరాన్ తన వ్యూహాలతో కొంత మేర పైచేయి సాధించిందన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నప్పటికీ, తుది ఫలితం ఇంకా స్పష్టంగా లేదు. భవిష్యత్తులో యుద్ధాల దిశను ఈ పరిణామాలు ప్రభావితం చేసే అవకాశముంది. ●

# నేటి నుంచి ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

## 31,542 మంది విద్యార్థులకు 93 కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** నేటి(శుక్రవారం) నుంచి తెలం గాణలో 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 12 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 93 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకు 31,542 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరగనున్నాయి. ఇప్పటికే ఎస్ఎస్‌సి బోర్డు హాల్ టికెట్లను విడుదల చేసింది. విద్యార్థులు తమ జిల్లా పేరు, స్కూల్ పేరు, పుట్టిన తేదీ వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు ప్రకటించారు. శుక్రవారం మొదటి రోజు ఫస్ట్ లాంగ్వేజ్ (గ్రూప్‌ఎ), ఈ నెల 6న సెకండ్ లాంగ్వేజ్, ఈ నెల 7న థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లిష్), ఈ నెల 8న గణితం, ఈ నెల 9న సైన్స్ పార్ట్-1 (ఫిజికల్ సైన్స్), ఈ నెల 10న సైన్స్ పార్ట్ -2 (బయాలాజికల్ సైన్స్), ఈ నెల 11న సోషల్ స్టడీస్, ఈ నెల 12న ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షలు జరగనున్నాయి.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి

# రెండేళ్ల తర్వాత సిఎంకు ప్రాజెక్టులు గుర్తొస్తున్నాయా?

## రానున్నది బిఆర్ఎస్ పార్టీయే: మాజీ మంత్రి సబిత

**వెల్దండ, జూన్ 4, ప్రభాతవార్త:** కృష్ణానదిలో మన వాటా పోతుందని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గొంతు ఎత్తితే భయపడి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాలో పర్యటిస్తున్నారే తప్ప మరొకటి కాదని ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల తర్వాత సీఎం రేవంతకు ప్రాజెక్టులు గుర్తుకొస్తున్నాయా అని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదుపై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సభ్యత్వ నమోదు నాగర్ కర్నూల్ ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాసులు, రజిని సాయి చందులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్ఐఆర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని లేకుంటే ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష అని, కేసీఆర్ దురదృష్టితో విద్యుత్ సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించారని, తాగునీరు, సాగునీరు నిరుద్యోగులకు ఉద్యోగ అవకా శాలు సబ్బండవర్గాల సంక్షేమం కోసం అన్ని విధాల కృషి చేశాం న్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి అసంపూర్తిగా మిగిలిపోయిన ప్రాజెక్టులతోపాటు ప్రాజెక్టులకు నిధులు కేటాయించి మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. అదేవిధంగా రాయదుర్గం నుండి శంషాబాద్ మీదుగా కల్వకుర్తి వరకు మెట్రో రైలు తీసుకొని రావాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు 13 వరకు వేసవి సెలవుల పొడిగింపు

## మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతున్న నేపథ్యంలో అంగన్వాడీ చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్వాడీ కేంద్రాలకు ఈ నెల 13వ తేదీ వరకు వేసవి సెలవులను పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓఝ సంబంధిత ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే మే 1వ తేదీ నుంచి అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు అమలులో ఉండగా, ప్రస్తుత వాతావరణ పరిస్థితులను పరిశీలించి సెలవులను మరికొన్ని రోజులు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సెలవుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలు ఈ నెల 15వ తేదీ నుంచి తిరిగి ప్రారంభం కానున్నాయి. సెలవుల కాలంలోనూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని "టేక్ హోమ్ రేషన్" విధానంలో లబ్ధిదారుల ఇళ్లకే అందజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందాల్సిన పోషకాహారం నిరంతరంగా అందుబాటులో ఉంటుంది. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది.



ఫిర్యాదును అందజేస్తున్న మైనారిటీ నాయకులు

# సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు

## జనసేన నేతపై మైనారిటీల ఫిర్యాదు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జూన్ 4, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన నేతపై కాంగ్రెస్‌కు చెందిన మైనారిటీ నేతలు బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జన సేన సభ వివాదం నేపథ్యంలో ఆ పార్టీకి చెందిన నేత చందు ఓ ప్రైవేటు మీడియా ఛానల్‌లో అనుచితంగా సిఎం రేవంత్‌రెడ్డిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ బలి ఇస్తామని అన్న నేపథ్యంలో బాలాపూర్ షాహిన్‌నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ మైనారిటీ నేత సయ్యద్ అబ్దుల్ రవూఫ్ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన హజ్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ లాయక్, నాయకులు అహ్మద్ బామ్, షాకీర్, బారి తదితరులతో కలిసి బాలాపూర్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. తెలంగాణలో శాంతి భద్రతలను రెచ్చగొట్టే విధంగా సిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జన సేన నేతపై అదే విధంగా అతని వ్యాఖ్యలను ప్రసారం చేసిన మీడియా ఛానల్‌పై చర్యలు తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా అందిన ఫిర్యాదు మేరకు బాలాపూర్ పోలీసులు క్రైమ్ నెంబర్ 332/2026తో కేసు నమోదు చేశారు.

# బీహార్‌లోని ఆస్పత్రి ఐసియులో అగ్నిప్రమాదం

## ఐదుగురు మృతి, పలువురికి తీవ్రగాయాలు

**పాట్నా, జూన్ 4:** బీహార్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ఆస్పత్రి ఐసీయూలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా 20 మంది వరకూ తీవ్రంగా గాయ పడ్డారు. గురువారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ముజఫర్‌పూర్ జిల్లాలోని ఓ ఆస్పత్రి ఐసీయూలో గురువారం తెల్లవారుజామున 3.55 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో ఐసీయూలో 20 మంది దాకా పేషంట్లు ఉన్నారు. వారందరూ మంటల్లో చిక్కుకుపోయారు. ఆస్పత్రి సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. లోపల ఉన్న వారిని బయటకు తీసుకువచ్చారు. వీరిలో ఇద్దరు అక్కడే చనిపోయారు. మిగిలిన వారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి చనిపోయాడు. దీంతో మృతుల సంఖ్య మూడుకు చేరింది. ఇక, ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అగ్నిమాపక శాఖ అధికారి రామ్ నివాస్ పాండే మాట్లాడుతూ ఐసీయూ నుంచి 15 20 మందిని కాపాడామని, వారిలో ఇద్దరు అక్కడే చనిపోయారు. మిగిలిన వారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించాము.

వారి ఆరోగ్య పరిస్థితి గురించి మాకు అప్‌డేట్ లేదని తెలిపారు. ఈ సంఘటనపై డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ సుబ్రత్ కుమార్ సేన్ మాట్లాడుతూ అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఐసీయూలో 13 మంది ఉన్నారు. సీసీయూలో మరి కొంతమంది ఉన్నారు. ఇప్పటి వరకు ముగ్గురు చనిపోయారు. దర్యాప్తు ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# సింగరేణి కుంభకోణాలు వెలుగులోకి

## అన్నీ సిఎం బావమరిది కనుసన్నల్లోనే

## చంచల్‌గూడ జైలులో బాల్క సుమన్‌ను పరామర్శించిన కెటిఆర్

**హైదరాబాద్ (సైదాబాద్), జూన్ 8, ప్రభాతవార్త:** వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో అరెస్టయి చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ గురువారం ములాఖత్‌లో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాల్క సుమన్ ఆరోగ్య వివరాలు, కేసు వివరాల గురించి అడిగినట్లుగా తెలుస్తుంది. అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కాలరీస్‌లో ఒక్కొక్క కుంభకోణం బయట పడుతుందన్నారు.

కుంభ కోణాలన్ని ముఖ్యమంత్రి బావమరిది కనుసన్న ల్లోనే జరుగుతున్నాయని కెటిఆర్ ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికేట్, సోలార్ కుంభకోణాలను బిఆర్ఎస్ పార్టీయే బయటపెట్టిందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులకు వాటలు కుదరకనే జర్నలిస్టులను అరెస్టు చేసే వరకు వెళ్లిందన్నారు. సింగరేణి కార్మిక సంఘం సమావేశంలో అన్ని విషయాలు చర్చకు వచ్చాయని, ఆ సమావేశంలో బాల్క సుమన్ కార్మికుల ఆవేదన గురించి మాట్లాడడం జరిగింద న్నారు. అసలు విషయాన్ని పక్కదారి పట్టించడానికే బాల్క సుమన్‌పై తప్పుడు కేసులు పెట్టి జైలులో పెట్టడం జరిగిందన్నారు. పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రగతి భవన్‌ను బాంబులతో పేల్చినా తప్పులేదని అన్నాడని, కేంద్ర మంత్రి బండి సంజయ్ పాతబస్తీ మీద సర్జికల్ స్ట్రైక్స్ చేస్తామని అన్నాడని, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు సిద్దిపేటలోని హరీష్‌రావు క్యాంపు కార్యాలయంపై దాడి చేసి హరీష్‌రావును పెట్రోలు పోసి తగలబెడతా అని అన్నాడని, వారు శిక్షకు అర్హులు కాదా అని కెటిఆర్ ప్రశ్నించారు. సింగరేణిలో బొగ్గు దోపిడిని వదిలిపెట్టబోమని, జైళ్లు, పోరాటాలు తమకు కొత్త కాదని అన్నారు. రేపు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రికి లేఖ రాస్తానని, లేని బొగ్గును ఉన్నట్లుగా చూపి కుంభకోణానికి పాల్పడిన అంశంపై విచారణ జరపాలని కోరతామని అన్నారు. తమను ఎన్ని రోజులు జైల్లో పెట్టుకుంటారో పెట్టుకోమని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అక్రమాలన మాత్రం వదిలిపెట్టమని కెటిఆర్ పేర్కొన్నారు. కెటిఆర్ వెంట ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

# వైద్యుల బదలీలు జిఓ 38కి అనుగుణంగా జరగడం లేదు

## గుర్తింపు పొందిన వైద్యుల సంఘం నాయకులకు బదలీల నుంచి మినహాయింపు ఇవ్వాలి

## ప్రభుత్వానికి తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న వైద్యుల బదలీలు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 38 నిబంధనలకు అను గుణంగా జరగడం లేదని తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం గురువారం అత్యవసర సమావేశం నిర్వహించింది. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న వైద్యుల బదలీలు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 38 నిబంధనలకు అనుగుణంగా జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరహరి, సెక్రటరీ జనరల్ డాక్టర్ లల్లు ప్రసాద్ రాథోడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్యుల బదలీల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తూ జీవో 38లో పేర్కొన్న అన్ని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానంగా స్పౌస్ (భార్యాభర్తలు ఒకే ప్రాంతంలో, సమీప ప్రాంతంలో పనిచేసే అవకాశం కల్పించే) ప్రమాణాలను అమలు చేయాలని అలాగే ఇతర ప్రాధాన్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పరిగణ నలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యులు సమర్పించిన రిక్వెస్ట్ బదలీలను తక్షణమే మంజూరు చేయాలని, గుర్తింపు పొందిన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులకు బదిలీల నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టిజిజిడిఏ) కేంద్ర సంఘం కార్యవర్గం ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. జీవో నెం. 38 నిబంధనలను పూర్తిగా అమలు చేసే వరకు సంఘం రాష్ట్ర కార్యవర్గ పదాధికారులు ఎవరూ బదలీలకు సంబంధించిన ఆప్షన్ ఫారాలను సమర్పించబోరని స్పష్టం చేసింది.

ప్రభుత్వం జీవో 38ను పూర్తిగా అమలు చేయకపోతే, వైద్యుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేయవలసి వస్తుందని హెచ్చరించింది. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా వైద్య సేవలను నిలిపివేయడానికి కూడా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. వెంటనే ప్రభుత్వం కల్పించుకొని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసింది.

కార్యవర్గ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరహరి, సెక్రటరీ జనరల్ డాక్టర్ లల్లు ప్రసాద్ రాథోడ్, రాష్ట్ర ట్రెజరర్ డాక్టర్ రౌఫ్, ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ బొంగు రమేష్, సెక్రటరీ జనరల్ డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ లక్ష్మీ నారాయణ, డాక్టర్ మురళీధర్, డాక్టర్ భూపేందర్ రాథోడ్, డాక్టర్ సిద్దిక్, డాక్టర్ సంతోష్ బాబు, డాక్టర్ ఎం. శ్రీనివాస్, డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ రాధాకిషన్, డాక్టర్ వినోద్, డాక్టర్ ఉపేందర్ పాల్గొన్నారు.

# సూడాన్ దేశస్తుడికి ఎబోలా అనుమానం

## గాంధీ ఆస్పత్రి ఐసోలేషన్‌లో చికిత్స

**హైదరాబాద్ (సికిందరాబాద్), జూన్ 4, ప్రభాతవార్త:** సూడాన్ నుంచి హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఓ విదేశీయుడిలో ఎబోలా వైరస్‌కు సంబంధించిన లక్షణాలు కనిపించడంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. సూడాన్‌కు చెందిన మహ్మద్ అనే వ్యక్తిని గాంధీ ఆసుపత్రికి తరలించి ప్రత్యేక ఐసోలేషన్ వార్డులో చికిత్స అందిస్తున్నారు. వైద్యులు అతడి రక్త నమూనాలను సేకరించి హైదరాబాద్‌లో హబ్సిగూడలో ఉన్న సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ) ప్రయోగశాలకు పరీక్షల నిమిత్తం పంపించారు. ప్రాథమిక పరీక్షల ఫలితాల ఆధారంగా అవసరమైతే మరింత నిర్ధారణ కోసం నమూనాలను పుణెలోని జాతీయ స్థాయి వైరాలజీ ప్రయోగశాలకు పంపించే అవకాశమున్నట్లు సమాచారం. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఎబోలా అనుమానిత కేసుగా భావించి అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కాగా పరీక్షల ఫలితాలు వచ్చిన తర్వాతే వైరస్ సోకిందా లేదా అనే అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్య శాఖ అధికారులు పరిస్థితిని నిశితంగా గమనిస్తూ అవసరమైన నివారణ చర్యలు చేపడుతున్నారు.


# అమీర్‌పేట మైత్రివనం వద్ద భారీ అగ్నిప్రమాదం

## మంటల్లో దగ్ధమైన 20 దుకాణాలు

## ఘటనాస్థలాన్ని పరిశీలించిన డిసిపి

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్, సంజీవరెడ్డినగర్), జూన్ 4, ప్రభాతవార్త:** అమీర్‌పేట మైత్రివనం సమీపంలో గురువారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. మూడు గంటలకుపైగా అగ్నిమాపకశాఖ, పోలీసులు, హైడ్రా అధికారులు, సిబ్బంది శ్రమించి మంటలను నియంత్రించారు. దాదాపు రూ. 2కోట్లకుపైగా ఆస్తినష్టం సంభవించిందని, ప్రాథమికంగా ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే.. అమీర్‌పేట నుంచి ఎస్సార్‌నగర్‌కు వెళ్లే దారిలో హర్ష డీలక్స్ సమీపంలో మెట్రో పిల్లర్ నంబరు ఎ1043 వద్ద మూడు అంతస్థులలో కేఎస్‌ఆర్ కాంప్లెక్స్ ఉంది. అందులో ట్రావెల్స్ దుకాణాలు, బట్టల దుకాణాలు, హెల్మెట్ దుకాణం, కోచింగ్ సెంటర్లు ఉన్నాయి.

గురువారం మధ్యాహ్నం 12 గంటలకు కాంప్లెక్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇవి కాస్త వ్యాపించి అన్ని దుకాణాల్లోకి చేరాయి. అందరు చూస్తుండగానే అగ్నికీలలు అన్ని దుకాణాలకు వ్యాపించాయి. దీంతో దుకాణాల్లో ఉన్న యజమానులు, సిబ్బంది బయటకు పరుగులు తీశారు. చుట్టుపక్కల ఉన్న భవనాల్లోని దుకాణదారులు సైతం తమ దుకాణాల్లోని సామాగ్రిని తీసుకొని బయటకు పరుగులు పెట్టారు. స్థానికులు ఫోన్ చేయడంతో సనత్‌నగర్ అగ్నిమాపక శాఖ ఎస్‌హెచ్‌ఓ పూర్ణకుమార్ ఆధ్వర్యంలో పది అగ్నిమాపక శకటాలతో పాటు పెద్ద క్రేనుతో సంఘటనాస్థలానికి చేరుకున్నారు. దాదాపు మూడు గంటల పాటు శ్రమించి అగ్నిమాపక శకటాలు మంటలను అదుపులోకి తీసుకొచ్చా యి. దాదాపు రూ. 2 కోట్లకు పైగా ఆస్థినష్టం సంభవించినట్లు జూబ్లీ హిల్స్ జోన్ డీసీపీ రమణారెడ్డి తెలిపారు. సంఘటనాస్థలాన్ని ఎసిపి సామల వెంకటరెడ్డి, మధురానగర్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ తదితరులు సమీక్షించారు. ప్రమా దానికి గల కారణాలను అన్వే షిస్తున్నామని, విద్యుదాఘాతం కార ణంగా జరిగిందా లేక మరేదైన కారణమా అనేది విశ్లేషిస్తున్నామని పోలీ సులు తెలిపారు.



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక శాఖ, హైడ్రా సిబ్బంది

### మెట్రోకు ఎలాంటి నష్టం జరగలేదు

### హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** హెచ్ఎంఆర్ఎల్ అమీర్‌పేట్‌లోని మైత్రివనం సమీపంలో జరిగిన అగ్నిప్రమాదం వల్ల పక్కనే ఉన్న మెట్రో రైలు వ్యవస్థకు ఎలాంటి నష్టం జరగలేదని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ స్పష్టం చేశారు. మెట్రో రైల్ వ్యవస్థ పూర్తిగా పనిచేస్తోందని, ప్రభావితమైన ఆస్తులపై లోతైన అంచనా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. మెట్రో రైలు సేవలకు ఏ విధంగానూ అంతరాయం కలగలేదని, రైళ్ల కార్యకలాపాలు యథావిధిగా కొనసాగాయని పేర్కొన్నారు. దట్టమైన పొగ వల్ల కొంత అసౌకర్యం కలిగినా, మెట్రో రైలు కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం పడలేదన్నారు. మెట్రో స్తంభాలపై అమర్చిన ప్రకటనల బోర్డుల వినైల్ షీట్లపై మాత్రమే అగ్నిప్రమాదం ప్రభావం ఉందని తెలిపారు. మెట్రో వ్యవస్థ నిర్మాణాలు, కట్టడాలకు నష్టం జరగలేదని సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు





# రాజ్యసభకు బిజెపి అభ్యర్థులు వీరే

**న్యూఢిల్లీ, జూన్ 4:** రాజ్యసభ ఎన్నికలు, ఒడిశా ఉప ఎన్నికకు సంబంధించి బీజేపీ తన అభ్యర్థుల జాబితాను గురువారం ప్రకటించింది. మొత్తం 11 మంది అభ్యర్థులతో జాబితాను విడుదలచేసింది. రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎంపీ అభ్యర్థులుగా సతీశ్ పూనియా, అల్కా గుర్జర్, మధ్యప్రదేశ్ నుంచి తరుణ్ చుగ్, రజనీశ్ అగ్రవాల్, అరుణాచల్ ప్రదేశ్ నుంచి తాయ్ తాగాక్, మణిపూర్ నుంచి శారదా దేవిని బరిలోకి దింపింది. గుజరాత్ నుంచి రాజుభాయ్ శుక్లా, ముకేశ్‌భాయ్ రాత్వా, మాన్‌సింగ్ పర్మార్, జితేంద్రసింగ్, మేఘ్‌జీభాయ్ కంజారియా బరిలో నిలిచారు. ఇక ఒడిశా రాజ్యసభ ఉపఎన్నికలో దేబాశిష్ సామంతరాయ్‌ను రంగంలోకి దించింది. జూన్ 18న ఎగువ సభకు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రాల్లో బీజేపీకి మెజారిటీ ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల విజయం నల్లేరు మీద నడకే అని విశ్లేషకులు అంటున్నారు. 245 సభ్యులున్న రాజ్యసభలో ఎన్డీయే కూటమి సంఖ్యా బలం 148కాగా, బీజేపీ ఎంపీలు 113 మంది ఉన్నారు. ఇక కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి, రాజ్యసభ ఎంపీ హర్దీప్ సింగ్ పురీ, యూపీ సీనియర్ నేత దినేశ్ శర్మ, బీజేపీ నేషనల్ సెక్రటరీ అరుణ్ సింగ్, సమాజ్‌వాదీ పార్టీ నేత ప్రొఫెసర్ రామ్‌గోపాల్ యాదవ్‌ల పదవీ కాలంలో కూడా నవంబర్‌లో పూర్తికానుంది.

# నేడు పిజి ఇసెట్-2026 ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** ఇంజినీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవే శాల కోసం నిర్వహించిన పీజీ ఈ సెట్-2026 పరీక్షల ఫలితాలను నేడు(శుక్రవారం) విడుదల చేయనున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు జేఎన్‌టియు కూకట్‌పల్లి క్యాంపస్‌లో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి విడుదల చేయనున్నారని పీజీ ఈ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 29న ప్రారంభమైన పరీక్షలు ఈ నెల 1తో ముగిశాయి. నాలుగు రోజులపాటు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు అధికారులు ప్రకటించారు. నాలుగు రోజులపాటు పరీక్షలను నిర్వహించిన అధికారులు కేవలం మూడు రోజుల్లోనే ఫలితాలను విడుదల చేస్తున్నారు. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీ ఈసెట్-2026 పరీక్షలనను నిర్వహించిన సంగతి తెలిసిందే. మొదటి రోజు పరీక్షలకు 88 శాతం మంది అభ్యర్థులు హాజరు కాగా, రెండో రోజు పరీక్షలకు 78 శాతం మంది అభ్యర్థులు, మూడో రోజైన ఆదివారం జరిగిన పరీక్షలకు 67.70 శాతం మంది, చివరి రోజైన సోమవారం పరీక్షలకు 90.64 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు అధికారులు ప్రకటించారు. 19 పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం 26,085 మంది దరఖాస్తు చేసుకోగా, పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 31 కేంద్రాలను ఏర్పాటు చేశారు.



# ఎసిబి వలలో అటవీ అధికారి

## రూ. 2 లక్షల లంచం కేసు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల అటవీశాఖ కార్యాలయంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నిర్వహించిన ట్రాప్ ఆపరేషన్ స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటూ ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాం మొయినుద్దీన్ పట్టుబడటం అటవీశాఖ వర్గాల్లో సంచలనంగా మారింది. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం టేకు చెట్ల నరికివేతకు అనుమతి, రవాణా పర్మిట్ జారీ కోసం సంబంధిత అధికారి భారీగా రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే రూ.1 లక్ష తీసుకున్నారని, మిగిలిన మొత్తాన్ని రూ.80 వేలుగా తగ్గించి గురువారం మధ్యాహ్నం కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో స్వీకరిస్తుండగా ఏసీబీ కరీంనగర్ యూనిట్ అధికారి ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తమ అధికారుల సమన్వయంతో పక్కా ప్రణాళికతో వల పన్ని పట్టుకున్నారు. అధికారి కూర్చున్న టేబుల్ డ్రా నుంచి రూ.80 వేల కలుషిత లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అధికారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరుచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోంది. కొడిమ్యాల అటవీశాఖ కార్యాలయంలో చరిత్రలో తొలిసారి ఇలాంటి ఏసీబీ ట్రాప్ జరగడం అధికార వ్యవస్థలో పారదర్శకత, బాధ్యత, ప్రజా విశ్వాసంపై మరోసారి చర్చకు కారణమైంది. ప్రభుత్వ శాఖల్లో అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చిన ప్రతిసారి ప్రజల్లో పనులు చేయించుకోవాలంటే లంచం తప్పదా..అనే ప్రశ్న మళ్లీ ముందుకు వస్తోంది. ఏసీబీ అధికారులు ప్రజలకు సూచిస్తూ ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064 ద్వారా ఫిర్యాదు చేయాలని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ కోరారు. బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడుతాయని స్పష్టం చేశారు.

# అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్న ప్రభుత్వం

## బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం సామాజిక న్యాయం ప్రాతిపదికగా ప్రజలందరికీ పంపిణీ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సృష్టించబడుతున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికన ప్రజలందరికీ పంపిణీ జరగాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సకల జనుల సంక్షేమానికి పాటుపడుతుందని ప్రణాళికాబద్ధమైన విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ అందరి సహకారంతో అన్ని రంగాలలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించ తలపెట్టినందుకు పరిశుభ్రత, ఆరోగ్యం, రహదారి భద్రత, సంక్షేమ పథకాల అమలు, పిల్లల భద్రత, నో డ్రగ్స్ ప్రచారం, రైతు సంక్షేమం, విద్యా, ఉపాధి అవకాశాలు, యువత క్రీడల ప్రోత్సాహం, మహిళా శిశు సంక్షేమం కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనుల వివరాలు గ్రామ మండల నియోజకవర్గ జిల్లా స్థాయి సమావేశాలలో ప్రజలకు వివరించడం స్వాగతించదగ్గ విషయమని అన్నారు.

మన రాజ్యాంగంలో పొందుపరిచినట్లు తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ సామాజిక న్యాయం సమాన అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించడం జరిగిందని ఆ దిశగా ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందని తెలిపారు.

## సాలార్‌జంగ్ మ్యూజియం ఆధునీకరణ, విస్తరణకు ప్రభుత్వరంగ సంస్థలు సహకరించాలి

### ప్రభుత్వరంగ సంస్థల ప్రతినిధులతో లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్‌శుక్లా సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** ప్లాటినం జూబ్లీ ఉత్సవాల నేపథ్యంలో సాలార్‌జంగ్ మ్యూజియం ఆధునీకరణ, విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న దృష్ట్యా, ప్రభుత్వరంగ సంస్థలు తమవంతు సహకారం అందించాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధికారులను కోరారు. ఈ నెల 14 నుంచి వారం రోజుల పాటు సాలార్‌జంగ్ మ్యూజియం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో సాలార్‌జంగ్ మ్యూజియం చైర్మన్‌గా ఉన్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శశికిరణ్ చారితో కలిసి గురువారం సాయంత్రం లోక్ భవన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, నవాబ్ మీర్ యూసుఫ్ అలీ ఖాన్ సాలార్ జంగ్-3 జయంతి సందర్భంగా జూన్ 14 నుంచి 21 వరకు వారం రోజులపాటు ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా కార్యక్రమాలు, ప్రచురణలు, అవగాహన కార్యక్రమాలు, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే, మ్యూజియం 75 సంవత్సరాల ప్రస్థానాన్ని పురస్కరించుకుని రానున్న ఐదేళ్లలో దాన్ని మరింత ఆధునికంగా, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మ్యూజియం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు కూడా తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా మ్యూజియం ఆధునీకరణ, విస్తరణ కార్యక్రమాలకు సహకరించాలని గవర్నర్ కోరారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం మూసి అభివృద్ధి సుందరికరణకు చర్యలు చేపడుతుందన్నారు. ప్రస్తుత హైకోర్టు, సాలార్జంగ్ మ్యూజియం, ఉస్మానియా హాస్పిటల్ అనుకోని హెరిటేజ్ కారిడారిగా తీర్చే తిదేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సాలార్జంగ్ మ్యూజియం అభివృద్ధికి తమవంతుగా ప్రభుత్వ రంగ సంస్థల సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్, ఎన్ఎండీసీ జెనరల్ మేనేజర్ పి జయ ప్రకాశ్, హడ్కో రీజినల్ చీఫ్ పి సుభాష్ రెడ్డి, ఎన్‌టీపీసీ ఏజీఎం అఖిల్, పవర్‌గ్రిడ్ సిజిఎం దొమ్మన్ యాదవ్ , హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్ మోహన్ రావు, గెయిల్ జోనల్ సీజీఎం దేవ్ కాంత్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సి జి ఎం ఆపరేషన్ సూరజ్ పట్నాయక్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధి టోనెస్ చతుర్వేది, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సీజీఎం సుశీల్ కుమార్ రాయ్‌తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారుల పోస్టింగుల్లో బిసిలకు అన్యాయం

### సిఎం రేవంత్‌రెడ్డికి ఆర్.కృష్ణయ్య బహిరంగ లేఖ

**సైఫాబాద్, జూన్ 4 ప్రభాతవార్త:** ఐఎఎస్, ఐపిఎస్, గ్రూప్-1, గ్రూప్-2. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ లాంటి తదితర ఉన్నత స్థాయి అధికారుల పోస్టింగ్స్‌లలో బిసిలకు కొంత మంది అన్యాయం చేస్తున్నారని, దీనిని సరిదిద్దడానికి బిసిలకు ప్రాముఖ్యత కలిగిన పోస్టులను బిసిలకు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ సిఎం రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖను రాశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్ లాంటి అర్బన్ ప్రాముఖ్యత కలిగిన ఉన్నత ఉద్యోగాల్లో ముఖ్యంగా రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ ఉన్నత ఉద్యోగాల్లో పోకల్ పోస్టులు బిసిలకు ఇవ్వడం లేదని, ఇరిగేషన్ శాఖలో ఇంజనీరింగ్ పోస్టులలో ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మెడ్చల్ జిల్లాలలో కలెక్టర్, అడిషినల్ కలెక్టర్, డిప్యూటి కలెక్టర్ ఆర్డిఓ లాంటి ప్రాధాన్యత కలిగిన పోస్టులలో బిసిలకు పూర్తిగా అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క పోస్టు కూడా బిసిలకు ఇవ్వడం లేదని పోలీస్ శాఖలో డిఎస్‌పి, సిఐ తదితర పోస్టులలో కూడా బిసిలకు అన్యాయం జరుగుతున్నదన్నారు. అంతెందుకు చివరికి బిసి సంక్షేమ శాఖ లోనే బిసిలకు అన్యాయం జరుగుతున్నదని, బిసి సంక్షేమ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా కూడా బిసి లేరని, ఇతర పోస్టులకు నాన్ బిసిలను నియ మిం చడంతో బిసిలకు అన్యాయం జరుగుతున్నదని విచారం వ్యక్తం చేశారు.

### పిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డికి

## షోకాజ్ నోటీసు

### అనుకూలంగా, ప్రతికూలంగా 40 మంది విన్నపాలు

**హైదారబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన క్యారద్శి చంద్రశేఖర్‌రెడ్డి క్రమశిక్షణ కమిటీనోటిసులు జారీచేసింది. కామారెడ్డి కాంగ్రెస్ నేతల మధ్య విభేధాలపై క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి ఆధ్వర్యంలో క్రమశిక్షణాకమిటీ గురువారం గాంధీభవన్‌లో సమావేశమైంది. చంద్ర శేఖర్ రెడ్డి టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిండు ఆయన మీద మండల అధ్యక్షులు పిర్యాదు ఇచ్చారు.

తెలంగాణ ప్రభుత్వసలహాదారు షబ్బీర్ అలీపట్ల అమర్యాద వ్యాఖ్యలు చేశారని ఆయనపై నిందారోపణ చేశారు. దీనికి ప్రతిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియ ఆధ్వర్యంలో 40 మంది కామారెడ్డి కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తరుపున రిప్రజెంటేషన్ ఇచ్చారు. చంద్రశేఖర్‌రెడ్డి అనుచరగణం ఫిర్యా దులను క్రమశిక్షణకమిటీ పరిగణిలోకి తీసుకోకుండా షబ్బీర్ అలీ అనుచరగణం ఇచ్చిన ఫిర్యాదు అనుసరించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు, క్రిమినల్ కేసుల్లో ఉన్నట్లు ఆరోపణల దృష్ట్యా షోకాజ్ నోటీసు జారీచేశారు.

కామారెడ్డి కాంగ్రెస్‌కు చెందిన ఇరువర్గాల కార్యకర్తలు, నేతలు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి అనుకూలంగా, ప్రతికూలంగా వినతులు మల్లురవికి సమర్పించారు. మల్లురవి ఆధ్వర్యంలోని క్రమశిక్షణ కమిటీ ఈనెల 11 లోపు సమాధానం ఇవ్వాలని చంద్రశేఖర్‌రెడ్డికి షోకాజ్ నోటీసుతో ఆదేశించింది.

మల్లు రవి ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ నాయ కుల్లో భేదాభిప్రాయాలు వచ్చాయనీ, చంద్రశేఖర్‌రెడ్డికి షోకాజ్ నోటీసులు ఇచ్చాంపది రోజుల్లో నోటీసులకు సమాధానం చెప్పాలని చెప్పాము అని తెలిపారు. ఆయన కూడా జరుగుతున్న ఇబ్బందులు వివరించారనీ రిప్రజెంటేషన్ పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామనీ మల్లురవి తెలిపారు.

# ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని సూచనలు స్వీకరించాం




### త్వరలో విద్యార్థి సంఘాలను, అడ్వొకేట్లు, డాక్టర్లు, ఉద్యమంతో సంబంధం ఉన్నవారిని పిలిచి మాట్లాడతాం: ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించడం ప్రభుత్వం నియమించిన కమిటీ గురువారం సచివాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. కమిటీ ఛైర్మన్ ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి అ ఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్, సీపీఐ, టీడీపీ, తెలంగాణ జన సమితి, ఆప్, సీపీఐ న్యూ డెమోక్రసీ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల తరపున ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన అప్పటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, స్పీకర్ మీరా కుమార్‌తోపాటు సహకరించిన పలువురు ముఖ్యులకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. సమావేశం అనంతరం కమిటీ ఛైర్మన్ కె కేశవరావు సచివాలయంలో మీడియాతో మాట్లా డుతూ.. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం కమిటీ వేసింది, అందుకోసం గురువారం ఆల్ పార్టీ మీటింగ్ పెట్టడం జరిగిందన్నారు. ఉద్యమకారులు గుర్తించడానికి గుర్తింపు పొందిన పార్టీలతోనూ ఉద్యమం సంబధం ఉన్న పార్టీలతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. పార్టీల ప్రతినిధులు ఏం కోరుకుంటున్నారో వారి అభిప్రాయంతోపాటు వారి సలహాలు, సూచనలు స్వీకరించడం జరిగిందన్నారు. త్వరలో విద్యార్థి సంఘాలను, అడ్వకేట్స్, డాక్టర్స్‌తోపాటు ఉద్యమంతో సంబంధం ఉన్న వారిని కూడా పిలిచి మాట్లాడతామన్నారు. తొలి తరం ఉద్యమకారులను గుర్తించడానికి చర్యలు తీసుకుంటామని, ఉద్యమకారుల ఐడెంటిటీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. సమావేశానికి హాజరైన పార్టీల ప్రతినిధులు ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారన్నారు. రెండవ మీటింగ్‌కి హాజరైన ప్రతి ఒక్కరి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. కమిటీ నివేదికకు టైమ్ బాండ్‌ను ఆలోచిస్తున్నామని కేశవ రావు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలవడం జరిగిందన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ ,విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామన్నారు. గాయాలైన, శరీర భాగాలు నష్టం జరిగిన వారికి న్యాయం చేస్తామన్నారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమకారుల కార్యాలయం అమరవీరుల ద్వీవంలో ప్రారంభమవుతుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం గౌరవం ఇవ్వాలని అందరి వద్ద సూచనలు స్వీకరించడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు సూచనలు స్వీకరిస్తామనఇ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌తోపాటు, ఆఫ్ లైన్‌లోనూ విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. ఉద్యమకారుల జెఏసీలున్నాయని, అందరిని కలుస్తామన్నారు. అన్ని యూనివర్సిటీల జేఏసిలు ఉన్నాయని, వారిని కూడా కలుస్తామన్నారు. వారితో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. తాము ఉద్యమంలో పాల్గొని జీవితంలో యవ్వనం పోయిందని, మమల్ని అందుకోవాలని కోరుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. ప్రజా సంఘాలు ,విద్యార్థి సంఘాలు సబ్బండ వర్గాలతో సమావేశం అవుతామన్నారు. 1969 ఉద్యమకారులను కూడా ఐడెంటిఫై చేయాలని చెప్పారన్నారు. చనిపోయిన వాళ్ళు, గాయపడిన వారు, కేసులు అయి జైలుకు పోయిన వారిని గుర్తించి గౌరవించుకోవాలని ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. మొదటి దశలో రాజకీయ పార్టీల నుండి తీసుకున్నామని, అన్ని సంఘాల అభిప్రాయాలు తీసుకుంటామని తెలిపారు.

## తెలంగాణకు పదేళ్లు ద్రోహం చేసిన కెసిఆర్

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదారబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణకు పది సంవత్సరాలు కెసిఆర్ ద్రోహం చేశాడని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి ఆరోపిం చారు. గాంధీభవన్‌లో మల్లు రవి గురువారం మాట్లా డుతూ కెటిఆర్‌కు సమాధానం ఇస్తూ కెసిఆర్ పాలనలో ప్రజలు బిక్కుబిక్కు మంటూ భయ పడుతూ దినదినగండంలా జీవించేవారని ఆనాటి అరాచకపాలనను గుర్తుచేశారు. కెసిఆర్ పాలనలో నిర్బందాలు చేశారనీ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజారంజక పాలన చేసే రేవంత్ రెడ్డిని తెలంగాణ ద్రోహి అని కెటిఆర్ చిత్రీ కరించడం బాధాకరం అని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రజాపాలన చేస్తున్నారు, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు, ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తున్నారనీ ఆయన వివరించారు. తెలంగాణ ప్రజలకు ఏలాంటి నిర్బంధాలు లేని స్వేచ్ఛాయుత పాలన రేవంత్ అందిస్తున్నారనీ అన్నారు. రేవంత్ రెడ్డి కుటుంబం లో తండ్రి లాగ ప్రజలకోసం పని చేస్తున్నారనీ తెలిపారు. రేవంత్ రెడ్డి 99 రోజుల కార్యక్రమం పెట్టి ప్రజల దగ్గరకు ప్రభుత్వాన్ని పంపించాడనీ ఆయన గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ అని స్వయంగా కెసిఆర్ అన్నారనీ వివరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పూర్తిగా సామాజిక న్యాయం కోసం పాటుపడుతుందనీ చెప్పారు.

మహిళలకు ఉచిత రవాణా, ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేసారు..పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారు.. ఒకేరోజు లక్ష ఇళ్ల గృహ ప్రవేశం చేసి చరిత్ర సృష్టించారు అని ఆయన చెప్పారు. యువకులకు లక్ష ఉద్యోగాలు ఇచ్చారనీ అన్నారు ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాలు చేస్తున్నారనీ, సన్న బియ్యం, రేషన్ కార్డులు ఇస్తున్నారనీ ఆయన తెలిపారు. రూ. 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న రేవంత్‌రెడ్డి ద్రోహి అంటూ ముద్ర వేయడం తగదని హితవు చెప్పారు. ప్రజలను వంచించి పదేళ్లు రాష్ట్రాన్ని ఆగమాగం చేసిన కెసిఆర్ ద్రోహినా సంక్షేమంతో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న రేవంత్ ద్రోహినా .. ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. అందుకే 23 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో, 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఉప ఎన్నికల్లో, గ్రామ పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ ఎస్ తగిన బుద్ధి చెప్పారనీ చెప్పారు.



ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

## డిసెంబరులోపు గచ్చిబౌలి ఇంటెగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అందుబాటులోకి

### అధికారులతో కలిసి పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 4, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని డిసెంబరులోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార,పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో చేపడుతున్న ఆధునిక ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం వేగవంతం చేస్తున్నామన్నారు. ఈ మేరకు గచ్చిబౌలిలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణ పనులను గురువారం మంత్రి పొంగులేటి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మీద ఎటువంటి ఆర్థిక భారం పడకుండా పబ్లిక్, ప్రైవేటు పార్టనర్‌షిప్ విధానంలో ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నామన్నారు. నిర్మాణం పూర్తయిన తరువాత సైతం ఐదేళ్ల పాటు నిర్వహణ బాధ్యతలను నిర్మాణ సంస్థలే చేపడుతాయని అన్నారు. ప్రారంభంలో ఈ కార్యాలయాన్ని 45వేల చదరపు అడుగుల నిర్మించాలని ప్రతిపాదించినా, భవిష్యత్ అవసరాలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రస్తుతం 75వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యాలయంలో విశాలమైన వెయిటింగ్ హాళ్లు, అత్యాధునిక వసతులు, వ ృద్దులు, మహిళలు, చిన్నారులతో వచ్చే ప్రజలకు అనుకూలమైన ఏర్పాట్లతో కార్పొరేట్ స్థాయి సేవలు అందించేందుకు కార్యాలయాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. నిర్మాణంలో ఉన్న గచ్చిబౌలి కార్యాలయం భవిష్యత్తులో జీహెచ్ఎంసీ పరిదిలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆదర్శంగా ఉంటుందన్నారు. ఇప్పటికే నాలుగు ప్రాజెక్టుల పనులు వివిధ దశల్లో ఉన్నాయని, జూన్ 6వ తేదీన 5వ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, పను లను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేయాలని నిర్మాణ సంస్థను ఆదేశిం చారు. గచ్చిబౌలి కార్యాలయం పనుల్లో కొంత జాప్యం జరిగినా, నాణ్యతా ప్రమాణాలతో డిసెంబరులోపు పనులను పూర్తి చేస్తామని తెలిపారు.

## పరస్పర సహకారంతో తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ బలోపేతం

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, కర్ణాటక పిసిసి అధ్యక్షుడు హరిప్రసాద్

**హైదరాబాద్,జూన్ 4,ప్రభాతవార్త:** దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని నిలబెట్టడానికి పరస్పర సహకా రంతో కాంగ్రెస్‌ను తెలంగాణ,కర్నాటకలో సంస్థా గతంగా మరింత బలోపేతం చేయడానికి కలిసికట్టుగా పనిచేద్దామని తెలంగాణ టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు నియామకమైన మీకే హరిప్రసాద్‌ని తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కర్ణాటక రాజ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సతీష్ జారికేవలి నివాసంలో కలిశారు. భవిష్యత్తులో కర్ణాటక, తెలంగాణలోని ప్రజల అవసరాలను కూడా తీర్చడానికి కలిసి పని చేస్తామని అందుకు పరస్పరం సహకరించు కుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇరురాష్ట్రాల అభివృద్ధి కోసం ముందుకు పోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుల్బర్గా ఎమ్మెల్సీ జగదేవ్ గుత్తే



దార్ , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మధు సత్యంగౌడ్, వట్టికూటి రామా రావు గౌడ్, కొండ రవిగౌడ్ పాల్గొన్నారు.

## ట్రూఅప్‌కు అనుమతి.. యేడాదిలోగా అదనపు వ్యయాలు వసూళ్లు

### విద్యుత్ పంపిణీ సంస్థలకు నియంత్రణ కమిషన్ గ్రీన్‌సిగ్నల్

**హైదారబాద్, జూన్ 4, ప్రభాతవార్త :** విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంల) అదనపు వ్యయాలను వినియోగదారుల నుంచి వసూలు చేయడానికి, మిగులు నిధులను తిరిగిచ్చే ప్రక్రియ ట్రూఅప్‌పై తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. నియంత్రించడానికి వీల్లేని కారణాల వల్ల అదనపు వ్యయాలు ఎదురైతే, వాటిని అదే నెలలో వసూలు చేసుకోవడంలో జాప్యం జరిగితే ఏడాది చివర్లో ట్రూఅప్ పేరిట క్లెయిమ్ చేసుకోవడానికి రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కమ్‌లకు) తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ అవకాశం కల్పించింది. ఈ మేరకు విద్యుత్ పంపిణీ సంస్థలు దీనికి సంబంధించి ఇప్పటికే కమిషన్‌కు ప్రతిపాదించాయి. ముఖ్యమైన ఇంధన సర్దుబాటు చార్జీలు చూస్తే వినియోగదారుడి నుండి నెలకు యూనిట్‌కు రూ.0.30 లకు మించకుండా ఇంధన సర్దుబాటు చార్జీలను వసూలు చేసుకునేందుకు అనుమతి ఉంది.

ఏ నెలకయ్యే వ్యయం ఆ నెలలోనే వసూలు కాకపోతే, ఆ అదనపు భారాన్ని ట్రూఅప్ లేదా ఇంధన సర్దుబాటు ఛార్జీల రూపంలో వసూలు చేసుకోవడానికి గతంలోనే అనుమతిచ్చింది. దీని ప్రకారం ప్రతినెలా యూనిట్‌కు రూ.0.30 లకు మించకుండా అదనపు ఛార్జీలు వసూలు చేసే వీలు కల్పించింది.

విద్యుత్ పంపిణీ సంస్థ ఆర్థిక నష్టాలను తగ్గించడానికి మరియు నిరంతర విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు కలగకుండా ఉండటానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. కాగా ఇప్పటిదాకా ఏ నెలలో అయ్యే అదనపు వ్యయాన్ని అదే నెలలో డిస్కమ్‌లు వసూలు చేసుకోవాల్సి ఉంటుంది.

కాగా, తాజా రెగ్యులేషన్స్ ప్రకారం రూ.300 కోట్లు దాటిన పనులను కీలకం, అత్యవసరమని గుర్తిస్తే ట్రాన్స్‌కో స్వయంగా చేసుకునే అవకాశం కలుగనుంది. ఇప్పటిదాకా రూ.50 కోట్ల నుంచి రూ.300 కోట్లలోపు పనులకు మాత్రమే అనుమతి ఉంది.

## మెడికల్ బోర్డును పునరుద్ధరించండి

### సింగరేణివ్యాప్తంగా కార్మికుల నిరసన

**హైదారబాద్, జూన్ 4, ప్రభాతవార్త :** సింగరేణి వ్యాప్తంగా కార్మికులు మెడికల్ బోర్డు పునరుద్ధరణ కోసం ఆందోళనలు, నిరసనలు చేస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు మెడికల్ ఇన్వాలిడేషన్ (అన్ ఫిట్) చేసి, వారి వారసులకు కారుణ్య నియామకాలు (డిపెండెంట్ జాబ్స్) కల్పించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో ఉన్న పద్ధతి ప్రకారం ప్రతి నెలా మెడికల్ బోర్డును నిర్వహించి అనారోగ్య కార్మికులను గుర్తించాలని, అన్ ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు తక్షణమే కారుణ్య నియామకాలు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి కాలరీస్ విస్తరించి ఉన్న కొత్తగూడెం, గోదావరిఖని వంటి ప్రధాన సింగరేణి ఏరియాల్లో కార్మిక సంఘాలు నల్ల బ్యాడ్జీలు ధరించి, నేలపై పడుకుని వినూత్న నిరసనలు చేపట్టాయి. వీటితో పాటు, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, మణుగూరులో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు.

అనంతరం గనుల మేనేజర్లకు వినతిపత్రాలు అందజేశారు. అలాగే ప్రధాన కార్యాలయాల వద్ద ధర్నాలు కూడా నిర్వహిం చాయి. కాగా మెడికల్ బోర్డును నిలిపివేయడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. దీనిపై రౌండ్ టేబుల్ సమావేశాలు జరిపి, ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించాయి.

కార్మికుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలకు స్పందించిన ప్రభుత్వం మెడికల్ బోర్డు రద్దవుతుందనే ప్రచారాన్ని ప్రభుత్వం కొట్టి పారేసింది. కార్మికులకు మేలు చేసే నిర్ణయాలే తీసుకుంటామని, కారుణ్య నియామకాల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేసింది.

## విద్య, వైద్యరంగాలు కార్పొరేట్‌పరం

### ప్రజాసమస్యలపై రాష్ట్రవ్యాప్త పోరాటం


### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 4, ప్రభాతవార్త:** దేశ, రాష్ట్రాల్లో విద్యా, వైద్య రంగాలు పూర్తిగా ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లిపోయాయని, ప్రభుత్వ రంగాల నిర్వీర్యానికి వ్యతిరేకంగా, ప్రజాసమస్యల పరిష్కారం కోసం రానున్న జూన్, జులై, ఆగస్టు నెలల్లో రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేపడుతున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ వెల్లడించారు.



ప్రసంగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ సెక్రటేరియట్ సభ్యులు టి జ్యోతి, బండారు రవికుమార్ లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, ఈ పర్యటనల అనంతరం నగరంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో విద్యా రంగం పూర్తిగా ప్రైవేటు సంస్థల గుప్పిట్లోకి వెళ్లిపోయిందని, దాదాపు రూ. 25 వేల కోట్ల మేర ప్రైవేటు విద్యా వ్యాపారం కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో పాటు ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోందని విమర్శించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులను అదుపు చేయడానికి తక్షణమే ఫీజు నియంత్రణ చట్టంఖీ తీసుకురావాలని డిమాండ్ చేశారు. తాము స్వయంగా ప్రభుత్వ విద్యాసంస్థలను పరిశీలించనున్నట్లు, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మందుల కొరత వేధిస్తోందని, సరిపడా వైద్యులు లేక పేద ప్రజలు అల్లాడిపోతున్నారని మండిపడ్డారు. ఇదే తరుణంలో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులు సామాన్యుడు భరించలేని విధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, విద్యా, వైద్య రంగాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు పరం చేయాలని చూడటం దుర్మార్గమన్నారు. వైద్య రంగంలోనూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.




రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

## స్వేచ్ఛ లేకపోతే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం

### జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 4, ప్రభాతవార్త:** భావ ప్రకటన స్వేచ్ఛ అనేది లేకపోతే ప్రజాస్వామ్య మనుగడకే సాధ్యం కాదని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి చెప్పారు. ప్రజాస్వామ్య ఎప్పుడు భిన్నాభిప్రాయాలను ప్రోత్స హిస్తుం దని, ఒకరి విశ్లేషణతో అందరూ ఏకిభవించాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. కాని ఆ అభిప్రాయాన్ని చెప్పె హక్కును కాపా డటం సమాజం బాధ్యతని స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాజకీయ విశ్లేషకులు, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్‌పై జరుగుతున్న దాడులు, సోషల్ మీడియా ట్రోలింగ్స్, అక్రమ కేసులుపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. పత్రికలకు, విశ్లేషకులకు తమ విశ్వసనీయ వర్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని విశ్లేషించే హక్కు రాజ్యాంగం లోని ఆర్టికల్ 19 (1)(ఏ) కల్పించిందని, నీకు ఎవరు చెప్పారని అడగటానికి ఎవరికి హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. నాగేశ్వర్‌పై అక్రమ కేసులు పెట్టడం అంటే సమాజంలో భయానక వాతావరణం సృష్టించి, ఎవరూ ప్రశ్నించకుండా చేయడమేనని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు నాగేశ్వర్ ఒక విజ్ఞాన ఘనిలాంటివారని, ఆయనను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు.

ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హైదరాబాద్ వచ్చి బాధ్యతారాహిత్యంగా మాట్టాడటం, కమ్యూనిస్టులపై విమర్శలు చేయడం తగదన్నారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ ప్రసంగిస్తూ భావ ప్రకటన సేచ్చను గౌరవించడం ప్రజాస్వామ్య సమాజానికి అత్యవసరమన్నారు. నాగేశ్వర్ వ్యక్తపరిచే అభిప్రాయాలు అందరికి నచ్చాల్సిన అవసరం లేదని, విబిభేదాలు ఉంటే చర్చలు ద్వారా ప్రత్యామ్నాయ అభిప్రాయాల ద్వారా వ్యక్త పరచాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ప్రభుత్వం విప్ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అభిప్రాయభేదాలు సహజమేనని వాటిని చర్చలు ద్వారా పరిష్కారించుకోవాలన్నారు.



గురువారం ఉండవల్లిలో జరిగిన ఎన్డీయే కూటమి సమావేశంలో పాల్గొన్న ఎపి సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్‌కల్యాణ్, మంత్రి నాదెండ్ల, బిజెపి అధ్యక్షుడు మాధవ్

# టిడిపి - 3 జనసేన - 1

## ఎపిలో రాజ్యసభ అభ్యర్థుల పంపకం

## త్వరలో పేర్లు ప్రకటన

## ఎన్డీయే సమావేశంలో నిర్ణయం

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ 3, జనసేన పార్టీ ఒక స్థానం కేటాయించాలని సిఎం చంద్రబాబు నేతృత్వంలో గురువారం సాయంత్రం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి ఎన్‌డిఎ కూటమిలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రెండేళ్లపాలనపై ఉమ్మడి కార్యాచరణ, తిరు పతి, విజయవాడ, విశాఖపట్నంలో బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశం అనంతరం ఆయా పార్టీల నేతలు విలేకర్లతో మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తోపాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీఛైర్మన్ నాదెండ్ల మనోహర్ భేటీలో పాల్గొన్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక, సర్, రెండేళ్ల పాలన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై భేటీలో ప్రధానంగా చర్చించారు. అలాగే రాష్ట్రంలో త్వరలో నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపైనా చర్చ జరిగింది. అందులో భాగంగా మూడు రాజ్యసభ స్థానాలను టిడిపి, ఒక స్థానాన్ని జనసేన తీసుకోవాలని నిర్ణయించారు. బిజెపి తమకు సీటు కేటాయించాలని సమావేశంలో అభ్యర్ధన చేసింది. అయితే పార్టీల పరంగా కాకుండా రాజ్యసభలో కూటమికి ప్రాతినిధ్యం పెంచుకుందామని సిఎం వ్యాఖ్యానించారు. ఇప్పటికే రాజ్యసభకు ఇద్దరు బిజెపి సభ్యులను పంపించామని, ఈ పారి జనసేన ప్రాతినిధ్యం కల్పిద్దామని సిఎం స్పష్టం చేసారు. నిర్ణయానికి సిఎంకే వదిలేసినట్లు బిజెపి చెప్పడంతో మూడు సీట్లకు టిడిపి, ఒక సీటుకు జనసేన పోటీ చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం తరువాత అంతర్గతంగా చర్చించుకుని రాజ్యసభ అభ్యర్థుల పేర్లను టిడిపి, జనసేన త్వరలో ప్రకటించనున్నాయి. వైఎస్సార్సీ హయాంలో ఆ పార్టీ తరపున రాజ్యసభకు ఎన్నికైన పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీతో పాటు, కూటమి అధికారంలోకి వచ్చాక టిడిపి తరపున రాజ్యసభకు వెళ్లిన సానా సతీష్‌ల పదవీ కాలం త్వరలో ముగుస్తోంది. శాసనసభలో ఉన్న మెజారిటీ దృష్ట్యా ఈ నాలుగు స్థానాలూ కూటమికే దక్కనున్నాయి. ఈ నేపథ్యంలో టిడిపి, జనసేన ఈ స్థానాలను పంచుకున్నాయి. గతంలో వైఎస్సార్సీ తరపున రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, విజయసాయిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ కూటమి అధికారంలోకి వచ్చాక తమ పదవులకు రాజీనామా చేశారు. ఆ నాలుగు స్థానాల్లో రెండు బిజెపికి కేటాయించి, టిడిపి రెండు స్థానాలు తీసుకుంది. ఆర్.కృష్ణయ్య బిజెపి నుంచి రాజ్యసభకు వెళ్లారు. విజయసాయిరెడ్డి ఖాళీ చేసిన స్థానంలో బిజెపి నాయకుడు పాకా సత్యనారాయణను ఎంపిక చేశారు. బీద మస్తాన్‌రావు టిడిపిలో చేరగా, ఆ స్థానాన్ని మళ్లీ ఆయనకే కేటాయించారు. మోపిదేవి వెంకటరమణ స్థానంలో సానా సతీష్ రాజ్యసభకు ఎంపికయ్యారు.

### రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా పలు కీలక నిర్ణయాలు: పల్లా

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఈ సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని పల్లా శ్రీనివాస్ తెలిపారు. మరికొన్ని కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు. ఎన్డీయే కూటమి నేతల భేటీ అనంతరం నాదెండ్ల మనోహర్, పివిఎన్ మాధవ్‌తో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పాలనా విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తాం మన్నారు. సంక్షేమ కార్యక్రమాలపై ఈనెల 9నతిరుపతిలో, పరిపాలనపై 12న అమరా వతిలో, అభివృద్ధిపై 15న విశాఖపట్నంలో బహిరంగసభలు నిర్వహిస్తా మన్నారు. జిల్లాల అభివృద్ధిపైనా కార్యక్రమాలుచేపడతాం. దీనికి సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిర్వహించే కార్యక్రమాల్లో కేంద్ర మంత్రులు కూడా పాల్గొంటారని చెప్పారు. 24 నెలల పాలనలో చేపట్టిన 24 ప్రధాన కార్యక్రమాలతోపాటు పథకాలపై ప్రచారం చేస్తామని వివరించారు. ఈ కార్యాచరణ ద్వారా ప్రజల ఆశీస్సులను మరోసారి కోరతామన్నారు. జనసేన రాజ్యసభ అభ్యర్థి ఎవరనేది పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రకటిస్తారన్నారు.



# జేవార్ ఎయిర్‌పోర్టు ఫ్లైఓవర్ నిర్మాణపనుల్లో ప్రమాదం

## క్రేన్‌కూలి ఇద్దరు మృతి, మరో ముగ్గురి పరిస్థితి విషమం

### నిర్మాణ సామగ్రి శిథిలాల్లో మరో ఐదుగురు ఉంటారని అంచనా

**ఫరీదాబాద్, జూన్ 4:** జేవార్ ఎయిర్‌పోర్టు ఫ్లైఓవర్ నిర్మాణపనుల్లో ఉపయోగించిన భారీ క్రేన్ తిరగబడటంతో ముగ్గురు కార్మికులు చనిపోయారు. అలాగే శిథిలాలకింద అనేకమంది కార్మికులు చిక్కుకున్నట్లు తేలింది. జేవార్ ఎయిర్‌పోర్టు ఫ్లైవర్ నిర్మాణంలో పాన్‌హెరా ఖుర్ద్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. అత్యవసర బృందాలను ఈప్రాంతానికి రప్పించి శిథిలాలు తొలగించి చిక్కుకున్న కార్మికులను వెలికితీసే చర్యలుచేపట్టారు. నిర్మాణపనులు జరుగుతుండగానే ఈ భారీ క్రేన్ కూలిపడిందని తెలిపారు. తీవ్రస్థాయిలో వచ్చిన గాలులవల్ల క్రేన్ తిరగబడి కూఇందని ఇద్దరిని రక్షించామని, మరో ఇద్దరుముగ్గురు కూలిన ఫ్లైఓవర్ సామగ్రి శిథిలాల కింద ఉండవచ్చని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సంఘటన ప్రాంతంలో భారీ నిర్మాణ సామగ్రి ఉంది. ఎంతమంది చనిపోయారన్న వాస్తవ సమాచారం వెలుగులోకి రాలేదు. బలమైన ఈదురు గాలులు, ప్రతికూల వాతావరణం వల్లనే క్రేన్ తిరగబడి ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు.

# ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలి

## అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి

## మహిళా సమాఖ్య, అంగన్‌వాడీ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

## గ్రామీణ ప్రాంతాల్లో పొలం బాటల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి: మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్) కింద చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు, పనుల పురోగతి, నిధుల వినియోగంపై మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రానికి ప్రస్తుతం మెటీరియల్ కాంపొనెంట్ కింద రూ.589 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, ఈ నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయడం ద్వారా రాష్ట్రానికి అదనంగా మరో రూ.600 కోట్ల వరకు నిధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల జిల్లాల వారీగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించి, ఒక్క రూపాయి కూడా వెనక్కి వెళ్లకుండా అన్ని నిధులను సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న మంత్రి, ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ముఖ్యంగా రైతులకు ఎంతో ఉపయోగపడే పొలం బాటల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. గ్రామీణ రవాణా సౌకర్యాలు మెరుగుపడితే వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుందని, రైతులకు అదనపు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి, రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న మహిళా సమాఖ్య భవనాల పనులను వేగవంతం చేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి ఇటీవల వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన 8000 మహిళా గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణ పనుల్లో ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, నిర్ణీత గడువులోపు కనీసం 50 శాతం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ భవనాలు మహిళా సంఘాల ఆర్థిక, సామాజిక సాధికారతకు కేంద్రాలుగా మారనున్నాయని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాల పనులను కూడా వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ భవనాలు పూర్తయితే గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ఇంకా సీసీ రోడ్లు లేని కాలనీలను గుర్తించి అక్కడ సీసీ రోడ్లు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ఉపాధి హామీ నిధులను వినియోగించాలని సూచించారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నెలాఖరు నాటికి ఉపాధి హామీ పథకం కింద అందుబాటులో ఉన్న నిధుల వినియోగంలో రాష్ట్రం ఉత్తమ ఫలితాలు సాధించేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పనుల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా, లక్ష్యాలను అధిగమించే విధంగా కార్యాచరణ చేపట్టాలని ఆమె సూచించారు. జులై 1 నుంచి వి బి జి రాంజీ అమల్లోకి వస్తున్న నేపథ్యంలో.. ఈ నెలలోపు ఉపాధి హామీ నిధులను పూర్తిస్థాయిలో వెచ్చించాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, సామాజిక న్యాయం అనే మూడు లక్ష్యాలను సాధించే దిశగా ఉపాధి హామీ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

# సెంటిమెంట్‌ను మళ్లీ రెచ్చగొట్టే యత్నం

## తెలంగాణకు వ్యతిరేకంగా పవన్ ఎప్పుడూ మాట్లాడలేదు

## బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలే తెలంగాణ వ్యతిరేకులతో చేతులు కలిపారు

## మీట్ ది ప్రెస్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ సెంటిమెంట్‌ను మరోసారి రెచ్చగొట్టే ప్రయత్నం రాష్ట్రంలో జరుగుతుందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. తెలంగాణకు వ్యతిరేకంగా.. పవన్ ఎప్పుడూ మాట్లాడలేదని తెలిపారు. ఈమేరకు గురువారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ నేతలే తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎంని ఎందుకు దగ్గరకు తీసుకున్నారని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్.. జనసేన సభ కోసం అనుమతి అడి గారని... ఇచ్చి ఉంటే కథ అక్కడే ముగిసేదన్నారు. సమావేశం పెట్టుకోవడం ప్రతి ఒక్కరి ప్రజాస్వామ్య హక్కు అని దాన్ని అడ్డుకోవడమే ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలని నిలదీశారు.

పవన్ కల్యాణ్ అంశాన్ని బీజేపీ మీద రుద్దే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళాకోరుతనమని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలిస్తేనే కొందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారితో చేతులు కలిపింది ఎవరో..? బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని శక్తులతో అధికార రాజకీయాలు చేసింది ఎవరు..? అని నిలదీశారు. తెలంగాణను తిట్టిన వారిని, ఉద్యమకారులను అవమానించిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చి పదవులు ఇచ్చింది ఎవరు..? అని ప్రశ్నించారు. తెలంగాణ పేరుతో రాజకీయాలు చేసే ముందు మీ రాజకీయ చరిత్రను ఒకసారి ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మీద ప్రేమ ఉంటే డ్రామాలు కాదని... నిజాలు మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇప్పుడు భావోద్వేగాలకు కాదని, మీగతానికి కూడా లెక్క అడిగే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు.

ఎపిలో బీఆర్ఎస్ ఆఫీస్ పెట్టలేదా? తెలంగాణ నిధులను పంజాబ్‌లో కేసీఆర్ పంచలేదా..? అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉందని ...బీజేపీ సపోర్ట్ చేయడంతోనే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఇస్తానని




చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైంది..? అని రాంచందర్ రావు ప్రశ్నించారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా కంటే తక్కువ వాటాను కేసీఆర్ ఒప్పుకున్నారని ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలను డీకే శివకుమార్‌కి.. రేవంత్‌రెడ్డి బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల్లోకి నెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ సూపర్ హీరో అని రాంచందర్ రావు అభివర్ణించారు.

# ఖనిజ ధరల పెంపు.. అదనంగా టన్నుకు రూ.200

## ఎన్ఎండిసి కీలక నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** దేశంలోనే ప్రభుత్వ రంగంలోని అతిపెద్ద ఇనుప ఖనిజ తవ్వకం సంస్థ అయిన నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి) ఇనుప ఖనిజం ధరలను టన్నుకు రూ.200 మేర పెంచింది. ఈ పెంపు తక్షణమే అమల్లోకి వస్తుంది. ఎన్ఎమ్‌డిసి ఒక రెగ్యులేటరీ ఫైలింగ్ లో ఈ విషయాన్ని తెలిపింది. ఈ పెంపుదల సవరణతో, అత్యుత్తమ నాణ్యత గల బైలా లంప్ ఓర్ ధర టన్నుకు భారీగా చేరింది. ఫలితంగా నిర్మాణ మరియు ఉక్కు రంగాలపై ఈ పెంపు ప్రభావం పడే అవకాశం ఉంది.

తాజా ధరల పెంపు ప్రకారం టన్నుకు బైలా లంప్ రూ.200 పెరిగి రూ.5,700లకు చేరింది. అలాగే బైలా ఫైన్స్ (నాణ్యమైన ఖనిజం) రూ.150 పెరిగి రూ.4,850 లకు పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం త్రైమాసికంలో ధరలను సవరించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. ఏప్రిల్ 5న, కంపెనీ ఇనుప ఖనిజం ధరను టన్నుకు రూ.5,300గా, ఫైన్స్ ధరను టన్నుకు రూ. 4,500గా నిర్ణయించింది. మే 6న ప్రకటించిన చివరి ధరల సవరణలో, బైలా లంప్ ధరను టన్నుకు రూ.5,500గా, ఫైన్స్ ధరను టన్నుకు రూ. 4,700గా నిర్ణయించింది. మళ్లీ ఇప్పుడు మూడో సారి పెంచడంపై విమర్శలు తలెత్తుతున్నాయి.

ఇక ప్రస్తుతం పెంచిన ధరలకు అదనంగా ఖనిజ నిధి, రాయల్టీ, రవాణా ఛార్జీలు వర్తిస్తాయి. కాగా ఈ పెంపుదలతో ఉక్కుపై తీవ్రంగా పడనుంది. ఇనుప ఖనిజం ఉక్కు తయారీకి కీలకమైన ముడిసరుకు కావడంతో, ధరల పెంపు ఉక్కు ఉత్పత్తుల ధరలపై పరోక్ష ప్రభావాన్ని చూపుతుంది.

ఈ కొత్త ధరలలో రాయల్టీ, జిల్లా ఖనిజ నిధి, జాతీయ ఖనిజ అన్వేషణ ట్రస్ట్ మిన హాయించబడ్డాయి. అలాగే సెస్, అటవీ అనుమతి రుసుము, రవాణా రుసుము, జీఎస్టీ, పర్యావరణ సెస్ మరియు ఇతర పన్నులు చేర్చబడలేదని ఎన్ఎమ్‌డిసి స్పష్టం చేసింది.

కాగా బ్లాస్ట్ ఫర్నేస్ పద్ధతి ద్వారా ఉక్కు తయారీలో ఇనుప ఖనిజం మరియు కోకింగ్ బొగ్గు అనే రెండు ప్రాథమిక ముడి పదార్థాలను ఉపయోగిస్తారు. నిర్మాణం, మౌలిక సదుపాయాలు, ఆటోమొబైల్ మరియు రైల్వేల వంటి రంగాలలో విస్తృతంగా ఉపయోగించే మిశ్రమలోహమైన ఉక్కు ధరలపై, వాటి ధరలలో ఏ మార్పు వచ్చినా అది ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని పారిశ్రామిక, వ్యాపార వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# కూకట్‌పల్లిలో భార్యను గొంతుకోసి హతమార్చిన భర్త

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), జూన్ 4, ప్రభాతవార్త :** కుటుంబ కలహాల కారణంగా భార్యను గొంతు కోసి కిరాతకంగా హతమార్చిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హత్య అనంతరం భర్త పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగి పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లమ్మ బండ ప్రాంతానికి చెందిన హస్మరా బేగం(24) మహమ్మద్ రహీంలకు 2024లో వివాహం జరిగింది. వీరికి ఏడాదిన్నర కుమారుడు ఉండగా కుటుంబంతో కలిసి కైతలపూర్ లోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారు. కాగా మొహమ్మద్ రహీం ఆటో డ్రైవర్‌గా పని చేస్తుండగా మృతురాలు హస్మర బేగం ఇంట్లోనే ఉంటుంది. ఏడది క్రితం నుండి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని భార్యా భర్తలిద్దరూ వేరు వేరు పోలీస్ స్టేషన్‌లో



అస్మరా బేగం (ఫైల్ )

ఫిర్యాదు కూడా చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే గురువారం భార్యాభర్తల మధ్య గొడవ పెరిగి తార స్థాయికి చేరడంతో ఆగ్రహానికి గురైన మహమ్మద్ రహీం కత్తితో భార్య బేగం గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం నేరుగా కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగి పోవడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసును కూకట్‌పల్లి పోలీసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న చిన్నారుల దత్తత

## 307 మంది శిశు గృహాల నుండి సొంత ఇంటికి

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** తల్లిదండ్రులు లేని చిన్నారులకు కొత్త కుటుంబాలు దొరుకుతున్నాయి. పిల్లలు లేని దంపతులు అనాథ చిన్నారులను అక్కున చేర్చుకుంటూ వారికి ప్రేమ, ఆప్యాయతలతో కూడిన జీవితాన్ని అందిస్తున్నారు. రాష్ట్రంలో దత్తతల సంఖ్య గతంలో ఎన్నడూ లేనంతగా పెరగడం విశేషంగా మారింది. రాష్ట్రంలో దత్తతల సంఖ్య ఏటా పెరుగుతూ వస్తోంది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో 150 మంది చిన్నారులు దత్తతకు వెళ్లగా, 2023-24లో 166 మంది, 2024-25లో 220 మంది, 2025-26లో 307 మంది చిన్నారులు కొత్త కుటుంబాల్లోకి అడుగుపెట్టారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 307 మంది చిన్నారులు దత్తతకు వెళ్లారు. గత పదేళ్లలో ఇదే అత్యధిక సంఖ్య. దత్తత పొందిన ఈ చిన్నారుల్లో 277 మందిని దేశీయ దంపతులు అక్కున చేర్చుకున్నారు. వీరిలో 44 మంది పదేళ్లకు పైబడిన పిల్లలు కూడా ఉండటం గమనార్హం.

చిన్న వయసు పిల్లలతో పాటు పెద్ద వయసు పిల్లలను కూడా దత్తత తీసుకునేందుకు పలువురు ఆసక్తి చూపిస్తున్నారు. మరో 30 మంది చిన్నారులను విదేశాల్లో నివసిస్తున్న కుటుంబాలు దత్తత తీసుకున్నాయి. ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు కుటుంబం దొరకడం ఆశాజనక పరిణామంగా అధికారులు చెబుతున్నారు.

మానసిక, శారీరక సమస్యలతో బాధపడుతున్న 29 మంది స్పెషల్ నీడ్స్ చిన్నారులను విదేశీ దంపతులు దత్తత తీసుకోవడం విశేషం. కాగా అక్రమ పద్ధతుల్లో పిల్లలను దత్తత తీసుకోవడం నేరమని, తప్పనిసరిగా చట్టబద్ధ విధానంలోనే దత్తత ప్రక్రియ పూర్తి చేయాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 55 అడాప్షన్ హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ హెల్ప్ డెస్కుల ద్వారా దత్తతపై ఆసక్తి ఉన్న దంపతులకు సలహాలు, సూచనలు అందిస్తున్నారు.

మరింత మంది చిన్నారులకు కుటుంబ ప్రేమ అందించాలనే లక్ష్యంతో వచ్చే ఏడాది కనీసం 350 మంది పిల్లలను దత్తతకు ఇవ్వాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాచరణ రూపొందిస్తోంది.




వార్షిక పురస్కారాల ప్రదానోత్సవంలో పాల్గొన్న గవర్నర్ శివప్రతాప్‌శుక్లా

# క్రీడాకారులకు కృత్రిమ అవయవాలు, సహాయ సామగ్రి అందజేత

## ఆదిత్య మెహతా ఫౌండేషన్ పురస్కారాల వేడుకలో పారా అథ్లెట్లకు గవర్నర్ సన్మానం

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), జూన్ 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని బేగంపేట రసూల్‌పురలో ఉన్న ఇన్ఫినిటీ పారాస్పోర్ట్స్ అకాడమీ, పునరావాస కేంద్రంలో ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం 14వ వార్షిక పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ శివ్‌ప్రతాప్‌శుక్లా ముఖ్యఅతిథిగా హాజరై అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గుర్తింపు తెచ్చిన పారా అథ్లెట్లను సన్మానించారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ్‌ప్రతాప్‌శుక్లా క్రీడాకారులకు కృత్రిమ అవయవాలు, క్రీడాపరికరాలు, విద్యా వేతనాలు, స్పాన్సర్‌షిప్‌లు, ఇతర సహాయక సామగ్రిని అందజేశారు. దివ్యాంగులకు కొత్త అవకాశాలను సృష్టించడంలో ఆదిత్య మెహతా ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, నాణ్యమైన శిక్షణ, పునరావాస సేవలు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. పారా అథ్లెట్లను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్స హించడంలో ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పారా అథ్లెట్లు ఇక్కడికి వచ్చి శిక్షణ పొందుతున్నారని తెలిపారు. హకీంపేట్‌లో అత్యాధునిక పారా స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు విషయమై ఫౌండేషన్‌తో చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ, ఫౌండేషన్ ట్రస్టీ అంజనా సిన్హా మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారత కోసం ఆదిత్య మెహతా చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

సినీనటి లక్ష్మీ మంచు మాట్లాడుతూ పారా అథ్లెట్ల అంకితభావం, కృషి, పట్టుదల ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఫౌం డేషన్ ట్రస్టీ శిల్పారెడ్డి మాట్లాడుతూ చిన్నగా ప్రారంభమైన ఈ ప్రయాణం నేడు వేలాది మంది దివ్యాంగ క్రీడాకారులను సాధికారులుగా తీర్చిదిద్దే ఉద్యమంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ దేశవ్యాప్తంగా పారా అథ్లెట్లకు మొత్తం రూ.3.46 కోట్ల విలువైన సహాయాన్ని అందించింది. ఇందులో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక సహాయం, ప్రత్యేక క్రీడా పరికరాలు, కృత్రిమ అవయవాలు, హ్యాండ్ సైకిళ్లు, శిక్షణా సామగ్రి పంపిణీ చేశారు. అలాగే పారిస్ పారాలింపిక్స్ 2024లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన అర్షద్ షేక్‌తో పాటు లిషా దాస్, విశ్వ వసాని, హెచ్ యూ శివాని, జ్యోతి, ప్రశాంత్ తదితరులను ఫౌండేషన్ ప్రత్యేకంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కేఈ శ్యామ్ కుమార్, ఆదిత్య మెహతాతో పాటు పలువురు ప్రముఖులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద భారీ రద్దీ

## భూముల మార్కెట్ ధర పెంపు నేపథ్యంలో పోటెత్తిన జనం

### రాత్రి 10 గంటల వరకు సాగిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** తెలంగాణలో భూముల మార్కెట్ విలువలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయనే వార్తల నేపథ్యంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు జనంతో కిటకిటలాడాయి. పాత ధరలకే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకునేందుకు గురువారం ఉదయం నుంచే ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 4న రాత్రి 7:30 గంటల వరకు పనివేళలను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న వాస్తవ ధరలకు, అధికారిక రిజిస్ట్రేషన్ విలువలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది శుక్రవారం నుంచి అమలులోకి వస్తుండటంతో, పెరిగే ఛార్జీల భారం నుంచి తప్పించుకునేందుకు కొనుగోలుదారులు కార్యాలయాల వద్ద బారులు తీరారు. ప్రజల రద్దీ, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న రెవెన్యూ శాఖ, ప్రత్యేకంగా గురువారం పనివేళలను పొడిగించింది. టోకెన్లు తీసుకున్న వారందరి రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. ప్రభుత్వం పనివేళలు పొడిగించి సౌలభ్యం కల్పించినా, భారీ సంఖ్యలో జనం రావడంతో వ్యవస్థపై ఒత్తిడి నెలకొంది. రాత్రి 10 గంటల వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగినట్లు సమాచారం.

# ఎపికి 5 జాతీయ పంచాయతీ అవార్డులు

**విజయవాడ జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా శృంగవరానికి గుడ్ గవర్నెన్స్ అవార్డు రూ.కోటి నగదుబహుమతి దక్కింది. గుడ్ గవర్నెన్స్ విభాగంలో జాతీయ స్థాయిలో శృంగవరం గ్రామానికి మొదటిస్థానం లభించింది. ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో మొదటిస్థానం లభిచింది. ఉమెన్ ఫ్రెండ్లీ పంచా యతీ విభాగంలో తిరుపతి జిల్లా బొక్కసం పాలేనికి మొదటి స్థానంతో పాటు రూ.కోటి నగదు బహుమతి దక్కింది. పేదరిక నిర్మూలన విభాగంలో కడప జిల్లా చెమ్ముళపల్లికి రెండో స్థానంతోపాటు రూ.75 లక్షలునగదు బహు మతి లభించింది. స్వయం సమృద్ధి విభాగంలో ప్రకాశం జిల్లా గుండమాలకు మూడో స్థానం దక్కడంతోపాటు రూ.50 లక్షలు నగదు బహు మతి లభించింది. సుస్థిరాభివృద్ధి విభాగంలో కుప్పం మండలానికి మూడో స్థానంతో పాటు కోటి 50 లక్షలు నగదు బహుమతి దక్కింది.




# ఇజ్రాయెల్ - లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం

## ఇరాన్‌తో యుద్ధం ముగించడానికేనా?

**వాషింగ్టన్,జూన్ 4:** పశ్చిమాసియాలో శాంతి స్థాపనలో భాగంగా అమెరికా జోక్యంతో వరుసగా దాడులు చేసుకుంటున్న ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలనా విభాగం వెల్లడించింది. ఈ పరిణామం ఇరాన్‌తో, అమెరికా, ఇజ్రాయెల్ కలిసి చేస్తున్న యుద్ధం ముగింపునకు కూడా ఉపయోగపడుతుందని అమెరికా అభిప్రాయపడింది. కాల్పుల విరమణ వెనుక ఇరాన్ ఉన్నట్లు తెలుస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది. దీంతో లెబనాన్‌పై దాడులు ఆపకపోతే అమెరికాతో శాంతి చర్చలు కొనసాగించలేమని ఇరాన్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ జోక్యం చేసుకుని ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేలా చేసినట్లు సమాచారం. ఇరు దేశాల ప్రతినిధులు కాల్పుల విరమణకు అంగీకరించారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తుండగా, అమెరికా కూడా ఇరాన్‌లోని దీవులపై దాడులకు తెగబడింది. బదులుగా ఇరాన్ కూడా యూఏఈ, కువైట్‌పై దాడులు చేస్తోంది. మరోవైపు హోర్ముజ్ జలసంధి వద్ద ఇరాన్, అమెరికా దళాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా లెబనాన్-ఇజ్రాయెల్ మధ్య తాజా ఒప్పందం వల్ల సరిహద్దుల్లో శాంతి భద్రతలు నెలకొంటాయి. ఇరాన్ మద్దతు ఇస్తున్న హెజ్‌బొల్లా తీవ్రవాదులు కూడా ఇజ్రాయెల్‌పై దాడులు ఆపాలి. లెబనాన్‌లోని సౌత్ లిటానీ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా సాయుధ బలగాలు పూర్తిగా తప్పుకోవాలి. అలాగే ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా జరిపే దాడులను పూర్తిగా నిలిపివేయాలి. అలా జరిగితేనే ఈ కాల్పుల విరమణ అమలులో ఉంటుంది. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు లేవు కాబట్టి సరిహద్దుల్లో ఫైటర్ జోన్లు ఏర్పాటు చేసి, పరిస్థితిని సమీక్షిస్తుంటారు. సరిహద్దుల్లో లెబనాన్ ఆర్మీ మాత్రమే పని చేస్తుంది. దీనివల్ల అక్కడ ఉగ్రకార్యకలాపాల్ని తగ్గిస్తారు. రెండు దేశాల మధ్య మరోసారి జూన్ 22న చర్చలు జరుగుతాయి. భవిష్యత్‌లో ఇరు దేశాల మధ్య సంబంధాల్ని ఆయా దేశాలు మాత్రమే నిర్ణయించుకుంటాయని తాజా ఒప్పందంలో నిర్ణయించారు.



# ఐసొలేషన్ కేంద్రాలనుంచి ఎబోలా రోగులు పరార్

**కిన్షాసా, జూన్ 4:** ఆఫ్రికా ఖండంలో ఎబోలా వైరస్ మరింత ఉధృతంగా మారుతుండటంతో రోగులను ఐసొలేషన్ కేంద్రాలకు తరలించి నిపుణుల పర్యవేక్షణలోచికిత్సలు అందిస్తుంటే మరోవైపు ఐసోలేషన్ కేంద్రాల నుంచి బాధితులు పారిపోతున్నారు. ఈ సంఘటనపై ప్రభుత్వాలు తీవ్ర కలవరం వ్యక్తంచేస్తున్నాయి. కాంగోలోని దక్షిణ కివు ప్రావిన్స్ పరిధిలో ఉన్న కటానా పట్టణంలో ఒక భయానక ఘటన వెలుగు చూసింది. ఎబోలా వైరస్ బారిన పడి మరణించిన ఒక వ్యక్తికి అధికారిక నిబంధనల ప్రకారం అంత్యక్రియలు నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య బృందంపై స్థానిక మూకలు ఒక్కసారిగా దాడికి తెగబడ్డాయి. ఈ ఆకస్మిక దాడితో భయాందోళనకు గురైన రక్షణ బృందం మృత దేహాన్ని అక్కడికక్కడే వదిలేసి ప్రాణాలు దక్కించుకోవడానికి పారిపోయింది. అనంతరం స్థానికులే నేరుగా ఆ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. అయితే ఎలాంటి రక్షణ కవచాలు లేకుండా మృతదేహాన్ని తాకడం వల్ల వైరస్ సమాజంలోకి మరింత వేగంగా వ్యాపించే ప్రమాదం ఉందని అక్కడి ఆరోగ్య అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గందరగోళం ఇలా ఉండగానే ఇటూరి ప్రావిన్స్‌లోని ఎబోలా ప్రత్యేక చికిత్సా కేంద్రాల నుంచి 11 మంది రోగులు అధికారుల కళ్లు గప్పి పారిపోవడం తీవ్ర కలకలం రేపింది. సాయుధ మూకలు కొన్ని ప్రాంతాల్లో తిరుగుతూ వైద్యులు, మానవతా స్వచ్ఛంద సంస్థల సేవలపై ఆంక్షలు విధిస్తూ ఆటంకాలు కలిగిస్తుండటంతో క్షేత్రస్థాయిలో భద్రతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తీవ్రరూపం దాల్చుతున్న మరణాల సంఖ్య కాంగో జాతీయ ప్రజారోగ్య సంస్థ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో 363 ఎబోలా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.

ఈ వైరస్‌లోని ప్రమాదకరమైన బుండిబుగ్యో వేరియంట్ కారణంగా దేశంలో ఇప్పటి వరకు 62 మంది ప్రాణాలు కోల్పోయారు.


## ఆస్తికోసం కుటుంబసభ్యులనే హతమార్చిన కొడుకు

# వాటాలు తేలక స్నేహితుడి చేతిలో దారుణ హత్య

**ప్రయాగ్‌రాజ్, జూన్ 4:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్ జిల్లాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురి సామూహిక హత్యల కేసును పోలీసులు ఛేదించారు. ఈ హత్యలకు కారణంగా అత్యాశ, నమ్మకద్రోహమేనని నిర్ధారించారు. ఇంట్లో ఉన్న రూ.2 కోట్ల నగదు, బంగారు ఆభరణాల కోసం ఓ కొడుకు తన స్నేహితుడితో కలిసి తల్లిదండ్రులను, తోబుట్టువును దారుణంగా చంపాడు. ఆ తర్వాత లూటీ చేసిన సొమ్ము పంపకాల విషయంలో గొడవ జరిగి స్నేహితుడి చేతిలో హత్యకు గురయ్యాడు. ప్రయాగ్‌రాజ్‌లోని సౌత్ మలకా ప్రాంతంలో ఈ సామూహిక హత్యలు సంచలనం రేపాయి. 70 ఏళ్ల వీరేంద్ర వైశ్య తన భార్య అనితా వైశ్య (60), కుమార్తె మీనాక్షి వైశ్య (40), కుమారుడు అభిషేక్ వైశ్య (38) తో కలిసి సౌత్ మలాకాలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో గత కొంతకాలంగా ఆస్తి పంచాలంటూ కొడుకు అభిషేక్ వైశ్య తండ్రి వీరేంద్ర వైశ్యతో గొడవ పడుతున్నాడు. ఆస్తిని పంచి ఇచ్చేందుకు వీరేంద్ర నిరాకరించాడు. గొడవ కారణంగా కొడుకును ఇంట్లోంచి వెళ్లగొట్టాడు. దాంతో అభిషేక్ వైశ్య కుటుంబంపై కక్ష పెంచుకున్నాడు. పైగా ఇంట్లో ఉన్న రూ.2 కోట్ల నగదు, బంగారు ఆభరణాలు దొంగిలించి జల్సా చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ విషయం స్థానికంగా సమోసాలు అమ్ముకునే తన స్నేహితుడు సన్నీ గుప్తా (35) కు చెప్పి హత్యలకు ప్లాన్ చేశారు. ప్లాన్ ప్రకారం ఆదివారం హత్యలకు ముందు ఇద్దరూ కలిసి అభిషేక్ వైశ్య ఇంటికి సమీపంలోని అతడి దుకాణంలో మద్యం సేవించారు. అనంతరం ఇద్దరూ ఇంట్లో చొరబడి వీరేంద్ర వైశ్యను, అనితా వైశ్యను, మీనాక్షి వైశ్యను చంపేశారు. తిరిగి దుకాణానికి వచ్చి దొంగిలించిన సొమ్మును పంచుకునే ప్రయత్నం చేశారు. వాటాల లెక్క కుదరక ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో స్నేహితుడు సన్నీ గుప్తా అభిషేక్ వైశ్యను తలపైరాడ్డుతో బలంగా కొట్టి హతమార్చాడు. లూటీ సొమ్ము మొత్తం ఎత్తుకుని పారిపోయాడు.

# అమెరికా చట్టసభల్లో అధ్యక్షుడు ట్రంప్‌కు షాక్! ఇరాన్ సైనిక చర్య వెంటనే విరమించాలని ఓటింగ్!

## అనుకూలంగా 215, వ్యతిరేకంగా 208 ఓటు



**వాషింగ్టన్, జూన్ 4:** ఇరాన్‌తో యుద్ధం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారీ షాక్ తగిలింది. ఇరాన్ యుద్ధం నుంచి అమెరికా దళాలను ఉపసంహరించుకోవాలనే తీర్మానానికి అమెరికా ప్రతినిధుల సభ బుధవారం ఆమోదం తెలిపింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 215 మంది వ్యతిరేకంగా 208 మంది ఓట్లు వేశారు. అనవసర, భారీ ఖర్చుతో కూడిన ఈ సైనిక చర్యకు వెంటనే ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. విదేశీ వ్యవహారాల కమిటీలో సభ్యుడు న్యూయార్క్ డెమొక్రాట్ ప్రతినిధి గ్రెగొరీ మీక్స్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానంపై సభలో నిర్వహించిన ఓటింగ్‌లో నలుగురు రిపబ్లికన్‌లు అనుకూలంగా ఓటువేయడం గమనార్హం. ట్రంప్ చర్యలను సొంత పార్టీ సభ్యులు వ్యతిరేకించడం చర్చనీయాంశంగా మారింది. రిపబ్లికన్‌లకు మెజార్టీ ఉన్న ప్రతినిధుల సభలో తొలిసారి ట్రంప్‌కు వ్యతిరేకంగా తీసుకొచ్చిన తీర్మానం ఆమోదం పొందడం గమనార్హం. కాంగ్రెస్ అధికారికంగా యుద్ధం ప్రకటించడం లేదా సైనిక చర్యలకు ఆమోదం తెలిపితే తప్ప ఇరాన్‌పై అమెరికా సైన్యాలు ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడకూడదని ట్రంప్‌ను ఈ తీర్మానం ఆదేశిస్తుంది. యుద్ధ అధికారాల తీర్మానాన్ని ఆమోదించడం ట్రంప్‌కి ఎదురు దెబ్బ.

# టిఎంసికి 20 మంది ఎంపిలు గుడ్‌బై!

**కోల్‌కతా/న్యూఢిల్లీ, జూన్ 4:** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి మరో షాక్ తగిలింది. బుధవారం తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) నుంచి 60 మంది ఎమ్మెల్యేలు చీలిపోయి తమనే అసలైన టిఎంసి శాసనసభ్యులుగా గుర్తించాలంటూ 60 మంది అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ ఇవ్వడం, ప్రతిపక్ష నాయకుడిగా రితాబ్రత బెనర్జీని గుర్తించాలని కోరారు. రితాబ్రత బెనర్జీని పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా గుర్తిస్తూ స్పీకర్ ప్రకటించారు. ఇదిలా ఉండగా, టిఎంసి లోక్‌సభ ఎంపీల్లోనూ చీలిక వచ్చినట్లు పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. బెంగాల్ అసెంబ్లీలో తృణమూల్ కాంగ్రెస్‌ను ముట్టుముట్టిన సంక్షోభం, పార్లమెంటులో మమతా బెనర్జీ పార్టీని కూడా దెబ్బ తీస్తుందా? అని చర్చ సాగుతోంది. కనీసం 20 మంది తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు బిజెపితో సంప్రదింపులు జరుపుతున్నారని, వారు పార్టీ మారడానికి ప్రణాళికలు రచిస్తున్నారని రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ సాగుతోంది. ఈ చర్చలు అత్యున్నత స్థాయిలో జరుగుతున్నాయని, పార్టీ మారడానికి ఆ ఎంపిలు తమ ఆసక్తిని వ్యక్తం చేశారని ఆ వర్గాలు మరింత వివరించాయి. పార్లమెంటు ఉభయ సభల్లో కలిపి తృణమూల్ కాంగ్రెస్‌కు మొత్తం 41 మంది ఎంపీలు ఉన్నారు. లోక్‌సభలో 28 మంది, రాజ్యసభలో 13 మంది ఉండగా, వీరిలో 20మందికి పైగా ఎంపిలు తృణమూల్ కాంగ్రెస్‌ను వీడి కమలం పార్టీలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని సమాచారం. ఏ చిన్న చీలిక ఏర్పడినా అది టిఎంసిని మరింత బలహీనపరచడమే కాకుండా బిజెపిని బలోపేతం చేస్తుంది. ఇదిలా ఉండగా, బిధాన్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కృష్ణ చక్రవర్తి రాజీనామా చేశారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి 'అత్యంత స్నేహితురాలు'గా పేరుగాంచారు. ఆమె ఒకప్పుడు యూత్ కాంగ్రెస్‌తో అనుబంధం కలిగి ఉండేవారు. ఆ విధంగానే ఆమె మమతను మొదటిసారి కలిశారు. 1998లో మమతా బెనర్జీ కాంగ్రెస్‌ను వీడి తృణమూల్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేసినప్పుడు, కృష్ణ ఆ కొత్త పార్టీలో చేరారు. బుధవారం మాజీ రాష్ట్ర మంత్రి ఫిర్హాద్ హకీమ్ కోల్‌కతా మేయర్ పదవికి రాజీనామా చేశారు. మమతా బెనర్జీ అనుమతి తీసుకున్న తర్వాతే ఫిర్హాద్ ఈ నిర్ణయం తీసుకున్నారని తృణమూల్ ఎమ్మెల్యే కునాల్ ఘోష్ తెలిపారు. అయితే, ఈ విషయంపై ఫిర్హాద్ ఇంకా స్పందించ లేదు. అంతకు ముందు, హుగ్లీ జిల్లాలోని చందనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కూడా తృణమూల్ నియంత్రణ కోల్పోయింది. మేయర్, రామ్ చక్రవర్తి, పదవికి రాజీనామా చేయగా, అక్కడ ఒక నిర్వాహకుడిని నియమించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఓటమి పాలైనప్పటి నుండి, రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో తృణమూల్ ప్రజాప్రతినిధుల రాజీనామాల వెల్లువ కొనసాగుతోంది. ఈ పరంపరకు తాజాగా చేరిన పరిణామం బిధాన్నగర్ మేయర్ రాజీనామా. దీంతో మమతకు పరిస్థితులు మరింత కష్టంగా మారాయి.



- బిజెపి అగ్రనాయకులతో సమాలోచనలు
- తొలుత కోల్‌కతా మేయర్, తర్వాత బిధాన్నగర్ మేయర్ రాజీనామా
- మమతా బెనర్జీకి మరో షాక్

అయితే, బిజెపి నాయకత్వం కనీసం ప్రస్తుతానికి టిఎంసి నుండి ఎవరినీ చేర్చుకోవడానికి సిద్ధంగా లేదు. కానీ, ఏ పరిస్థితుల్లోనూ బిజెపిలో చేరని కొంతమంది లోక్ సభ ఎంపీలు ఉన్నారు. బిజెపి త్వరలో ప్రవేశ పెట్టాలని యోచిస్తున్న డీలిమిటేషన్ బిల్లుతో సహా అనేక బిల్లులను ఆమోదింపజేసుకోవడానికి పార్టీకి మద్దతు ఇచ్చేవారు ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీలో చేసినట్లే ఇక్కడ కూడా చేస్తే, మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీల రాజకీ



# భారత్‌కుచేరిన రష్యా ఎస్-400 నాలుగో స్క్వాడ్రన్!

**న్యూఢిల్లీ, జూన్ 4:** భారతీయ వైమానిక రక్షణ సామర్థ్యం మరింత మెరుగుపడింది. ఎస్400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ వ్యవస్థకు చెందిన నాలుగో స్క్వాడ్రన్ ఇండియాకు చేరింది. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఈ క్షిపణి వ్యవస్థ ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లో క్షిపణులు, లాంచర్లు, సెన్సార్లు, రేడార్లు ఉంటాయి. దశల వారీగా రష్యా నుంచి భారత్‌కు ఈ పరికరాలు వస్తున్నాయి. దీనిలో భాగంగా తొలి కన్‌సైన్మెంట్ ఇవాళ చేరుకున్నట్లు అధికారులు చెప్పారు. రాబోయే రోజుల్లో మిగితా పరికరాలు దిగుమతికానున్నాయి. ఒకసారి అసెంబ్లింగ్ చేస్తే, ఇక భారతీయ వైమానిక దళం ఎస్400 క్షిపణి వ్యవస్థను ఆపరేషన్‌లోకి తీసుకురావచ్చు. 2018లో రష్యాతో ఎస్400 కొనుగోలు కోసం 5.4 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. అయితే రెండేళ్ల క్రితం మూడు క్షిపణి వ్యవస్థలను డెలివరీ చేశారు. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల మరో రెండు సిస్టమ్‌ల డెలివరీ ఆలస్యం అవుతోంది. గత ఏడాది ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్లు, క్రూయిజ్ మిస్సైళ్లను ఎస్ 400 సిస్టమ్ సమర్థవంతంగా ఎదుర్కొన్నది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎస్400 పనితీరుకు చెందిన ఓ వీడియోను కూడా వైమానిక దళం రిలీజ్ చేసిన విషయం తెలిసిందే.

# అమిత్‌షాపై వ్యాఖ్యల వివాదం

# మమతపై ఎఫ్ఐఆర్ నమోదు



**కోల్‌కతా, జూన్ 4:** హోం మంత్రిత్వ శాఖపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు గురువారం తెలిపారు. ఒక న్యాయవాది ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిలిగురి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదైంది. జూన్ 2న కోల్‌కతాలోని రాణి రష్మోని రోడ్డులో జరిగిన నిరసన సభలో బెనర్జీ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఈ ఫిర్యాదు ఉంది. ఆ సభలో ఆమె బంగ్లాదేశ్ జాతీయుడు ఉస్మాన్ హాదీ హత్యను ప్రస్తావిస్తూ, కేంద్ర హోం మంత్రిత్వ శాఖను, హోం మంత్రి అమిత్ షాను ఇరికించేలా వ్యాఖ్యలు చేశారు. గత డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లో ఉస్మాన్ హాదీ హత్యకు గురయ్యాడని ఆమె ఆరోపించారు. హాదీ హంతకులు మేఘాలయ సరిహద్దు దాటి జనవరిలో పశ్చిమ బెంగాల్‌కు రాగా, రాష్ట్ర స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) వారిద్దరినీ అరెస్టు చేసింది. జూన్ 2న జరిగిన ఒక నిరసన సభలో ప్రసంగిస్తూ మమతా ఈ విషయాన్ని లేవనెత్తారు. ఆ హత్య మరో దేశంలో జరిగినప్పటికీ, అందులో ఎవరు పాలుపంచుకున్నారో తనకు తెలుసని ఆమె సూచించారు. ఆమె హోం మంత్రిత్వ శాఖపై ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై న్యాయవాది రింకీ సేన్ చటర్జీ స్పందిస్తూ ఆమె ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ విషయాన్ని నేరుగా హోం మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకువెళ్లి ఉండవచ్చని రింకీ సేన్ అన్నారు. "కానీ ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరిగిన ఒక హత్య, హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పథకం ప్రకారం జరిగిందని ఆమె ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఆరోపణలు చేయడం ద్వారా, ఆమె భారత్- బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్తతలను రెచ్చగొడుతూ, ప్రపంచవ్యాప్తంగా దేశ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. ఆమె వ్యాఖ్యలు బంగ్లాదేశ్‌లోని హిందువుల భద్రతను ప్రమాదంలో పడేశాయి," అని సేన్ అన్నారు. మమతా పదవిలో ఉన్నప్పుడు దేశ గోప్యతను కాపాడతానని ప్రమాణం చేశారని, కానీ పదవి నుంచి వైదొలిగిన తర్వాత దానికి బదులుగా మత ఛాందసవాద శక్తులను రెచ్చగొడుతున్నారని సేన్ ఆరోపించారు. మమతపై న్యాయవాది రింకీ సేన్ చటర్జీ ఫిర్యాదు చేయగా, సిలిగురి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## నేను తప్పుచేస్తే.. భారత్‌కళ్లుగప్పి వెళ్లడం అసాధ్యం! - ఐపిఎల్ వ్యవస్థాపక చైర్మన్ లలిత్‌మోడీ



**లండన్, జూన్ 4:** తాను దేశం విడిచి పారిపోయిన వ్యక్తి నని ప్రచారాన్ని ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోడీ తీవ్రంగా ఖండించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని చెప్పారు. తాను తప్పుచేసి పారిపోయి ఉంటే ప్రభుత్వం తనను ఎప్పుడో పట్టుకునేదని అన్నారు. భారత్ లాంటి శక్తిమంతమైన దేశం కళ్లుగప్పి ప్రపంచమంతా తిరగడం అసాధ్యమని పేర్కొన్నారు. తాను పారిపోతున్నట్లు మీడియానే తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. దేశంలో మీపై ఉన్న కేసులను పూర్తిగా క్లియర్ చేసుకునేందుకు భారత్‌కు తిరిగి వస్తారా అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు లలిత్ మోడీ ఆసక్తికర సమాధానం చెప్పారు. తప్పు చేయలేదని రుజువు చేసుకోవాలనే బలమైన కోరిక ఇప్పుడు తనలో లేదని స్పష్టంచేశారు. తనపై వస్తున్న ఆర్థిక అవకతవకలు, మనీ లాండరింగ్ ఆరోపణలను తోసిపుచ్చారు. కేవలం రాజకీయ కారణాలతోనే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటులో, ఎన్నికల ర్యాలీలలో తన పేరును ప్రస్తావించడంపై లలిత్ మోదీ మండిపడ్డారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రాహుల్ గాంధీ తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. క్రికెట్‌తో ప్రజలకు ఉన్న సెంటిమెంట్‌ను వాడుకోవడానికే తన పేరును ప్రస్తావిస్తున్నారని ఆరోపించారు.

# సంపదలో దక్షిణాది సిఎంలు టాప్

## మొదటి మూడు స్థానాల్లో కర్ణాటక, ఎపి, తమిళనాడు సిఎంలే

**న్యూఢిల్లీ, జూన్ 4:** భారత్ సంపన్న సీఎంలలో దక్షిణాది నేతలే టాప్ 3 లో ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్లద్వారా తెలుస్తోంది. వీరిలో కర్ణాటక సీఎం డీకే శివ కుమార్ 2023 కర్ణాటక అసెంబ్లీ ఎలక్షన్స్ సమయంలో సమర్పించిన అఫిడవిట్ ప్రకారం మొత్తం ఆస్తుల విలువ రూ. 1413 కోట్లు. దీంట్లో వాణిజ్య ఆస్తులు, వ్యవసాయ భూములు, నివాస స్థలాలు, పెట్టుబడులు, షేర్లు సహా బ్యాంక్ డిపాజిట్లు, బంగారం, ఇతర ఆస్తులు కూడా ఉన్నాయి. 2008లో రూ. 75 కోట్లుగానే ఉండగా ఈ 18 ఏళ్లలో ఈ స్థాయిలో సంపద పెరగడం విశేషం. కాగా శివ కుమార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే ముందు వరకు ఏపీ సీఎం చంద్రబాబు దేశంలో ధనిక సీఎంగా ఉండేవారు. ఇప్పుడు ఆయన రూ. 931 కోట్ల సంపదతో రెండో స్థానానికి పడిపోయారు. 2024 ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆయన సంపదలో అప్పుడు పెద్ద భాగం హెరిటేజ్ ఫుడ్స్ షేర్ల ద్వారానే వచ్చింది. ప్రస్తుతం మాత్రం అందులో చంద్రబాబుకు షేర్లు లేవు. చంద్రబాబు కుటుంబానికి వాటా ప్రకారం హెరిటేజ్ షేర్లు పెరగడంతో సంపద పెరుగుతూ వచ్చింది. తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ కూడా దేశంలోని ధనిక సీఎంల జాబితాలో టాప్ 3 లో చోటు సంపాదించారు. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం విజయ్ కుటుంబం ఆస్తుల విలువ రూ. 648 కోట్లుగా ఉంది. దీంట్లో ఎక్కువగా సినీ రంగంలో వచ్చిన ఆదాయం, స్థిరాస్తులు, పెట్టుబడులు, ఇతర వాణిజ్య ఆస్తులు ఉన్నాయి. ఇక అరుణాచల్‌ప్రదేశ్‌సీఎం పెమాఖండు అత్యంత ధనిక ముఖ్యమంత్రుల జాబితాలో నాలుగో స్థానంలో నిలిచారు. ఈయన సంపద రూ. 332 కోట్లకుపైనే ఉంది. ఈశాన్య రాష్ట్రాల నుంచి చూస్తే ఈయనదే టాప్ పొజిషన్. 37 ఏళ్ల వయసులోనే సీఎం పీఠం ఎక్కిన పెమాఖండు 2016 నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందిస్తున్నారు. ఈశాన్య రాష్ట్రం నాగాలాండ్ సీఎం నెయిఫియు రియో దేశంలో ప్రస్తుతం ఐదో అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఈయన ఆస్తుల విలువ రూ. 46 కోట్లుగా ఉంది. నేషనలిస్ట్ డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి చెందిన ఈయన రాష్ట్రానికి అత్యధిక కాలం సీఎంగా సేవలందించిన వారిలో ఒకరిగా ఉన్నారు. 2003 నుంచి 2014 వరకు మళ్లీ 2018 నుంచి ఇంకా సీఎంగా కొనసాగుతున్నారు. ఈయన అత్యధికంగా 5 సార్లు సీఎంగా ప్రమాణం చేయడం విశేషం. దేశంలోని ధనిక సీఎంల లిస్ట్ గమనిస్తేతొలి 3 స్థానాల్లో ముఖ్యమంత్రులు అందరూ దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారే ఉన్నారు. డీకే శివకుమార్, చంద్రబాబు నాయుడు, జోసెఫ్ విజయ్‌లు వరుసగా టాప్ 3 లో ఉన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంపద రూ. 30 కోట్లుగా ఉంది. ఇక టాప్10 ఒకసారి గమనిస్తే ఇందులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా చోటు సంపాదించారు.

# మళ్లీ నీట్‌రాయాలన్న ఒత్తిడితో విద్యార్థిని ఆత్మహత్య



**భోపాల్, జూన్ 4:** నీట్‌పేపర్ లీకేజీతో మళ్లీపరీక్షలు రాయాలంటేనే విదార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక యువతి మళ్లీ నీట్ పరీక్ష రాసే ఓపిక లేక ఆత్మహత్య చేసుకుంది. మధ్యప్రదేశ్‌లో రాజకీయ దుమారం రేపుతోంది. మధ్యప్రదేశ్, మావ్‌గంజ్ జిల్లాలోని, మగానియా గ్రామానికి చెందిన ఆకాంక్ష చతుర్వేది (18) అనే యువతి కొంతకాలంగా నీట్ కోసం ప్రిపేరైంది. ఆమెకు అండగా ఉండటం కోసం తను కోచింగ్ తీసుకుంటున్న నాగ్‌పూర్‌లోనే ఆమె తల్లిదండ్రులు కూడా ఉంటున్నారు. తండ్రి వ్యవసాయం చేస్తూ, వంటలు కూడా చేసేవాడు. ఆ సంపాదనతోనే కూతుర్ని డాక్టర్ చేయాలని కలగన్నారు. ఆమె చదువు కోసం రూ.3 లక్షల అప్పు చేశారు. తండ్రి రైతు కాబట్టి కిసాన్ క్రెడిట్ కార్డ్ ఉపయోగించి ఈ డబ్బు తీసుకున్నారు. బంధువుల నుంచి కూడా కొంత అప్పు చేశారు. ఈ క్రమంలో బాగా చదువుకున్న ఆకాంక్ష తాను నీట్ పరీక్ష బాగా రాసినట్లు అందరికీ చెప్పింది. నీట్ పరీక్ష గత నెల 3న జరిగిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష బాగా రాశానని, తనకు మంచి ఫలితం వస్తుందని పరీక్ష అనంతరం తన బంధువులు, సన్నిహితులకు చెప్పింది. వారం రోజులకే నీట్ పేపర్ లీకైన విషయం బయటపడింది. దీంతో పరీక్షను ఎన్‌టీయే రద్దు చేసింది.

ఈ నేపథ్యంలో ఆమె మళ్లీ పరీక్ష రాయాలా అనే ఒత్తిడికి గురైంది. దీంతో మే 20న తన గదిలో ఆత్మహత్య చేసుకుంది. ఈ సందర్భంగా ఒక సూసైడ్ నోట్ కూడా రాసింది. తనకు మళ్లీ నీట్ పరీక్ష రాసేంత శక్తి లేదని ఆ లేఖలో పేర్కొంది. తన తల్లిదండ్రుల ఆకాంక్షలకు నెరవేర్చలేకపోతున్నానని, వారికి క్షమాపణలు అంటూ లేఖలో పేర్కొంది. ఇప్పుడీ అంశం మధ్యప్రదేశ్‌లో రాజకీయాలకు వేదికగా మారింది. అక్కడ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడుతోంది. మరోవైపు కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్‌ఎస్‌యూఐ నేతలు ఆ కుటుంబానికి రూ.2.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. వారు తీసుకున్న కిసాన్ క్రెడిట్ లోన్ రూ.3 లక్షలకు సంబంధించి బాకీ చెల్లించడంలో సాయపడతామన్నారు. తాము ఆకాంక్ష కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

# సంక్షిప్తంగా..

## న్యూజిలాండ్ చట్టసభ ప్రతినిధులు.. నలుగురిపై చైనా నిషేధం




బీజింగ్, జూన్ 4: న్యూజిలాండ్‌కు చెందిన నలుగురు చట్టసభ ప్రతినిధులపై చైనా నిషేధం విధించింది. ఓ యేడాది పాటు చైనాలో పర్యటించకుండా ఆంక్షలు విధిం చింది. తైవాన్‌కు పార్లమెంటరీ ట్రిప్ వేసిన కివీస్ ప్రతినిధులు క్షమాపణలు చెప్పాలని చైనా డిమాండ్ చేసింది. తొలిసారి కివీస్ చట్టసభ ప్రతినిధులపై చైనా నిషేధం విధించిందని వెల్లింగ్టన్‌లోని ప్రభుత్వ అధికారి తెలిపారు. తైవాన్ అంశంలో ఇటీవల చైనా ఆంక్షలను బలోపేతం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే బీజింగ్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు న్యూజిలాండ్ విస్మరించినట్లు చైనా పేర్కొన్నది. ముందస్తు వార్నింగ్‌లు ఇచ్చినా కివీస్ ప్రతినిధులు తైవాన్ వెళ్లినట్లు చైనా వెల్లడించింది. వెల్లింగ్టన్‌లో ఉన్న చైనా ఎంబసీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది.

## పంజాబ్‌లోని ఐదు ప్రముఖ దేవాలయాలకు బాంబు బెదరింపులు



**అమృత్‌సర్, జూన్ 4:** పంజాబ్‌లోని ఐదు ప్రముఖ దేవాలయాలు, కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు గురువారం బాంబు బెదిరింపు ఈమెయిల్‌తో తీవ్ర అలజడి చెలరేగింది. మెయిల్ అందిన వెంటనే భద్రతా దళాలు అప్రమత్తమై రాష్ట్రవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించాయి. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను కూడా బాంబులతో పేల్చివేస్తామని ఈమెయిల్‌లో బెదిరించినట్లు అధికారులు తెలిపారు. 1984 జూన్‌లో స్వర్ణ దేవాలయం నుండి ఉగ్రవాదులను ఏరివేసేందుకు చేపట్టిన ఆపరేషన్ బ్లూ స్టార్ వార్షికోత్సవానికి కేవలం రెండు రోజుల ముందు ఈ బెదిరింపులు రావటం విశేషం. ఈ మెయిల్‌లో ఆ వివాదాస్పద సైనిక చర్యకు సంబంధించిన రెచ్చగొట్టే అంశాలున్నాయని అధికారులు వివరించారు.

## ట్రెక్కింగ్‌కు వెళ్లిన విద్యార్థిని అదృశ్యం



**డెహ్రాడూన్, జూన్ 4:** ఉత్తరాఖండ్‌లోని దయారా బుగ్యాల్ అడవుల్లో ట్రెక్కింగ్ వెళ్లిన 24 ఏళ్ల ఎంబీఏ విద్యార్థిని ఆచూకీ లేకుండాపోయింది. ఆరు రోజుల క్రితం స్నేహితులతో కలిసి ఉత్తరకాశీలో ట్రెక్కింగ్‌కు వెళ్లి అదృశ్యమైంది. ఈ ఘటనలో ఇద్దరు స్నేహితులను అరెస్టు చేశారు. బబితా పాండే ఫ్యామిలీ ఇచ్చిన ఫిర్యాదుతో ఆమె ఆనవాళ్ల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఫ్రెండ్స్ హార్మన్‌పాల్ సింగ్, హార్మన్‌ప్రీత్ సింగ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ ముగ్గురూ మే 25వ తేదీన డెహ్రాడూన్ వెళ్లారు. ఆ తర్వాత హార్సిల్, గంగోత్రి విజిట్ చేశారు. మే 28వ తేదీన రైతాల్ గ్రామానికి వెళ్లారు. అక్కడ స్టే చేశారు. రైతాల్‌లోని సీసీటీవీకి ఆ ముగ్గురు చిక్కినట్లు పోలీసులు చెప్పారు. మరుసటి రోజు రైతాల్ నుంచి దయారా బుగ్యాల్‌కు ట్రెక్కింగ్ స్టార్ట్ చేశారు. గోయి బేస్ క్యాంపు వద్ద రాత్రి బస చేశారు. అర్ధరాత్రి సమయంలో పాండే క్యాంపు నుంచి అదృశ్యమైనట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## ఫారో దీవుల్లో 700 తిమింగలాలు, డాల్ఫిన్ల ఊచకోత

**టోర్స్‌హావ్న్, జూన్ 4:** నార్త్ అట్లాంటిక్ సముద్రంలోని ఫారో దీవుల్లో ఘోరం జరిగింది. అక్కడి సంప్రదాయమైన 'గ్రైండాడ్రాప్'లో భాగంగా ఏకంగా ఒక్క రోజులో 700కు పైగా తిమింగలాలు, డాల్ఫిన్లను ఊచకోత కోశారు. దీంతో సముద్ర తీరం ఎర్రగా మారిపోయింది. మే 27న జరిగినీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రపంచ పర్యావరణ సంస్థ 'సీ షెఫర్డ్' ప్రకారం.. టోర్షావన్‌లో సాండెగెర్డి బే వద్ద వేటగాళ్లు 402 పైలట్ తిమింగలాలను, నాలుగు బాటిల్‌నోస్ డాల్ఫిన్‌లను ఒడ్డుకు తీసుకొచ్చి.. వాటి శరీరాలను చీల్చారు. ఇదే విధంగా స్కాలబోట్నూర్‌లో 168 వైట్ సైడెడ్ డాల్ఫిన్‌లు, హోల్విక్‌లో 132 వైట్ సైడెడ్ డాల్ఫిన్‌లను చంపేశారు. ఓ సమయంలో వాటిని చంపేందుకు ఉపయోగించే ఆయుధాలు కొరత ఏర్పడటంతో.. కొక్కేలు, కత్తులు ఉపయోగించి వాటి శరీరాలను చీల్చేశారు. దీంతో అవి ఒడ్డున విలిలా కొట్టుకుంటూ ప్రాణాలు వదిలాయి.

# నమ్మాలంటే.. నవ్వాలి !



ఒక చిన్న నవ్వు.. చుట్టూ ఉన్న వాతావరణాన్నే మార్చేస్తుంది కదా! ఇది మానసిక ప్రయోజనాలనే కాదు, సామాజిక బంధాలు బలపడటంలోనూ కీలకపాత్ర పోషిస్తుందట. ఇతరులకు మనపై నమ్మకం ఏర్పడేలా చేసేదీ ఓ చిన్న స్మైలేనని జర్నల్ సైకలాజికల్ సైన్స్ పరిశోధనలు చెబుతున్నాయి. ఎదుటివారిని చూసి చిన్న నవ్వు నవ్వినప్పుడు.. నేను స్నేహపూర్వకంగా ఉంటాను. నాతో ప్రమాదం లేదు. నాతో ఎప్పుడైనా మాట్లాడొచ్చు లాంటి పాజిటివ్ సంకేతాలు వాళ్లకు వెళతాయట. ఈ ఫీలింగ్ తెలియని వారికే కాదు, బాగా తెలిసిన వారికీ మనపై మరింత ప్రేమ, నమ్మకం ఏర్పడానికీ ఇది దోహదపడుతుందట. దీనికోసం పరిశోధకులు ఓ ప్రయోగం చేశారు. అందులోని వ్యక్తులను రెండు గ్రూపులుగా విభజించి తెలియని వ్యక్తితో ఇంటర్వ్యూ చేయించారు. దాన్ని వీడియో రికార్డు చేశారు. అందులో ఓ గ్రూపు వాళ్లకు నవ్వుతూ మాట్లాడమనీ, మరో గ్రూపు వాళ్లకు ఎలాంటి భావోద్వేగాలూ లేకుండా ఉండమనీ చెప్పారు. నవ్వని వారితో పోలిస్తే నవ్వుతూ మాట్లాడిన వారు ఎక్కువ నమ్మదగిన వారిగా ఉన్నట్లు గుర్తించారట. కాబట్టి, ఇతరుల నమ్మకాన్ని చూరగొనాలంటే పెదవులపై చిరునవ్వు మాత్రం చెరగనీయొద్దు. □

# పని సులువు చేసే గ్లిజరిన్ !



**గ్లిజరిన్‌నే గ్లిజరాల్ అని కూడా పిలుస్తారు. కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వుల నుంచి తీసే నేచురల్ కాంపౌండ్ ఇది. పారదర్శకంగా ఉండే ఈ ద్రవానికి రంగూ, వాసనా ఉండదు. రుచిలో తియ్యగా ఉంటుంది. మరి దీంతో చాలా రకాల ప్రయోజనాలే ఉన్నాయట. అవేంటో తెలుసుకుందాం !**

మేకప్‌ని తొలగించడానికి కఠిన రసాయనాలున్న రిమూవర్లకు బదులుగా గ్లిజరిన్ వాడొచ్చు. ఇది సులువుగా తొలగించడమే కాదు. చర్మాన్నీ పొడిబారన్వీదు. పనిచేశాక తరచూ చేతుల్ని శుభ్రపరచు కోవడం తప్పనిసరి. అయితే, డబ్బులు, పెట్టి హ్యాండ్‌వాష్ కొనేబదులు మీరే దాన్ని గ్లిజరిన్ సాయంతో తయారు చేయండి. మనం స్నానం చేయడానికి వాడే సబ్బు అరిగిపోయి చివర్లో చిన్న చిన్న ముక్కలుగా మిగిలి పోతుంది. వాటిని పారేయకుండా సేకరించి ఓ డబ్బాలో వేయండి. అందులో కాసిన్ని నీళ్లు ఐదారు చుక్కల గ్లిజరిన్, రెండు చుక్కల లావెండర్ నూనె జతచేస్తే సరి హ్యాండ్ వాష్ సిద్ధమై పోయినట్లే. గ్లిజరిన్‌ని ఎక్కువగా బేబీ ప్రొడక్ట్స్‌లో వాడతారు. ఇది చర్మాన్నీ, జుట్టునీ మృదువుగా మారుస్తుంది. అంతేకాదు ఫేషియల్ క్లీనర్‌గానూ, తేమనందించే టోనర్‌గానూ ఉపయోగపడుతుంది. తాళంచెవి సరిగా పని చేయపోయినా, డబ్బాల మూతలు ఓ పట్టాన రాకపోయినా, చేతులకు గాజులు ఎక్కకపోయినా నూనె రాయడంసహజమే. దానికి బదులుగా ఈ సారి కాస్త గ్లిజరిన్ ప్రయత్నిం చండి. ఏ మాత్రం జిడ్డు లేకుండానే మీ పని ఎంత సులువుగా అయిపో తుందో చూడండి. పూల పరిమళాలు ఆహ్లాదాన్నిపంచుతాయి. అలంకరణలో కనువిందు చేస్తాయి. మరి ఇవి ఎక్కువ సేపు తాజాగా ఉండాలంటే మాత్రం వాటిని ఉంచే నీళ్లల్లో రెండు చుక్కల గ్లిజరిన్ కలిపి చూడండి. □

# శాకాహారుల ప్రొటీన్లు ఇవీ !



**శరీరంలో జీవక్రియలు సక్రమంగా జరగాలన్నా, కండరాలు బలోపేతం కావాలన్నా ప్రొటీన్లు ఎంతో అవసరం. ప్రత్యేకించి ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరిసలపని పనులతో నిత్యం బిజీగా ఉండే మహిళలు అలుపు లేకుండా ఉత్సాహంగా ఉండాలంటే ప్రొటీన్లు అధికంగా ఉండే** ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. అయితే ఇవి ఎక్కువగా లభించే మాంసాహారం, కోడిగుడ్లను పక్కన పెట్టి శాకాహారానికే ప్రాధాన్యమిస్తుంటారు కొందరు. ఇలాంటి వారు ప్రొటీన్లు పొందాలంటే ఈ పదార్థాల్ని మెనూలో చేర్చుకోవచ్చు.



**పప్పుధాన్యాలు....** కందులు, పెసలు, మినుములు మొదలైన వాటిలో ఉండే పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పప్పుధాన్యాల్లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. వీటిలోని పీచు పదార్థాలు కూడా శరీర బరువును క్రమబద్ధ్ధకరిస్తాయి. అదేవిధంగా వీటిలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ డయా బెటిస్ లాంటి దీర్ఘ కాలిక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

**చిక్కుల్లు...** కిడ్నీ బీన్స్ (రాజ్మా), బ్లాక్ బీన్స్.. వంటి చిక్కుడు జాతికి చెందిన పదార్థాల్లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే ప్రొటీన్లతో పాటు బి- విటమిన్, ఫైబర్ శరీరానికి పుష్కలంగా అందుతాయి. అలాగే వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. గుండె జబ్బులు, క్యాన్సర్ లాంటి వ్యాధుల నుంచి రక్షణనిస్తాయి.



**నట్స్ ...** ప్రొటీన్లతో నిండి ఉండే బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ తీసుకుంటే గుండెకు ఎంతో మేలు కలుగుతుంది. వీటితో పాటు కొన్ని రకాల విటమిన్లు ఫైబర్ శరీరానికి అందుతాయి. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి. కాబట్టి మితంగా తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచి స్తున్నారు.



**పచ్చి బఠాణీలు..** ఒక కప్పు పచ్చి బఠానీల్లో 8 గ్రాముల వరకు ప్రొటీన్ ఉంటుంది. వీటిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గిస్తాయి. తద్వారా క్యాన్సర్, డయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి దూరంగా ఉండచ్చు. ఇక వీటిలో 'ఎ'. 'కె', 'సి'.. విటమిన్లు, ఫైబర్ వంటి పోషకాలు కూడాసమృద్ధిగా లభిస్తాయి.

**సోయా బీన్స్...** సోయా బీన్స్‌లో మాంసాహారానికి సరిసమానమైన స్థాయిలో ప్రొటీన్లు ఉంటాయి. ఇందులోని బి, డి, ఇ- విటమిన్లు, క్యాల్షియం, ఐరన్, జింక్, అన్‌శ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి.. రక్తపోటును నివారిస్తాయి. సోయాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు మహిళల్లో మెనోపాజ్ దుష్ప్రభావాల్ని తగ్గించడంతో పాటు రొమ్ము క్యాన్సర్ నుంచి కూడా రక్షణ కల్పిస్తాయి. □

# ఆధ్యాత్మిక వ్యాకులత

**ఓ శిష్యుడు చాలాకాలం** గురుకులంలో అభ్యసించాడు. ఓ రోజు గురవర్యా! నాకు భగవంతుడి దర్శనం ఎప్పుడు కలుగుతుంది? అనడిగాడు. అప్పుడు ఆచార్యుడు శిష్యుణ్ణి ఓ చెరువు వద్దకు తీసుకువెళ్లాడు. ఇద్దరూ తటాకంలో స్నానం చేస్తుండగా ఆకస్మాత్తుగా గురువు శిష్యుడి తలను నీళ్లలోకి వంచి, కొన్ని క్షణాల పాటు అదిమిపట్టి తర్వాత వదిలాడు శిష్యుడు ఊపిరాడక గలగిలలాడుతూ తలపైకెత్తి నిలబడ్డాడు. గురువు అతన్నే చూస్తూ శిష్యా తల నీళ్లలో ఉన్నప్పుడు ఏమనిపించింది? అనడిగాడు. శిష్యుడు ఉక్కిరి బిక్కిర య్యాను. ఊపిరి ఎప్పుడు అందుతుందా? అనిపించింది గురవర్యా! అని బదులిచ్చాడు. అప్పుడు ఆచార్యుడు నాయనా? భగవంతుడి కోసం కూడా అలా మనసు విలవిల్లాడినప్పుడే ఆయన దర్శనం కలుగుతుంది. పరమాత్మ కోసం అలా తపించాలి అని హితవు పలికాడు. ప్రముఖ బెంగాలి రచయిత బంకించంద్ర ఛటర్జీ ఆధ్యాత్మిక పరితాపం గురించి ప్రశ్నించినప్పుడు. రామకృష్ణ పరమహంస ఈ కథ చెప్పారు. తల్లికోసం పసిబిడ్డ అల్లాడినట్లు. ఈత రాక నీళ్లలో చిక్కుకున్నప్పుడు బాధితుడు ఊపిరి కోసం విలవిల్లాడి నట్లు భగవంతుడి దర్శనం కోసం తపనపడాలి. అదే అసలైన ఆధ్యాత్మిక వ్యాకులత అని ఉద్ఘాటించారు. □

# అటుకుల కేక్



**కావల్సినవి**

మైదా పిండి - 3 కప్పులు, అటుకులు- ఒకటిన్నర కప్పులు (నానబెట్టి గుజ్జులా చేసుకోవాలి. అరటిపండు - 2 (ముక్కలు చేసుకోవాలి), పంచదార - 2 కప్పులు పీనట్ బటర్, బటర్ - పావు కప్పు చొప్పున, బేకింగ్ సోడా-2 టీ స్పూన్లు, పాలు- 2 కప్పులు వెనిలా ఎసెన్స్ - అర టీ స్పూన్ .

**తయారీ ...**

ముందుగా మిక్సీ బౌల్లో పంచదార వేసుకుని పొడి చేసుకుని, అందులో బటర్, పీనట్,అరటిపండు ముక్కలు వేసుకుని మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. ఒక బౌల్లోకి ఆ మిశ్రమాన్ని తీసుకుని.. అందులో బేకింగ్ సోడా, పాలు, మైదాపిండి, అటుకుల పేస్ట్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా కలపుకోవాలి. అనంతరం నచ్చిన షేప్‌లో కేక్ మేకర్ తీసుకుని.. అందులో ఈ మిశ్రమం వేసుకుని సుమారు 45 నిమిషాల పాటు ఓవెన్ బేక్ చేసుకోవాలి. ఆ కేక్‌ని కాస్త చల్లారనిచ్చి.. నచ్చిన విధంగా క్రీమ్, ఫ్రూట్స్‌తో డెకరేట్ చేసుకుని, కట్ చేసుకుని చేసుకుంటే సరిపోతుంది. □

# హెయిర్ డై మచ్చలు పడితే..

**సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసు కోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో చర్మానికి అంటుకుని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించుకోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు ఉన్నాయి.**

వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడ మృత చర్మం తొలగిపోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంతమవుతుంది. నిమ్మకాయను చిన్న చిన్న ముక్కలు కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. అలాగే ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. దుస్తులపై పడిన మరకల్ని తొలగించ డానికి మనం డిటర్జెంట్ ఉపయోగి స్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చపడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మ దిగారుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బు పోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది. బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షిల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడ తాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి మునివేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచ్చటి నీటితోకడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. □

**చెలి**

సామాజిక పరిణామ క్రమంలో మహిళల పాత్ర ఎంతో అనిర్వచనీయమైనది. దానికి అందం చేకూర్చాలంటే స్త్రీ పాత్ర ఉండాల్సిందే! అందుకే మీ రచనలు పరిచయం చేయాలని 'వార్త' సంకల్పించింది. మహిళ సంబంధిత అంశాలపై వ్యాసాలు ఆహ్వానిస్తున్నాం. మీరు అనుసరించే జాగ్రత్తలు పాటించే చిట్కాలు, ఇతర ఏ అంశాలైనా మీ పేరుతో ప్రచురిస్తాం. ఈ మెయిల్:Cheli@vaartha.com


# ప్రగ్యా జైస్వాల్ తాజా ఫోటో వైరల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తన అందచందాలతో సోషల్ మీడియాలో ఎప్పుడూ సెన్సేషన్ క్రియేట్ చేస్తూనే ఉంటుంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తన అందచందాలతో సోషల్ మీడియాలో ఎప్పుడూ సెన్సేషన్ క్రియేట్ చేస్తూనే ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని క్యాజువల్ అండ్ హాట్ ఫోటోషూట్ పిక్స్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ..ఈ ఫోటోలలో ప్రగ్యా లూజ్ హెయిర్‌తో, కిల్లర్ లుక్స్‌తో కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. క్యాజువల్ లుక్‌లోనూ కాక రేపుతున్న ప్రగ్యా: తాజా ఫోటోషూట్‌లో ప్రగ్యా జైస్వాల్ చాలా సింపుల్ అండ్ స్టైలిష్ లుక్‌లో కనిపించింది. ఇక నేచురల్ బెల్ట్ లేదా న్యూడ్ టోన్ బాడీసూట్ టాప్‌పై.. వైట్ కలర్ లాంగ్ స్లీవ్ షర్టును బటన్స్ విప్పేసి భుజాలపై లూజ్‌గా వేసుకుంది.ప్రగ్యా జైస్వాల్ ట్రెడిషనల్ చీర కట్టినా.. లేదా మోడ్రన్ బికినీలు, బ్లాక్ డ్రెస్‌లు వేసినా ఆమె పర్ఫెక్ట్ బాడీ షేప్ ఎప్పుడూ హైలెట్ అవుతుంటుంది. ఇంతటి పర్ఫెక్ట్ ఫిజిక్‌ను కాపాడుకోవడానికి ప్రగ్యా రోజువారీ జీవితంలో చాలా కష్టపడుతుంది. ఆమె క్రమం తప్పకుండా జిమ్‌లో కఠినమైన వర్కౌట్లు చేయడంతో పాటు యోగా, స్విమ్మింగ్ ను అస్సలు మిస్ అవ్వదు. అందుకే ఆమె అంత ఫిట్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తుంది. ! 'కంచె' నుండి నేటి 'డాకు మహారాజ్' వరకు: ఇక గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రగ్యా.. 2014లో సినీ రంగ ప్రవేశం చేసింది. వరుణ్ తేజ్‌తో కలిసి నటించిన 'కంచె' చిత్రం ద్వారా టాలీవుడ్ లో గుర్తింపు పొందిన ఆమె, ఆ సినిమా తోనే ఫిలింఫేర్ అవార్డును కూడా సొంతం చేసుకుంది. ఇక ఆ తర్వాత బాలకృష్ణతో చేసిన అఖండ ఆమె కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. రీసెంట్‌గా 2024లో ఖేల్ ఖేల్ మే, 2025లో వచ్చిన డాకు మహారాజ్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది. రాబోయే రోజుల్లో తన సినిమాలతో ఇంకెన్ని వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

**తెర**

# చిరుబాబీ2 / చిరు 158 పొల్లాచ్చిలో కీలక షెడ్యూలు



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్ లో ChiruBobby2 / Chiru158 చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'వాల్తేరు వీరయ్య' భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ విజయవంతమైన కాంబో మరోసారి చేతులు కలపడంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ కె. నారాయణ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. తాజాగా తమిళనాడులోని పొల్లాచ్చిలో కీలక షెడ్యూల్‌ను ప్రారంభించారు. ఈ షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవితో పాటు ప్రధాన తారాగణం పాల్గొంటూ కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తు న్నారు. ఇదిలా ఉండగా, రామ్ చరణ్ నటించిన ఖిపెద్దిఖి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ Chiru Bobby2 యూనిట్ విడుదల చేసిన స్పెషల్ వీడియో సోషల్ మీడియాలో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దర్శకుడు బాబీ కొల్లి మరింత భారీ స్థాయిలో కథను సిద్ధం చేశారు. దశాబ్దాలుగా తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిరంజీవి ఈ చిత్రంలో తన కెరీర్‌లోనే అత్యంత పవర్‌ఫుల్, ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. కోన వెంకట్, కె. చక్రవర్తి రెడ్డి స్క్రీన్‌ప్లే అందిస్తుండగా, హరి మోహన కృష్ణ, వినీత్ పొట్లూరి ఆడిషినల్ స్క్రీన్‌ప్లే రచయితలుగా పనిచేస్తున్నారు. భాను-నందు ద్వయం సంభాషణలను అందిస్తున్నారు. ఈ చిత్రంలో కథానాయికతో పాటు ఇతర ప్రధాన తారాగణానికి సంబంధించిన వివరాలను త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు.

# 'సింగ్ గీతం' అందరికీ కనెక్ట్ అవుతుంది: అహాల్యా బమ్రూ



లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు తన అత్యంత ప్రతిష్టాత్మక మైన ప్రాజెక్ట్ 'సింగ్ గీతం'తో ముందుకు వస్తున్నారు. 'సింగ్ గీతం' టీజర్, పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'సింగ్ గీతం' జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

**మీ నేపథ్యం చెప్పండి?**

మాది పుదుచ్చేరి. ఇంగ్లీష్, ఫ్రెంచ్, బెంగాలీ వంటి భాషలు మాట్లాడే ఒక ఇంటర్నేషనల్ కమ్యూనిటీలో పెరిగాను. నేను ఎప్పుడూ యాక్టర్ అవ్వాలని అనుకోలేదు.

**సింగీతం శ్రీనివాసరావుతో పని చేయడం ఎలా అనిపించింది?**

ఆయన అద్భుతమైన దర్శకుడు. ఆయన ఎన్నో గొప్ప సినిమాలు తీశారు. ఆయన సెన్స్ ఆఫ్‌హ్యూమర్ కూడా చాలా బాగుం టుంది.

**సినిమా మొదటి రోజు సెట్స్‌కి వచ్చినప్పుడు ఎలా అనిపించింది?**

చాలా భయపడ్డాను. ఎందుకంటే నాకు తెలుగు రాదు. అయితే ఈ సినిమా యూనిట్ అంతా కుటుంబంలా కలిసిపోయింది.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

సింగీతం పాత్రలను ఎంత అద్భుతంగా రాస్తారో అందరికీ తెలుసు. ఆయన సినిమాల్లో మహిళా పాత్రలు చాలా బలంగా, స్వతంత్రంగా ఉంటాయి. ఇందులో నా పాత్ర కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఇది సాధారణ క్లాసికల్ హీరోయిన్ పాత్ర కాదు. నా పాత్రకు తనకు ఏమి కావాలో స్పష్టమైన అవగాహన ఉంటుంది.

**దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ?**

ఇప్పటికే విడుదలైన "ఏమైంది ఏమైంది", "హలో బాసు" పాటలు ప్రేక్షకులను ఎంతో అలరించాయి. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి చాలా ప్రత్యేకమైన సంగీతాన్ని అందించారు.

**సినిమా ఎలా ఉండబోతోంది?**

ఇది చాలా కొత్త జానర్‌లో రూపొందిన సినిమా. ఇలాంటి సినిమాను మీరు ఇంతవరకు చూసి ఉండరు. జూన్ 11న థియేటర్లలో ఈ చిత్రాన్ని చూసి ఎంజాయ్ చేయాలి.

**నాగ్ అశ్విన్ సపోర్ట్ గురించి?**

నాగ్ అశ్విన్ ఇన్‌వాల్వ్‌మెంట్ చాలా అద్భుతంగా ఉంటుంది. ఆయన సింగీతంకి అభిమాని. ఆయన అభిరుచి కూడా ఈ సినిమాలో కనిపిస్తుంది. ప్రతి నటుడితో మాట్లాడి చాలా విలువైన సూచనలు ఇచ్చేవారు.

**నిర్మాతల?** వైజయంతి మూవీస్, స్వప్న సినిమాస్ వంటి ప్రతిష్టాత్మక బ్యానర్లలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రియాంక, స్వప్న చాలా ఫ్రెండ్లీగా ఉంటారు. కొత్త తరహా కథలను ప్రేక్షకులకు అందించాలని ఎప్పుడూ ఆలోచిస్తుంటారు. వారితో కలిసి ఈ సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది.

# 'వంద దేవుళ్ళు' 19న రిలీజ్



విజయ్ ఆంటోని చిత్రాలకు తెలుగులో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎప్పుడూ డిఫరెంట్ కంటెంట్, భిన్న ప్రాజెక్టులతో ప్రేక్షకుల్ని మెప్పిస్తూనే ఉంటారు. 'బిచ్చగాడు'తో హీరోగా విజయ్ ఆంటోని, దర్శకుడిగా శశికి వచ్చిన ఫాలోయింగ్ అందరికీ తెలిసిందే. మళ్లీ ఇన్నేళ్ల గ్యాప్ తరువాత విజయ్ ఆంటోని హీరోగా, శశి దర్శకత్వంలో 'వంద దేవుళ్ళు' అనే చిత్రం రాబోతోంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్‌రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజ నేయులు జవ్వాజి నిర్మించిన ఈ మూవీని జూన్ 19న విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమాలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రిలీజ్ డేట్ ప్రకటిస్తూ వదిలిన పోస్టర్ ఎంతో ఇంప్రెస్సివ్‌గా ఉంది. ఫ్యామిలీ, ఎమోషన్స్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఇలా అన్ని రకాల ఎలిమెంట్స్‌తో 'వంద దేవుళ్ళు' సినిమాని రూపొందించారు. ఈ సినిమాకి ఎస్.బి.దర్శన్ కిర్లోష్ కెమెరామెన్‌గా, బాలాజీ శ్రీరామ్ సంగీత దర్శకుడిగా పని చేశారు.

# లేటెస్ట్ లుక్ తో అదరగొట్టిన రకుల్



2009లో గిల్లి అంటూ అనిత పాత్రతో కన్నడ అభిమానుల హృదయాలు దోచుకున్న రకుల్ ప్రీత్ సింగ్.. 2011లో కెరటం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 2009లో గిల్లి అంటూ అనిత పాత్రతో కన్నడ అభిమానుల హృదయాలు దోచుకున్న రకుల్ ప్రీత్ సింగ్.. 2011లో కెరటం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా పెద్దగా ఆకట్టుకోలేదు.కానీ 2013లో వచ్చిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాలో ప్రార్థన అనే పాత్రతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. సందీప్ కిషన్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్.." ప్రార్థన ప్రతి రూపాయి కౌంటింగ్ ఇక్కడ" అనే డైలాగ్ తో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఈ సినిమా ఇచ్చిన సక్సెస్ తో ఈమెకు వరుసగా టాలీవుడ్ లో అవకాశాలు తలుపు తట్టాయి. : అలా రఫ్, లౌక్యం, కరెంటు తీగ, కిక్ 2, బ్రూస్ లీ, నాన్నకు ప్రేమతో, సరైనోడు, ధ్రువ ,విజేత, రారండోయ్ వేడుక చూద్దాం, జయ జానకి నాయక, స్పైడర్ ఇలా పలు తెలుగు చిత్రాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా పేరు దక్కించుకుంది. ఈ కార్ తర్వాత కొత్త హీరోయిన్స్ ఇండస్ట్రీలోకి రావడంతో అవకాశాలు తగ్గాయి. అయినా సరే అవకాశాలు అందుకుంటూ ముందుకు సాగింది ఈ ముద్దుగుమ్మ.. తాజాగా అరోకా రేవా డ్రెస్ ధరించింది. దీనికి స్ట్రక్చర్డ్ కార్సెట్ బాడీస్ అలాగే ప్రింటెడ్ మిడిల్ స్కర్ట్ కాంబినేషన్లో బ్లాక్ ప్రింటింగ్ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్‌గౌన్ ధరించి తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇకపోతే ఈమె ధరించిన డ్రెస్ సింపుల్‌గా కనిపించినా.. దాని ధర తెలిస్తే మాత్రం ఆశ్చర్య పోవాల్సిందే. ముఖ్యంగా ఈ అరోకా రేవా డ్రెస్ అక్షరాల రూ.39,000. ప్రముఖ ఈ ఈ ట్రెండీ అవుట్ ఫిట్‌లో గ్లామర్ వలకబోస్తూ లేటెస్ట్ ఫోటోషూట్‌ని రకుల్ షేర్ చేయడంతో అభిమానులు ఈమె ఫోటోలు చూసి పలు రకాల కామెంట్లు చేస్తున్నారు.

# రామ్ నితిన్ బర్త్ డే పోస్టర్ రిలీజ్



విజయ్ ఆంటోని చిత్రాలకు తెలుగులో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎప్పుడూ డిఫరెంట్ కంటెంట్, భిన్న ప్రాజెక్టులతో ప్రేక్షకుల్ని మెప్పిస్తూనే ఉంటారు. 'బిచ్చగాడు'తో హీరోగా విజయ్ ఆంటోని, దర్శకుడిగా శశికి వచ్చిన ఫాలోయింగ్ అందరికీ తెలిసిందే. మళ్లీ ఇన్నేళ్ల గ్యాప్ తరువాత విజయ్ ఆంటోని హీరోగా, శశి దర్శకత్వంలో 'వంద దేవుళ్ళు' అనే చిత్రం రాబోతోంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్‌రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజ నేయులు జవ్వాజి నిర్మించిన ఈ మూవీని జూన్ 19న విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమాలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రిలీజ్ డేట్ ప్రకటిస్తూ వదిలిన పోస్టర్ ఎంతో ఇంప్రెస్సివ్‌గా ఉంది. ఫ్యామిలీ, ఎమోషన్స్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఇలా అన్ని రకాల ఎలిమెంట్స్‌తో 'వంద దేవుళ్ళు' సినిమాని రూపొందించారు. ఈ సినిమాకి ఎస్.బి.దర్శన్

### తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ దిశగా రష్యా యువ సంచలనం

# ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో ఆండ్రీవా




**పారిస్:** రష్యా యువ సంచలనం మీర్రా ఆండ్రీవా... ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ లో ఫైనల్లోకి దూసుకెళ్లింది. సెమీఫైనల్లో ఉక్రెయిన్ కు చెందిన మార్టా కోస్టియుక్‌పై 6-1, 6-3తో వరుస సెట్లలో అలవోకగా గెలుపొందింది. 19 ఏళ్ల ఆండ్రీవా అద్భుత ఆటతీరుతో కోస్టియుక్‌కు అవకాశం లేకుండా చేసింది. ఈ విజయంతో మీర్రా ఆండ్రీవా కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను అందుకునే దిశగా ఫైనల్ అడుగు వేసింది.

తొలి సెట్ ప్రారంభంలోనే మూడు బ్రేక్ పాయింట్లను కాపాడుకున్న ఆండ్రీవా... వరుస విన్నర్లతో 4-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కోస్టియుక్ ఒకే ఒక సారి సర్వీసును నిలబెట్టుకుంది. తొలి సెట్‌ను సునాయాసంగా సొంతం చేసుకున్న రష్యన్ స్టార్.. రెండో సెట్‌లోనూ ఆధిపత్యం కొనసాగించింది. బలమైన సర్వీసులతో ఉక్రెయిన్ ప్లేయర్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది. కోస్టియుక్ చివర్లో కొంత ప్రతిఘటన చూపించినా ఆండ్రీవా జోరు ను అడ్డుకోలేకపోయింది.

**సంకల్పమే గెలిపించింది-ఆండ్రీవా**

మ్యాచ్ అనంతరం ఆండ్రీవా మాట్లాడుతూ.. “ఇది నా తొలి గ్రాండ్‌స్లామ్ ఫైనల్. ఈ క్షణం అద్భుతంగా ఉంది. ఎలాంటి పరిస్థితులు వచ్చినా చివరి వరకు పోరాడాలనే ఆలోచనతోనే కోర్టులోకి దిగాను. అదే నన్ను గెలిపించింది“అని పేర్కొంది.

**నో షేక్‌హ్యాండ్, నో గ్రూప్ ఫోటో**

మ్యాచ్ పాయింట్‌ను ఖాయం చేసిన వెంటనే ప్రేక్షకులకు అభివాదం చేస్తూ ఆండ్రీవా ఆనందాన్ని పంచుకుంది. మరోవైపు మార్టా కోస్టియుక్ మాత్రం నెట్ వద్ద ఆగకుండా, షేక్ హ్యాండ్ ఇవ్వకుండా నేరుగా కోర్టు వీడి వెళ్లింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్ ఆటగాళ్లు.. రష్యా, బెలారస్ క్రీడా కారులతో కరచాలనం చేయక పోవడం గత కొన్నేళ్లుగా కొనసాగుతోంది. అదే పరిస్థితి ఫ్రెంచ్ ఓపెన్ సెమీఫైనల్లోనూ కనిపించింది. సాధారణంగా మ్యాచ్ అనంతరం ఇద్దరు ఆటగాళ్లు కలిసి దిగే ఫొటో, షేక్ హ్యాండ్ కనిపించలేదు.



# ఎర్రమట్టిలో టాప్ సీడ్ల ఖేల్ ఖతమ్

*నాలుగు గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలలో ఫ్రెంచ్ ఓపెన్‌ది ప్రత్యేకం. ఎర్రమట్టి సమరంలో విజేతగా నిలవాలన్నది టెన్నిస్ బ్యాట్ పట్టిన ప్రతి ఒక్కరిది ఆశయం. వింబుల్డన్, యుఎస్ ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్లు నెగ్గినా పారిస్‌కు వచ్చేసరికి వెనకబడడం రివాజుగా మారుతోంది. ఫ్రెంచ్ ఓపెన్‌లోనూ ఈ సారి టాప్ సీడ్లు అందరూ ఇప్పటికే ఇంటిముఖం పట్టారు. ఇటు పురుషుల సింగిల్స్‌లో, అటు మహిళల సింగిల్స్‌లో కొత్త ఛాంపియన్లు ఆవిర్భవించబోతున్నారు.*

**పారిస్:** గ్రాండ్‌స్లామ్ టోర్నీలకు స్టార్ ఆటగాళ్లే ప్రధాన ఆకర్షణ. అయితే ఈసారి ఫ్రెంచ్ ఓపెన్ స్టార్ కళ చివరి కొచ్చేసరికి తగ్గిపోయింది. రోలాండ్ గారోస్‌లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. క్వార్టర్ ఫైనల్ దశకే పురుషులు, మహిళల సింగిల్స్‌లో పలువురు అగ్ర శ్రేణి ఆటగాళ్లు ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించారు. పురుషుల సింగిల్స్‌లో అయితే వరల్డ్ నెంబర్ వన్ యానిక్ సినర్, జకోవిచ్ మధ్య... మహిళల సింగిల్స్‌లో అయితే సబలెంకా, గాఫ్‌ల మధ్యే పోటీ ఉంటుందని భావించిన అభిమానులకు ఇది పెద్ద షాక్‌గా మారింది.

**అల్కరాజ్‌తో మొదలు**

ఫ్రెంచ్ ఓపెన్ ప్రారంభానికి ముందే టైటిల్ ఫేవరెట్ కార్లోస్ అల్కరాజ్ గాయంతో దూరమయ్యాడు. తొలి రౌండ్‌లోనే డానిల్ మెద్వెదేవ్‌కు షాక్ తగిలింది. ఆ తర్వాత ప్రపంచ నంబర్ వన్ యానిక్ సినర్, 24 గ్రాండ్‌స్లామ్‌ల విజేత జకోవిచ్ కూడా వరుసగా నిష్క్రమించడం సంచలనంగా మారింది. టేలర్ ఫ్రిట్జ్, ఆండ్రే రుబ్లెవ్, కాస్పర్ రూడ్, ఫ్రాన్సెస్ టియాఫో వంటి ఆటగాళ్లు కూడా ఆశించిన స్థాయిలో రాణించలేక ఇంటిదారి పట్టారు.

**మహిళల సింగిల్స్‌లోనూ అంతే**

మహిళల సింగిల్స్‌లోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. టాప్ సీడ్ సబలెంకా, అమెరికన్ స్టార్ కొకో గాఫ్, ఎలెనా రిబాకినా వంటి అగ్ర శ్రేణి క్రీడాకారిణులు సెమీస్‌కు ముందే ఓటములతో టోర్నీకి దూరమయ్యారు. 2021 యూఎస్ ఓపెన్ తర్వాత తొలిసారి గ్రాండ్‌స్లామ్ సెమీస్, ఫైనల్స్ లో టాప్ సీడ్ల ప్రభావం కనిపించకుండా పోయింది. గ్రాండ్‌స్లామ్‌ల ఆదాయంలో ఆటగాళ్ల వాటా పెంచాలని పలువురు స్టార్ ప్లేయర్లు బహిరంగంగానే డిమాండ్ చేశారు. తగిన గుర్తింపు, ఆదాయం లభించకపోతే భవిష్యత్తులో కఠిన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పుడు అదే ఆటగాళ్లు ముందుగానే నిష్క్రమించడంతో టెన్నిస్ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. ఇది కేవలం ఆటలో భాగంగా జరిగిన ఫలితాలేనా? లేక టోర్నీ ఆకర్షణ తగ్గించేలా ఏదైనా పరోక్ష సందేశమా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే అండర్‌డాగ్ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనలతో స్టార్‌లను ఓడించడం హైలైట్‌గా నిలుస్తోంది.

**కొత్త ఛాంపియన్లు ఖాయం**

మొత్తానికి ఫ్రెంచ్ ఓపెన్‌లో కొత్త ఛాంపియన్లు ఖాయమయ్యారు. ఈసారి ఫ్రెంచ్ ఓపెన్‌లో అన్‌సీడెడ్లు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తూ దూసుకువస్తున్నారు. ముఖ్యంగా రష్యా 19ఏళ్ల యువ సంచలనం మీర్రా ఆండ్రీవాకు టైటిల్ నెగ్గేందుకు సువర్ణావకాశం.

## ప్రపంచ యోగాకు 60 దేశాలు

**అహ్మదాబాద్:** మొట్టమొదటి ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్ అహ్మదాబాద్‌లో ప్రారంభమైంది. అయిదు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. పోటీ క్రీడగా గుర్తింపు ఇవ్వడం ద్వారా ఈ ఛాంపియన్‌షిప్ యోగాకు ఒక కొత్త దశకు నాంది పలికిందన్నారు. భవిష్యత్తులో ఒలింపిక్స్‌తో సహా అంతర్జాతీయ క్రీడా వేదికల్లో యోగాకు చోటు దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో 400 మందికి పైగా అథ్లెట్లు పాల్గొంటున్నారు. అమెరికా, ఘనా, కెన్యా, మలేసియా, శ్రీలంక, ఉజ్బెకిస్థాన్‌తో పాటు 60 పైగా దేశాల అథ్లెట్లు పోటీపడుతున్నారు.



## కేఎస్ భరత్ క్రికెట్‌కు వీడ్కోలు

**విశాఖ:** ఆంధ్ర క్రికెటర్ కేఎస్ భరత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 32 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. 2023లో ఆస్ట్రేలియాపై నాగ్‌పూర్‌లో టెస్టు అరంగేట్రం చేసిన భరత్... టీమిండియాకు 7 టెస్టులు ఆడి 221 పరుగులు చేశాడు. వికెట్‌కీపర్‌గా 18 క్యాచ్‌లు, ఒక స్టంపింగ్ నమోదు చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో ఆంధ్ర రంజీ జట్టు తరపున మంచి ట్రాక్ రికార్డు ఉంది. 113 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 6102 పరుగులు చేశాడు. ఇందులో 11 సెంచరీలు, 34 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఓ ట్రిపుల్ సెంచరీ కూడా ఉంది. దేశవాళీ టీ20ల్లో 91 మ్యాచ్‌లు ఆడి 11 అర్ధ సెంచరీల సాయంతో 1812 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో భరత్ 11 మ్యాచ్‌ల్లో ఓ అర్ధ సెంచరీ సాయంతో 199 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటికీ.. భవిష్యత్తులో కోచింగ్, మెంటరింగ్ ద్వారా యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేస్తానని భరత్ వెల్లడించాడు. టీమిండియా తరఫున ఆడటం తన జీవితంలో అత్యున్నత గౌరవంగా పేర్కొన్నాడు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులు, కోచ్‌లు, సహచర ఆటగాళ్లు, బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపాడు.



# ఆన్ చేతిలో సింధూ పదోసారి

**బాలీ:** ఇండోనేషియా ఓపెన్‌లోనూ భారత ఏస్ షట్లర్ పీవీ సింధూకు నిరాశే ఎదురైంది. మరోసారి ప్రపంచ నెంబర్ వన్ ఆన్ సే యంగ్ చేతిలో ఓటమితో క్వార్టర్ ఫైనల్లోనే దూరమైంది. ఇటీవలి సింగపూర్ ఓపెన్‌లోనూ ఆన్ సే యంగ్ అడ్డంకిగా నిలిచింది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో పీవీ సింధూపై 21-17, 21-14తో ఆన్ సే యంగ్ గెలుపొందింది. సింధూపై ఆమె విజయాల రికార్డు పదికి చేరింది. రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధూ... ఆన్ సే యంగ్‌తో ఢీ అంటే ఢీ అనే స్థాయిలో ఆరంభంలో పాయింట్లు సాధించింది. తొలి గేమ్‌లో 10-10తో సమంగా సాగిన తర్వాత, సింధూ పాయింట్ సాధించి స్వల్ప ఆధిక్యం సాధించింది. కానీ ఆన్ వరుస పాయింట్లతో ఆధిక్యాన్ని 19-16కు పెంచుకుంది. చివరకు ర్యాలీతో ఆన్ తొలి గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో ఆన్ 13-6 ఆధిక్యంతో ముందుకొచ్చింది. సింధూ వెనుకబడినా, ప్రతి పాయింట్ కోసం పోరాడుతూ కొన్ని సందర్భాల్లో స్కోరు దగ్గర చేసింది. అయితే, ఆన్ స్థిరమైన ఆటతీరు, నెట్ గేమ్ నిర్ణయాత్మకంగా నిలిచాయి. సింధూపై నెగ్గి ముందంజ వేసింది. కాగా డబుల్స్ లో హరిహరన్, అర్జున్ జోడీ మరో గెలుపు అందుకుంది. తొలి గేమ్ ఓడినా.. తరువాతి గేమ్‌ల్లో పుంజుకుని 16-21, 21-14, 21-19తో అమెరికా జోడీపై నెగ్గారు. మిక్స్‌డ్ డబుల్స్ లో భారత జోడీ కపూర్-గద్దెకు పరాజయం ఎదురైంది. పురుషుల సింగిల్స్ లో ఆయుష్ ఆశాకిరణంగా ఉన్నాడు.



## ప్రభుత్వ బాండ్ల విదేశీ ఇన్వెస్టర్లకు ఎల్టీసీజీ రద్దు

**ముంబయి, జూన్ 4:** విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లను మరింతగా ఆకర్షించేందుకువీలుగా పెటుబడులు పెట్టే ఎఫ్‌పిఐలకు దీర్ఘకాలిక మూలధన లబ్దిపన్ను 12.5శాతాన్ని తొలగించేందుకు ప్రభుత్వం పరిశీలనచేస్తోంది. అంతేకాకుండా విదేశీ పెట్టుబడిదారులపై విధించే 20శాతం విత్‌హోల్డింగ్ ట్యాక్స్‌ను కూడా తొలగించాలనినిర్ణయించింది. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ఎవరైతే ప్రభుత్వ బాండ్లు, సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెడతారో వారికే ఈ రాయితీ లభిస్తుంది. ఇటీవలికాలంలో పెట్టుబడులు తరలిపోతుండటంతో వాటిని కట్టడిచేసేందుకుఎన్డీయే సర్కారు ఈ వ్యవస్థను ప్రవేశపెడుతున్నట్లు అంచనా. విదేశీ ఇన్వెస్టర్లు పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇప్పటివరకూ రూ.2.5 లక్షలకోట్ల పెట్టుబడు లను భారత మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసుకున్నారు.

విదేశీ డెట్ నిధుల రాకపై భారత్ అధిక సుంకాలు, ట్యాక్స్‌లు వసూలుచేస్తుందన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ బాండ్ల హోల్డర్లకు ఈ మినహాయింపు తక్షణమే అమలులోకి వస్తుందని అంచనా. ఇందుకోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. అయితే ఈ మినహాయింపు 12నెలలకు పైగా పెట్టుబడులను స్థిరంగా కొనసాగించిన ఇన్వెస్టర్లకే వర్తిస్తుందని కూడా కేంద్రం ప్రకటించింది. ప్రభుత్వ బాండ్లపై వడ్డీ ఆర్జించిన ఇన్వెస్టర్లకు 20శాతం విత్‌హోల్డింగ్ ట్యాక్స్‌ను కూడా రద్దు చేయనున్నది. 2023లోప్రభుత్వం ఐదుశాతం రాయితీరేట్‌ను తొలగించింది. ఈ ఏడాది భారీ మొత్తాలు విత్‌డ్రాచేయడంతో వీటిని కట్టడిచేసేందుకు ఎఫ్‌పిఐలకు ఊరటనిచ్చే ఆర్డినెన్స్‌ను తెచ్చింది.



# స్పేస్ ఎక్స్ ఐపిఒతో 74బిలియన్ డాలర్ల టార్గెట్

**న్యూయార్క్, జూన్ 4:** బిలియనీర్‌పారిశ్రామికవేత్త ఎలాన్‌మస్క్ ఆధ్వర్యంలో ఉన్న స్పేస్‌ఎక్స్ అధికారికంగా ఐపిఒకు పత్రాలను దాఖలు చేసింది. అంతేకాకుండా తమ ఇష్యూధరను ఒక్కో షేరుకు 135 డాలర్లుగా పేర్కొంటున్నది. దీనితో ప్రపంచంలోనే అతిపెద్ద ఐపిఒగా స్పేస్ ఎక్స్ ఇపుడు నిలుస్తోంది. ఈ ఐపిఒ ద్వారా 74.4బిలియన్ డాలర్లనిధులు సమకూర్చుకోవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇదే విజయవంతం అయితే 2019లో సౌదీలోని ఆరామ్‌కో కంపెనీ జారీచేసిన ఐపిఒ కంటే మరింత పెద్దదిగా నమోదవుతుంది. సౌదీ ఆరామ్‌కో గతంలో 1.7 లక్షలకోట్ల డాలర్ల విలువైన కంపెనీగా పేర్కొంటూ 2019లో ఐపిఒ జారీచేసి 29 బిలియన్ డాలర్లు సమీకరించింది. ప్రస్తుతం ఎలాన్ మస్క్ కంపెనీ కూడా అంతకుమించి నిధులు సమీకరించే లక్ష్యంతో ఉంది. కంపెనీ విలువలు అమెరికా డాలర్లలోనే 1.77 లక్షలకోట్లుగా ప్రకటించారు. గత ఫిబ్రిరిలో కంపెనీ విలువలు 1.25 లక్షలకోట్ల డాలర్లకంటే ఎక్కువ విలువలకు చేరింది. అందువల్లనే స్పేస్‌ఎక్స్‌కు 74.4 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించేందుకు నిర్ణయించింది. స్పేస్‌ఎక్స్ పరంగాచూస్తే ఇపుడు స్టార్‌లింక్ ఒక్కటే లాభదాయక సంస్థగా నిలిచింది. 11.4 బిలియన్ డాలర్ల రాబడులు సాధించింది. 2025లోనే నిర్వహణ రాబడులు 4.4 బిలియన్ డాలర్లు సాధించింది. స్పేస్ ఎక్స్‌లో 50శాతం వాటా ఎలాన్ మస్క్‌కు ఉంది. ఈ మొత్తం విలువలు 752 బిలియన్‌డాలర్లుగా చెపుతున్నారు. కంపెనీ నిర్దిష్టమైన మైలురాళ్ల బ్రేక్‌చేసే వరకూ మస్క్ మాత్రం తన వాటా షేర్లను విక్రయించకూడదని నిర్ణయించుకున్నారు. స్పేస్ ఎక్స్‌తో పాటే ఓపెన్ ఎఐ, ఆంత్రోపిక్ సంస్థలు కూడా ఐపిఒలకు వస్తున్నాయి. ఆంత్రోపిక్ 900 బిలియన్ డాలర్ల విలువగల కంపెనీగా ఉంది. ఓపెన్ ఎఐ గోల్డ్‌మాన్‌శాక్స్, మోర్గాన్ స్టాన్లీలతోకలిసి చేస్తోంది. ఐపిఒ కార్యకలాపాలు మొత్తం తొలిత్రైమాసికంలో 251 లావాదేవీలద్వారా 42.6 బిలియన్ డాలర్లు నిధుల సేకరణ జరిగిందని కెపిఎంజి గ్లోబల్ వెల్లడించింది.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు యధాతథం

# సెన్సెక్స్, నిఫ్టీల్లో ట్రేడిగ్ నామమాత్రం




**ముంబయి, జూన్ 4:** రిజర్వుబ్యాంకు మానిటరీ పాలసీ సమీక్షనిర్ణయాలు వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ట్రేడింగ్‌చేయడంతో ఈక్విటీ సూచీలు ఎక్కడికక్కడే ముగిసాయి. వీటికితోడు ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాల పరిమితి ముగింపు కూడా తోడయింది. మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు అనిశ్చితితో ఇన్వెస్టర్లు ఈక్విటీపెట్టుబడులు విత్‌డ్రాచేయడం కూడా లాభాల జోరుకు కళ్లెం పడింది. మిడ్‌క్యాప్ సూచీ స్మాల్‌క్యాప్‌సూచీల్లో కొనుగోళ్లు కనిపించాయి. పిఎస్‌యు బ్యాంక్‌షేర్లు, కన్సూమర్ డ్యూరబుల్స్ సూచీల్లో కొంతమేర మద్దతిచ్చాయి. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 13.84 పాయింట్లుపెరిగి 74,360.01 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ కూడా 10.95 పాయింట్లు పెరిగి 23,416.55 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. టైటాన్ కంపెనీ 3.48శాతం, ఎటర్నల్ 2.98, ఐసిఐసిఐబ్యాంకు 0.78శాతంచొప్పున పెరిగి సూచీలకు కొంతమద్దతిచ్చాయి. బిఎస్‌ఇలో 2244 షేర్లు పెరిగితే 1940 షేర్లు క్షీణించాయి. మరో 182 షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్‌రూపాయి 95.83వద్ద ముగిసింది. అంతకుముందురోజు 95.76వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఆగస్టు 6 తేదీ సెటిల్‌మెంట్ దరలు 0.47 శాతం పెరిగి రూ.1,59,270గా నిలిచింది. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడి చమురుజులై సెటిల్‌మెంట్‌దరలు 1.11 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 96.70 డాలర్లుగా కొనసాగింది. యూరోపియన్ షేర్లు పైపైకి ఎగబాకాయి. ఇజ్రాయెల్ లెబనాన్‌మధ్య కాల్పులవిరమణ ఒప్పందం జరగడమే ఇందుకు కీలకం. ఇక వాల్‌స్ట్రీట్‌లో ఎస్‌అండ్‌పి 500తొమ్మిదిరోజుల లాభాల వెల్లువకు బ్రేకులు పడ్డాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 620.72 పాయింట్లవద్ద ముగిసింది. ఎస్‌అండ్‌పి 500 0.74శాతం క్షీణింస్తే నాస్‌డాక్‌కాంపోజిట్ కూడా 0.89శాతంచొప్పున క్షీణించింది. ఇక స్టాక్స్‌పరంగాచూస్తే సెబీ చర్యలకు గురయిన రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ ఐదుశాతం దిగువన ముగిసింది. హీరో మోటోకార్ప్ 0.85శాతం, ఐడియా ఫోర్జ్ టెక్నాలజీ ఐదుశాతం, ఫిజిక్స్‌వాలా 15.64శాతం, విభార్ స్టీల్ ట్యూబ్స్ 1.45శాతం పెరిగినట్లు ఎక్స్ఛేంజి నివేదికలు చెపుతున్నాయి. జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ 6.58శాతం, అగర్వాల్ ఇండస్ట్రియల్‌కార్పొరేషన్ 20శాతం చొప్పున పెరిగాయి. హెచ్‌పిసిఎల్‌నుంచి రూ.477.5 కోట్ల కాంట్రాక్టు సాధించడమే ఇందుకు కీలకంగా నిలిచింది

## 3500 కోట్ల టార్గెట్‌గా కుకు టెక్నాలజీస్ ఐపిఒ



**ముంబయి, జూన్ 4:** స్టాక్ మార్కెట్లలో ఐపిఒల దూకుడు పెరిగింది. ప్రముఖ ఆడియో అండ్ వీడియో కంటెంట్ ప్లాట్‌ఫాం కుకు ఎఫ్‌ఎం, కుకు టీవీ పేరెంట్ కంపెనీ కుకు టెక్నాలజీస్. ఐపివోకు వస్తోంది. సెబీకి రహస్యంగా ఐపీఓ పత్రాల్ని సమర్పించింది. ఈ ఐపీఓ ద్వారా సుమారు రూ. 3500 కోట్ల వరకు నిధుల్ని సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఇక కంపెనీ విలువ రూ.15వేల కోట్లుగా అంచనా వేస్తోంది. ఈ ఐపీఓ కోసం కోటక్ మహీంద్రా, జెఫరీస్, యాక్సిస్ క్యాపిటల్, జేఎం ఫైనాన్షియల్ వంటివి మర్చంట్ బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయి. రహస్య మార్గంగా ఐపీఓ అంటే దీనిని కాన్ఫిడెన్షియల్ రూట్ అని పిలుస్తారు. ఇక్కడ కంపెనీ తన ఆర్థిక వివరాల్ని, ఇతర వ్యాపార వివరాల్ని రహస్యంగా ఉంచుతుంది. ఇది సాధారణ ప్రజలకు, పోటీ కంపెనీలకు కనిపించవు. సెబీ మాత్రమే పరిశీలిస్తుంది. ఏమైనా మార్పులు ఉంటే చెబుతుంది. సెబీ ఆమోదించాక మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చే సమయంలో వివరాల్ని సాధారణ ప్రజల కోసం వెబ్‌సైట్లలో ఉంచుతారు. ఈ ఐపీఓలో భాగంగా ఫ్రెష్ ఇష్యూతో పాటు ఇప్పటికే ఉన్న ఇన్వెస్టర్ల నుంచి కూడా షేర్ల విక్రయం ఆఫర్ ఫర్ సేల్ ఉండనుంది. ఐపీఓ ద్వారా వచ్చే నిధుల్ని ప్రధానంగా ఏఐ, టెక్నాలజీ మౌలిక సదుపాయాలు, కంటెంట్ డెవలప్‌మెంట్, విస్తరణ కోసం వినియోగించనున్నట్లు పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీ ఆదాయం సుమారు రూ.1400కోట్ల వరకు ఉంది. భారత దిగ్గజ క్రికెటర్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి కుకు టెక్నాలజీస్ కంపెనీతో మంచి సంబంధం ఉంది.

# మారుతినుంచి తొలి ఇ20 ఫ్లెక్స్‌ఫ్యూయల్ వ్యాగన్‌ఆర్

**న్యూఢిల్లీ, జూన్ 4:** దేశంలో ప్రత్యామ్నాయ, స్వచ్ఛ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా వాహన తయారీ దిగ్గజం మారుతి సుజుకి తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ ప్యాసింజర్ కారు వ్యాగన్‌ఆర్ ఫ్లెక్స్‌ఫ్యూయల్ ప్రోటోటైప్‌ను గురువారం ఆవిష్కరించింది. ఈ కొత్త మోడల్ ఇ-20 (20 శాతం ఇథనాల్) నుంచి ఇ100 (100 శాతం ఇథనాల్)వరకు ఎలాంటి ఇథనాల్‌పెట్రోల్ మిశ్రమంతోనైనా నడిచే సామర్థ్యం కలిగి ఉండటం విశేషం. పెట్రోల్‌పై ఆధారపడటాన్ని తగ్గించి, జీవ ఇంధనాల వాడకాన్ని పెంచాలన్న భారత ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఈ కారును అభివృద్ధి చేసినట్లుమారుతి తెలిపింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పెట్రోలియం మంత్రి హార్‌దీప్‌సింగ్ పూరి హాజరయ్యారు.

ప్రత్యామ్నాయ ఇంధన వ్యూహంలో భాగంగా డీజిల్‌లో 15 శాతం ఐసోబ్యూటనాల్‌ను కలిపే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని వెల్లడించారు. పాత వాహనాలను యూరో 6 ప్రమాణాలకు అనుగుణంగా ఫ్లెక్స్‌ఫ్యూయల్ వెహికల్స్‌గా మార్చేందుకు కృషి చేయాలని మారుతి సుజుకి, హీరో మోటోకార్ప్ వంటి సంస్థలను గడ్కరీ కోరారు. మారుతి సుజుకి ఎండీ, సీఈఓ హిసాషి టేకూచి మాట్లాడుతూ, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), హైడ్రోజన్ వంటి ఇతర క్లీన్ టెక్నాలజీలపై కూడా తాము దృష్టి సారించామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో అమ్ముడైన మొత్తం గ్రీన్ వెహికల్స్‌లో దాదాపు సగం మారుతి సుజుకివేనని కంపెనీ మార్కెటింగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. కేవలం ఓలా, ఉబర్ వంటి ఫ్లీట్ ఆపరేటర్లు, కమర్షియల్ అవసరాల కోసం మాత్రమే అందుబాటులోకి తెచ్చారు.

కొత్త వ్యాగన్‌ఆర్‌లో 1.2లీటర్, 4సిలిండర్ ఠీ12వి ఇంజిన్‌ను ఉపయోగించారు. అధిక ఇథనాల్ వాడకానికి అనువుగా ఉండేలా ఇంజిన్‌లో ప్రత్యేక మార్పులు చేశారు. ఇ20 ధరలు రూ.8.50 లక్షలవరకూ ఉంటుందని అంచనా.




# యేడాదికే బోర్డు తిప్పేసిన ఐటి స్టార్టప్ రోడ్డునపడ్డ ఐదువేల మంది ఉద్యోగులు




**పూణె, జూన్ 4:** మహారాష్ట్రలోని పూణె హింజేవాడి ఐటీ హబ్‌లో ఏడాది కిందట స్టార్ట్ అయిన ఒక ఐటీ స్టార్టప్‌ను హటాత్తుగా మూసివేసి కార్యకలాపాల్ని నిలిపివేసింది. దీంతో వందలాది ఐటీ ఇంజినీర్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఇంటర్న్లు రోడ్డున పడ్డారు. హైశాలరీలు, ల్యాప్‌టాప్స్ ఇస్తామని మంచి కెరీర్ ఉంటుందని స్థిరమైన జీతాలు ఇస్తామని ఇలా ఆకర్షణీయ ఆఫర్లు ప్రకటించి చేరిన యువకుల్ని భారీ మోసం చేసింది. 2025లోనే భారీ స్థాయిలో ఫ్రెషర్లను నియమించుకుంది. ఈ ఏప్రిల్‌లో ఒక్కసారిగా మూతపడింది. రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది థింక్‌టెక్ యాజమాన్యం. జనవరి నుంచి జీతాలు కూడా చెల్లించలేదు. ఇచ్చిన చెక్స్ కూడా బౌన్స్ అయ్యాయి.

ఆఫీసుకు వెళ్లిన ఉద్యోగులు తాళం వేసి ఉండటం చూసి షాకయ్యారు. 700 మందికిపైగా ఉద్యోగులు వీరిలో చాలా వరకు ఫ్రెషర్లున్నారు. ప్రారంభంలో ఒక్కొక్కరి నుంచి రూ. 15 వేల వరకు సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో వసూలు చేసి ఆ డబ్బును దుర్వినియోగంచేసిందన్న ఫిర్యాదులున్నాయి. కొందరికి ల్యాప్‌టాప్స్ ఇవ్వకపోగా ఇంకా డిపాజిట్ కూడా తిరిగి ఇవ్వలేదని చెబుతున్నారు. బాధితుల పిర్యాదుతో ఐటీ ఉద్యోగుల ఫోరమ్ ఎఫ్‌ఐటిఇ ఆధ్వర్యంలో ఫిర్యాదుచేసారు. హింజేవాడి పోలీసులు సీఈఓ హర్షల్ తాక్రే సహా మరో ఇద్దరు ఎగ్జిక్యూటివ్స్‌ను మోసం, నమ్మక ద్రోహం ఆరోపణలతో అరెస్ట్ చేశారు. గత 8 నెలల్లో పుణెలో మూతబడిన ఐదో కంపెనీ అని తెలుస్తోంది. మొత్తం మీద 4 వేల నుంచి 5 వేల మంది వరకు ఉద్యోగులు రోడ్డునపడ్డారు. ఈ ఘటన ఐటీ రంగంలో స్టార్టప్స్ పేరిట జరుగుతున్న మోసాన్ని మరోసారి గుర్తుచేసిందని చెప్పొచ్చు. ఇది ఉద్యోగ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. చేరే ముందు కంపెనీ బ్యాక్‌గ్రౌండ్ తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని హెచ్చరిస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.